Postel No. MBN/08/2016-2018



పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు పసరుమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :24 | సంచిక :236 | సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు | గురువారం 18 డిసెంబర్ 2025 | పేజీలు :12 | వెల రూ5 /-


## హడ్కో నుంచి 5 వేల కోట్ల రుణం



**హైదరాబాద్, డిసెంబర్ 17:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పనులను వేగవంతం చేస్తోంది. ఇందుకోసం హడ్కో నుంచి ప్రభుత్వం రూ. 5 వేల కోట్ల రుణాన్ని సమీకరించింది. ఈ నిధులతో నిలిచిపోయిన పాత బిల్లులను త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. వచ్చే మార్చి 31 నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలకు గ్రీన్ చానెల్ ద్వారా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్లలోకి డబ్బులు నేరుగా వెళ్లనున్నాయి.ఇందిరమ్మ

మిగతా3లో

## ఏపీ సమస్యలపై తెలంగాణలో ఆందోళన...



**హైదరాబాద్, డిసెంబర్ 17:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొందరు చేస్తున్న పనులు పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నాయి. చాలామంది నేతలు ఏపీలో రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ మాత్రం పక్క రాష్ట్రాల్లో చేస్తున్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి వారంలో మూడు రోజులు పాటు తాడేపల్లి కి వచ్చి పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. మిగతా నాలుగు రోజులు బెంగళూరుకు పరిమితం అవుతున్నారు. అయితే ఆయనను చూసి ఇప్పుడు కొత్తగా యాంకర్ శ్యామల లాంటి వారు సైతం ఏపీని తొంగి చూడడం లేదు. హైదరాబాదులో ఉంటూ ప్రత్యేక వీడియోలు విడుదల చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై - మిగతా3లో

## ఫిబ్రవరి తర్వాత... మూసీ పనులు



**కరీంనగర్, డిసెంబర్ 17 :**తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా భావిస్తున్న మూసీ నది పునరుజ్జీవం తొలి దశ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది ఉగాది నుంచి పనులను స్టార్ట్ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వ ఉన్నట్టు వర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలుగు సంవత్సరాది రోజున పనులకు శంకుస్థాపన చేసి, మొదటి దశను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు అవసరమైన భూ సేకరణ, నిధుల సమీకరణ ప్రక్రియలు ఒకేసారి ముందుకు సాగుతున్నాయి.మూసీ పునరుజ్జీవానికి అవసరమైన కీలక నిధుల అంశంలో కూడా స్పష్టత వస్తోంది. ఈ ప్రాజెక్టుకు రుణం అందించేందుకు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు - మిగతా3లో

## అమరావతి వర్సెస్ ఫ్యూచర్ సిటీ



**హైదరాబాద్, విజయవాడ, డిసెంబర్ 17:** ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలు చెరో క్రొత్త నగరాన్ని నిర్మించే పనిలో ఉన్నాయి. ఏపీ ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్మించే ప్రయత్నం గత ఆరేళ్లు గా చేస్తూనే ఉన్నారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాదును అనుకునే మరో నగరాన్ని సృష్టించడం కోసం చాలా కష్టపడుతున్నారు. ఒకప్పుడు ఒకే పార్టీలో ఉన్న ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు తమ తమ డ్రీం ప్రాజెక్టులను సాకరం చేసే పనిలో పడ్డారు. రాజకీయంగా తెలంగాణ సీయం రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యర్థులు పదేపదే తెలంగాణ మూవ్ మెంట్ సమయంలో ఆయన పాత్ర పై ప్రశ్నలు సంధిస్తూ ఉంటారు. వాటికి చెక్ పెట్టేందుకు తనదైన బ్రాండ్ ను ప్రమోట్ చేసేందుకు ఫ్యూచర్ సిటీ పేరుతో మరో కొత్త నగరాన్ని సృష్టించే పనిలో రేవంత్ పడ్డారు. హైదరాబాదును ఆడుకుహైదరాబాదును ఆనుకుని నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రమోషన్స్ కోసం ఇటీవల ఆయన ఏర్పాటు - మిగతా3లో

## పంచాయతీ ఎన్నికలతో గులాబీ జోష్...



**హైదరాబాద్, డిసెంబర్ 17 :**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ముగింపు దశకు వచ్చాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ పైచేయి సాధించింది. బీఆర్ఎస్ పార్టీ కూడా మంచి పోటీ ఇచ్చింది. గ్రామాల్లో పట్టు కోల్పోలేదని రుజువైంది. బీజేపీ ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేసింది. ఇప్పుడు ఇదే జోష్‌ను జెడ్పీటీసీ ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల వరకు తీసుకెళ్లేందుకు వ్యూహాలు రచించే పనిలో ఉన్నారు గులాబీ అధినేత. అందుకే పార్టీ ఎల్పీతోపాటు పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్ 21న తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం భేటీ జరగనుంది. ఇందులో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2023 ఎన్నికల్లో పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందని గులాబీ దళం చాలా గట్టిగా ఆశలు పెట్టుకుంది. కానీ ప్రజలకు మాత్రం కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు ఒక్కసారిగా ఢీలాపడిపోయాయి. దీనికి తోడు అప్పటి నుంచి కేసీఆర్ ఒకట్రెండు పార్టీ కార్యక్రమాల్లో కనిపిస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క భారీ రాజకీయ నిర్ణయాలు తీసుకోలేదు. అప్పుడప్పుడు నిరసనలకు పిలుపునిచ్చినా - మిగతా3లో

## జనం బాటలో... కనిపించని జనం



**కరీంనగర్, డిసెంబర్ 17:**కల్వకుంట్ల కవిత.. తెలుగు రాష్ట్రాలకు పరిచయం అక్కరలేని పేరు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూతురుగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు తర్వాత దేశమంతటికీ సుపరిచితం అయ్యారు. ఇటీవలే బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురాయ్యరు. పార్టీలో ఉంటూ సొంత పార్టీ నేతలపైనే అవినీతి ఆరోపణలు, విమర్శలు చేయడంతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయారు. ఇప్పుడు తెలంగాణ జాగృతి పేరుతో జనం బాట చేస్తున్నారు. కానీ ఇందులో జనం కనిపించడం లేదు. దీంతో కవిత మరో షర్మిల అవుతుంది అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ తరుణంలో కవిత కీలక ప్రకటన చేశారు.బీఆర్ఎస్‌కు వీడ్కోలు చెప్పిన కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత 2029 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించి ఊహాగానాలకు బలం చేకూర్చింది. ఎక్స్ వేదికగా నిర్వహించిన 'ఆస్క్ కవిత' సెషన్‌లో పార్టీ పేరు, లక్ష్యాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త రాజకీయ ఉద్యమాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. 'పార్టీ పేరు ప్రజలు సూచించినట్టుగానే పెడతాం' అని కవిత స్పష్టం చేసింది. మహిళలు, యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యం. స్కిల్ డెవలప్‌మెంట్, - మిగతా3లో

## పార్టీ మారినట్లు ఆధారాల్లేవు: స్పీకర్

**హైదరాబాద్, డిసెంబర్ 17**: రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు కంప్లైంట్ ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్.. ఇవాళ(బుధవారం) ఐదుగురు ఎమ్మె?ల్యేల కేసులో తీర్పును వెలువరించారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్‌కు సంబంధించిన పార్టీ మారినట్లు ఎలాంటి



ఆధారాలు లేవని స్పీకర్ స్పష్టమైన తీర్పునిచ్చారు. పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు.ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు స్పీకర్. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

## సంపాదకీయం

# గిగ్ వర్కర్లకు పని భద్రత కరవు!

అభివృద్ధి ముసుగులో 'గిగ్' వర్కర్ల పేరుతో కొత్త సేవలు విస్తరిస్తున్నాయి. వినిమయదారులు ఉన్న చోటికే వాహనాలు ఆన్‌లైన్ బుకింగ్‌తో వస్తున్నాయి. వినియోగదారులకు ఇది సౌకర్యవంతంగా ఉన్నది. మరి డ్రైవర్ల పరిస్థితేమిటి? కస్టమర్లతో వీరు వ్యక్తిగతంగా పని కుదుర్చుకొని పూర్తి చేస్తారు. దానికి పరిహారం వినియోగదారుల నుంచి పొందుతారు. ప్రత్యేకంగా 'యాజమాన్యం- కార్మికులు' అన్న సంబంధం ఉండదు. చేసిన కాలానికి కాకుండా, పూర్తి చేసిన పనికి పరిహారం పొందుతారు. సంప్రదాయంగా ఉండే పనిస్థలం ఉండదు. ఇది సమిష్టి, సామూహిక కృషి కాదు. ఉబెర్, ఓలా, పోర్టర్ తదితర ప్లాట్ ఫారాలకు అనుసంధానంగా పనిచేసే వారితోపాటు, అనుసంధానం కాని ఇతర కార్మికులు కూడా, ఈ పద్ధతిలో పనిచేసే వారంతా 'గిగ్' వర్కర్స్ అంటున్నారు. కానీ క్రమంగా, ప్లాట్‌ఫారంతో అనుసంధానం కాకుండా ఉండే 'గిగ్' వర్కర్స్ నిలదొక్కు కోవడం సాధ్యం కాదు. ఏదో ఒక యాప్ ప్రాతిపదికన పనిచేసే ప్లాట్‌ఫారంతో అనుసంధానం కావల్సిందే. పూర్తిగా ఇదే జీవనాధారంగా పనిచేసే వారితో పాటు, పార్ట్‌టైమ్ ఆదాయం కోసం చేసే వారి సంఖ్య కూడా పెరుగుతున్నది. ఇప్పుడిప్పుడే ఈ రంగంలో యువతులు కూడా ప్రవేశిస్తున్నారు. తెలంగాణలో 8 నుంచి 10 లక్షల మంది గిగ్ వర్కర్స్ ఉంటారు. అత్యధికులు హైదరాబాద్, పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్నారు. వీరి పని స్వభావం స్థూలంగా అత్యంత అస్థిరమైన, అనిశ్చితమైంది. వీరికి కార్మిక చట్టాలేవీ వర్తించవు. లేబర్ కోడ్స్ కూడా వీరి సమస్యలకు పరిష్కారం చూపలేదు. యాప్ ప్రాతిపదికన వీరితో పని చేయిస్తున్న ప్లాట్‌ఫారాల యాజమాన్యాల మీద కూడా చట్టపరమైన పర్యవేక్షణ లేదు. వీరికి కూడా ఏ చట్టమూ వర్తించదు. కార్మికులకూ, వినియోగదారులకు మధ్య తాము మధ్యవర్తులంగానే సేవలందిస్తున్నామనీ, ఈ కార్మికులతో తమకేం సంబంధం లేదనీ ఇప్పటికే ప్రకటించారు. కార్మికుల గురించి ఎలాంటి బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా లేరు. పైగా తాము సామాజిక సేవలందిస్తున్నామంటున్నారు. వీరికి ఆదాయమే తప్ప బాధ్యతలు లేవు. ఏ సంబంధమూ లేదంటూనే, ఆన్‌లైన్‌లో కార్మికులను నియంత్రిస్తున్నారు. యాజమాన్యం నుంచి ఏక పక్ష నియంత్రణే తప్ప, కార్మికులు సంప్రదించేందుకు, ఫిర్యాదు చేసేందుకు అవకాశం లేదు. కార్మికులుగా వీరికి గుర్తింపు లేదు. పని భద్రత లేదు. సెలవులు, వైద్యం, ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ లాంటి సామాజిక భద్రతలేవీ వర్తించవు. పరిమిత ఆదాయం, అది కూడా స్థిరంగా ఉండదు. భౌతిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడులు పెరుగుతున్నాయి. గిగ్ ఆర్థిక వ్యవస్థ గొప్ప ముందడుగుగా ప్రచారం జరుగుతున్నది. యువతకు కొత్త అవకాశాలు అందిస్తున్నదని చెబుతున్నారు. ఈ పనికి ముద్దుపేర్లు పెట్టి మభ్యపెడుతున్నారు. కార్మికులు అని కాకుండా భాగస్వాములు (పార్ట్‌నర్స్) అని అంటున్నారు. నిజానికి బానిసలని చెప్పవచ్చు. వీరిని స్వతంత్ర కాంట్రాక్టర్లుగా చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ వీరు స్వతంత్రులుగా కనిపిస్తున్నప్పటికీ, స్వతంత్ర కార్మికులుగా కూడా లేరనేది స్పష్టం. ప్లాట్‌ఫారాల యాజమాన్యాల చుట్టూ, దిక్కులేని పక్షుల్లా తిరగవల్సి వస్తున్నది. మరో ప్రత్యామ్నాయం లేకనే ఈ పనిలో ఉండవల్సి వస్తున్నది.ఈ పని ఎప్పుడైనా ఉపయోగించుకోగలిగే విధంగా, కార్మికులకు అనువైనదిగా చెబుతున్నారు. కార్మికుల మీద ఎవరి నియంత్రణ, ఆధిపత్యం లేని స్వయం ప్రతిపత్తి ఉంటుందన్నారు. తమ పని మీద తమకే అధికారం, పట్టు ఉంటుందని ప్రచారం జరుగుతున్నది. వెంటవెంటనే చెల్లింపులు జరుగుతాయనీ, ఎక్కువ సమయం పని చేసి ఎంతైనా సంపాదించుకోవచ్చంటున్నారు. పనిలో చేరడానికి ఎలాంటి అవరోధాలు లేవు. ఒక సెల్‌ఫోన్, వాహనం, కనీసస్థాయిలో చదువుంటే చాలు అంటున్నారు. ఉపాధి సమస్యలు, నిరుద్యోగ సమస్య నుంచి ప్రజల దృష్టి మరలించడానికే ఈ వాదనలు. పెట్టుబడిదారీ వ్యవస్థ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకోసమే ఈ ప్రచారాలు. గిగ్ వర్కర్స్ అభద్రతా భావంతో సతమతమవుతున్నారు. అయినప్పటికీ వేగంగా విస్తరించడానికి రెండు కారణాలు. గిగ్ వర్కర్స్ అందించే సేవలు ప్రజలకు బాగా ఉపయోగపడుతున్నాయి. చవక గానూ, అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల వినియోగదారులు వీరి సేవలకు ఆకర్శితులవుతున్నారు. వినియోగదారులకది సౌకర్యవంతమైనదే! కానీ 'గిగ్' వర్కర్ల పాలిట శాపంగా తయారైంది. పెరుగుతున్న డిమాండ్‌ను ఉపయోగించుకొని, ప్లాట్‌ఫారాల యాజమాన్యాలు, యువత శ్రమను పిండుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలు, బెదిరింపులు జరిగినప్పుడు వీరికి భద్రత లేదు. వినియోగదారులు డబ్బు చెల్లించకపోతే యాజమాన్యానికి బాధ్యత లేదు. పోలీసులు చలానా వేస్తే డ్రైవర్ భరించవల్సి వస్తున్నది. బుక్ చేసి మధ్యలో క్యాన్సిల్ చేస్తే మినిమమ్ ఫేర్ లేదు. వెయిటింగ్ చార్జీ లేదు. రోడ్ బ్లాక్ అయినా, ట్రాఫిక్ సమస్య ఏర్పడినా రేటు మారదు. పైపులు, కంకర, ఇసుక, పశువుల దాణాకు వేర్వేరు వాహనాలు ఉపయోగించాలి. వాహనంలో అదనపు లోడ్, అదనపు ఎత్తు లేదా పొడవు సరుకు లోడ్ చేయ డం చట్ట విరుద్ధం. అంగీకరించకపోతే డ్రైవర్లదే బాధ్యతగా క్యాన్సిల్ చేస్తున్నారు. అంగీకరిస్తే పోలీసులు వేధిస్తున్నారు. ఒకే బండి, ఒకే కిరాయితో ముగ్గురు, నలుగురు కస్టమర్ల నుంచి సరుకు పికప్ బుక్ చేస్తున్నారు. లోడింగ్, అన్‌లోడింగ్ పనులు కూడా డ్రైవర్లే చేయాలని వత్తిడి చేస్తున్నారు. ప్లాట్‌ఫారం యాజమాన్యం కస్టమర్లకు వెయిటింగ్ టైమ్ సౌకర్యం ఇస్తారు. ఆ భారం డ్రైవర్ల మీద పడుతున్నది. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్స్‌లో 20 నుంచి 30 నిమిషాలు వృథా అవుతున్నది. ఎయిర్‌పోర్టుకు పోయేటపుడు చెల్లించే రేటు, తిరుగు ప్రయాణంలో ఇవ్వటం లేదు. గిగ్ వర్కర్లకు టాయిలెట్స్, మంచినీరు, పార్కింగ్ స్థలం, నిలువ నీడ వంటి సౌకర్యాలుండవు. వారంలో కనీసం 75 గంటలు పనిచేసి, అరవై శాతం పనితనం ప్రదర్శించిన వారికి మాత్రమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. కానీ ఇందుకు అనేక ఆంక్షలు. ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం ఆరు గంటల మధ్య లాగిన్ అయ్యింది మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. మిగిలిన సమయంలో తీసుకున్న బుకింగ్స్, లాగిన్ సమయం పరిగణలోకి తీసుకోరు. రోడ్డు ప్రమాదం జరిగితే, ఆ వారంలో 72 గంటలు లాగిన్ అయి ఉంటేనే వర్తిస్తుంది.కొన్ని యాజమాన్యాలు తమకూ, డ్రైవర్లకు మధ్య వెండార్స్ పేరుతో కొందరితో ఒప్పందం చేసుకుంటున్నారు. దగ్గర బుకింగ్స్ అన్నీ వెండార్స్ పొందాలి. డ్రైవర్లను వెండార్స్ వైపు నెట్టుతున్నారు. కస్టమర్లు డ్రైవర్లకు నగదు చెల్లించినప్పటికీ, వీరు యాజమాన్యానికి ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. జమ చేయాల్సిన మొత్తం రూ.2 వేలు దాటితే బుకింగ్స్ ఆగిపోతాయి. చెల్లించిన తర్వాతనే మొదలవుతాయి. సాధారణంగా రేట్లు పెరుగుతూ ఉండాలి. డ్రైవర్ల ఆదాయం పెరుగుతూ ఉండాలి. కానీ గత సంవత్సరంతో పోల్చితే సగానికి పడిపోయింది. యాజమాన్యాల వేధింపులకు అద్దు, అదుపూ లేదు. బుకింగ్స్ ఒప్పుకోలేదనే పేరుతో యాప్ ప్లాట్‌ఫారం నుంచి సస్పెండ్ లేదా డిస్మిస్ చేస్తారు. ఎక్కువ బుకింగ్స్ క్యాన్సిల్ అయినా ఐడీ బ్లాక్ చేస్తున్నారు. ఒకసారి సస్పెండ్ అయిన డ్రైవర్ మళ్లీ ప్లాట్‌ఫారంతో అనుసంధానం కావాలంటే పోలీసు దగ్గర నుంచి లెటర్ తేవాలంటున్నారు. ప్యాసింజర్ ఆటోలకు గూడ్స్ ట్రాన్స్‌పోర్టు బుకింగ్ ఇస్తున్నారు. ఒప్పుకోకపోతే సస్పెండ్ చేస్తున్నారు. ఒప్పుకుంటే పోలీసులు చలాన్లు వేస్తున్నారు. కొత్తలో డ్రైవర్లకు ఆకర్షణీయమైన ఆదాయం ఉంటుందని నమ్మించారు. క్రమంగా కస్టమర్లను ఆకర్షించేందుకు రేటు తగ్గిస్తూ వచ్చారు. కానీ యాజమాన్యం కమీషన్ మాత్రం పెంచుకుంటున్నది. వెయిటింగ్ టైమ్‌కు కస్టమర్ మీద అదనంగా రేటు పెంచిన సందర్భాల్లో కూడా ఆ డబ్బు కూడా తీసుకుంటున్నది. డ్రైవర్ చాలా దూరం ప్రయాణించిన తర్వాత, చివరి సమయంలో కస్టమర్ క్యాన్సిల్ చేస్తే, కస్టమర్ మీద వేసే జరిమానా డబ్బు కూడా యాజమాన్యమే తింటున్నది. పెట్రోల్/డీజిల్ ఖర్చు భరించేది, సమయం నష్టపోతున్నది డ్రైవర్లు. తమ వాహనం మీద కంపెనీ అడ్వర్‌టైజ్‌మెంట్ స్టిక్కర్ వేయాలి. అందుకు యాజమాన్యం చెల్లించే కేవలం వెయ్యి రూపాయలు. కానీ చిన్న గీతపడినా రూ.5 నుండి 7 వేలు ఖర్చు పెట్టి కొత్త స్టిక్కర్ వేయాలి. మార్కెట్లో ప్లాట్‌ఫారాల మధ్య పోటీలో వినియోగదారులకు రకరకాల ఆఫర్లు ఇస్తున్నారు. నష్టపోతున్నది డ్రైవర్లే. సాధారణంగా కస్టమర్లు గమ్యం చేరిన తర్వాత ఫీడ్‌బ్యాక్ ఆప్షన్ పట్టించుకోరు. ఫీడ్‌బ్యాక్ ఇవ్వకపోయినా ఆదాయం కోత పెట్టి యాజమాన్యం మింగుతున్నది. కమీషన్‌కు అదనంగా యాజమాన్యాలు ప్లాట్‌ఫారం చార్జీ పేరుతో అదనంగా రూ.20 కోత పెడుతున్నారు. మొత్తం మీద, వీరమధ్య పోటీలో కస్టమర్లను నిలుపుకునేందుకు, పెంచుకునేందుకే ప్రాధాన్యత. కష్టాలు డ్రైవర్లకూ, లాభాలు యాజమా

# భారీగా తగ్గిన నిరుద్యోగరేటు

భారత దేశం యువ జనాభా ఎక్కువగా ఉన్న దేశం. మనకు యువతే బలం. పుష్కలమైన మానవ వనరులు ఉండడం మనకు బలం. అయితే దేశంలో సరిపడా ఉద్యోగాలు లేకపోవడం యువతకు శాపంగా మారుతోంది. దీంతో ప్రభుత్వాలు స్వయం ఉపాధివైపు మళ్లిస్తున్నాయి. మరోవైపు పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుయి. మరోవైపు కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం భారీగా ఉద్యోగాల భర్తీ చేపడుతోంది. ఈ నేపథ్యంలో దేశంలో నిరుద్యోగ రేటు క్రమంగా తగ్గుతోంది. 4.7 శాతంగా నమోదైంది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్) తాజా డేటా ప్రకారం ఇది 8 నెలల కనిష్ఠ స్థాయికి తగ్గింది.అక్టోబర్లో 5.2 శాతం ఉన్న రేటు నుంచి గణనీయ తగ్గుదల సంభవించింది. గ్రామీణ మొత్తంలో 3.9 శాతానికి, పట్టణాల్లో 6.5 శాతానికి పడిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మార్పు ఎక్కువగా కనిపిస్తోంది, ఇది వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమల పునరుద్ధరణకు సంబంధించినది.అధికారుల ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఉపాధి అవకాశాలు పెరగడం ప్రధాన కారణం. మహిళల పని భాగస్వామ్యం గణనీయంగా పెరిగి, కుటుంబ ఆదాయాలను బలోపేతం చేస్తోంది. ప్రభుత్వ పథకాలు, స్థానిక వ్యాపారాల పునర్జననం ఈ మార్పుకు దోహదపడ్డాయి. పట్టణాల్లో సేవా రంగం, రిటైల్ విస్తరణ కూడా ఉపయోగపడ్డాయి. 15 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వ్యక్తుల సాధారణ స్థితి నిరుద్యోగిత రేటు 2017%-%18లో 6%గా ఉండగా, 2023%-%24కు అది 3.2%కి పడిపోయింది. ఈ మార్పు ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయనే సంకేతం మాత్రమే కాదు, ఉద్యోగ భద్రతపై ప్రజల నమ్మకం కూడా పెరుగుతోందని సూచిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపారాలు పెరగడం కూడా నిరుద్యోగం తగ్గడానికి కారణమయ్యాయి.గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ పద్ధతిని 2025 జనవరి నుండి మరింత ఆధునీకరించింది. ప్రస్తుత వారపు స్థితి ఆధారంగా ప్రతి నెల నిరుద్యోగిత అంచనాలను విడుదల చేసే విధానాన్ని అమలు చేసింది. దీనివల్ల ఉద్యోగ మార్కెట్‌లో చోటుచేసుకునే చిన్నచిన్న మార్పులను కూడా ప్రభుత్వం సమయానికి గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం లభిస్తోంది.కొత్త డేటా ప్రకారం.. 15 ఏళ్లకు పైబడిన




జనాభాలో నిరుద్యోగం ఆగస్టు 2025లో 5.1%గా ఉండగా, సెప్టెంబర్ 2025లో కొద్దిగా పెరిగి 5.2%గా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు వరుసగా 4.3% మరియు 4.6%గా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో ఇది అధికంగా 6.7% మరియు 6.8%గా ఉంది. పట్టణ ప్రాంతాల్లో పోటీ అధికం కావడం, నైపుణ్యాల మధ్య వ్యత్యాసాలు, వలస కారణాలు వంటి అంశాలు ఈ వ్యత్యాసానికి కారణమవుతున్నాయి. అయితే, కార్మిక మంత్రిత్వ శాఖ చెబుతున్నట్లు, నెలవారీ సంఖ్యలు తరచూ మారుతూ ఉండే స్వభావం కలిగినా వీటిని దీర్ఘకాలిక ధోరణిగా భావించడం తగదు.దేశంలోని ప్రధాన పారిశ్రామిక రాష్ట్రాల్లో ఒకటైన మహారాష్ట్రలో కూడా గత ఆరు సంవత్సరాల్లో నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. సాధారణ స్థితిలో నిరుద్యోగిత రేటు 2017%-%18లో 4.8% ఉండగా, 2023%-%24లో అది 3.3%కు తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత 3.2% నుండి 2.1%కు పడిపోగా, పట్టణ ప్రాంతాల్లో 7.4% నుండి 5.2%కు తగ్గింది. ఇది రాష్ట్రంలో పెట్టుబడులు పెరగడం, పరిశ్రమల విస్తరణ, మహిళల ఉపాధి పెంపు కార్యక్రమాలు వంటి అంశాలు కలిసి సాధించిన ఫలితం.ఉపాధి అవకాశాలను సృష్టించడం, నైపుణ్యాలను పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ఒకటి. అందుకే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల సహా ప్రతి వర్గానికి ఉపాధి అందేలా అనేక పథకాలను అమలు చేస్తోంది. ముఖ్య పథకాలలో స్టార్ట్-అప్ ఇండియా, స్టాండ్-అప్ ఇండియా వంటి కార్యక్రమాలు ఉన్నాయి. ఈ పథకాల ద్వారా లక్షల మందికి స్వయం ఉపాధి, శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందుతోంది.%x% మరియు ఎలక్ట్రానిక్స్ రంగంలో ఉద్యోగాలు పెరగడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఎలక్ట్రానిక్స్ మరియు మంత్రిత్వ శాఖ కార్యక్రమం ద్వారా %ఋూ×%, క్లౌడ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికాల్లో నిపుణులను తయారు చేస్తోంది. మహిళలు %ఙు% రంగంలో ఎక్కువగా చేరేందుకు స్కాలర్‌షిప్‌లు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, కెరీర్-ఓరియెంటెడ్ చొరవలు అమలు చేయబడుతున్నాయి.మహిళల ఉపాధిని మెరుగుపరచేందుకు మహిళా పారిశ్రామిక శిక్షణా సంస్థలు వృత్తి శిక్షణ ఇస్తుండగా, సరస్వతి స్కాలర్‌షిప్‌లను అందిస్తోంది. నైపుణ్య మంత్రిత్వ శాఖ ప్రారంభించిన కార్యక్రమం మహిళలకు టెక్నాలజీ రంగంలో ఉద్యోగాలు పొందేందుకు పెద్ద అవకాశాన్ని ఇస్తోంది. అదనంగా, మిషన్ శక్తి కింద అంగన్‌వాడీ-కమ్-క్రీచ్ కేంద్రాలను విస్తరించి తల్లి పనిచేసే మహిళలకు పిల్లల సంరక్షణ సదుపాయం కల్పిస్తున్నారు. 16%-%18 ఏళ్ల బాలికలకు నవ్య పథకం ద్వారా నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు.ప్రధాన మంత్రి వీక్షిత్ భారత్ రోజ్‌గార్ యోజన ద్వారా రెండు సంవత్సరాల్లో 3.5 కోట్ల ఉద్యోగాలను సృష్టించడం లక్ష్యంగా %జూ×% పథకాన్ని అమలు చేశారు. దీని కోసం రూ. 99,446 కోట్ల భారీ ఆర్థిక వ్యవయం. ఉద్యోగార్థులకు ఉద్యోగ సమాచారం, కౌన్సెలింగ్, నైపుణ్య కోర్సుల వివరాలను అందించేందుకు పోర్టల్ ఒకే-చోటు వేదికగా పనిచేస్తోంది.25 ప్రత్యేక %చీజూ% కేంద్రాల ద్వారా ఉద్యోగార్థులకు ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ, కౌన్సెలింగ్, కంప్యూటర్ నైపుణ్యాలు అందిస్తున్నారు. అదనంగా దక్ష పథకం ద్వారా ఎస్సీ, ఓబీసీలు, లు మరియు వ్యర్థాలను తీసేవారికి మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాల శిక్షణ అందిస్తున్నారు. సామాజిక భద్రతా కోడ్ 2020లో మహిళా ఉద్యోగుల కోసం 26 వారాల చెల్లింపు ప్రసూతి సెలవు, 50 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో క్రెచ్ సౌకర్యం వంటి ముఖ్య నిబంధనలు ఉన్నాయి. అలాగే %ూఅ% కోడ్ ప్రకారం మహిళలు ఏ పనులకైనా నియమించబడొచ్చు. అయితే రాత్రిపూట పనిచేయాల్సి వచ్చినప్పుడు భద్రతా చర్యలు, ప్రయాణ సదుపాయాలు, వారి సమ్మతి తప్పనిసరి. కేంద్ర బడ్జెట్ 2024%-%25లో పరిశ్రమల దగ్గర మహిళా హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పలు రంగాల్లో పనిచేసే మహిళలకు క్రెచ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా వారి పని-జీవితం సంతులనం సులభం అవుతుంది.


# డిజైనింగ్ లోపాలతో నిండుతున్న రైల్వే అండర్ బ్రిడ్జ్‌లు

**శాశ్వత పరిష్కారం కోరిన ఎంపీ గురుమూర్తి**

తిరుపతి పార్లమెంట్ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జ్‌ల వద్ద వర్షాకాలంలో తలెత్తుతున్న సమస్యల గూర్చి తిరుపతి ఎంపీ గురుమూర్తి పార్లమెంటులో ప్రస్తావించారు. చిన్నపాటి వర్షాలకే కొన్ని అండర్ బ్రిడ్జ్‌ల వద్ద నీరు నిలవడంతో ప్రయాణికులకు అసౌకర్యంగా మారడం తోపాటు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా రైల్వే అండర్ బ్రిడ్జ్‌లు, సబ్‌వేలలో నీరు నిలిచిపోకుండా డ్రైనేజ్ వ్యవస్థలు, నీటి మళ్లింపు మార్గాలు, క్రాస్ డ్రైన్లు, జాయింట్ సీలింగ్, ఎంట్రీ వద్ద హంప్‌లు, కవర్డ్ షెడ్లు, అత్యవసర పంపింగ్ ఏర్పాట్లు వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే అసాధారణ వర్షపాతం సమయంలో ట్రాఫిక్ నిలిపివేయడం, హెచ్చరిక బోర్డులు, గేటు బారియర్లు, వాచ్‌మెన్ల నియామకం వంటి భద్రతా చర్యలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. తిరుపతి లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి, మొత్తం 43 రైల్వే అండర్ బ్రిడ్జ్‌లు ఉన్నాయని, గత వర్షాకాలంలో గూడూరు, రేణిగుంట సెక్షన్ లో వెల్లేపల్లి, కాపుగున్నేరి, రాచగున్నేరి లోని మూడు అండర్ బ్రిడ్జ్‌ల వద్ద నీరు నిలిచి సమస్య వచ్చిందని, దానిని పంపింగ్ ద్వారా పరిష్కరించినట్లు సమాధానంలో పేర్కొన్నారు. అలాగే తిరుపతి నియోజకవర్గంలో రూ.208 కోట్ల వ్యయంతో 6 చోట్ల రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జ్‌లు నిర్మించేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలియజేశారు. మొత్తంగా సమస్య ఉందని ప్రభుత్వం గుర్తించిందని, తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారాల దిశగా పనులు జరుగుతున్నాయని మంత్రి తన సమాధానంలో తెలియజేశారు. అయితే డిజైన్ లోపాలపై ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు నిర్ధిష్టమైన స్పష్టమైన వివరాలు ఇవ్వలేదు. స్థానిక మున్సిపల్ సంస్థలతో సమన్వయంతో సమగ్ర డ్రైనేజ్ పరిష్కారాలపై పని చేస్తున్నామని మాత్రమే తెలిపారు. ఈ అంశంపై ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ రైల్వే అండర్ బ్రిడ్జ్‌లలో వర్షాకాలం నీరు నిలవడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం పడినా కూడా కొన్ని అండర్ బ్రిడ్జ్‌లు నీటితో నిండిపోవడం చూస్తుంటే స్పష్టమైన డిజైన్ లోపాలు, సమగ్ర డ్రైనేజ్ ప్రణాళిక లేకపోవడాన్ని సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు. తాత్కాలిక పంపింగ్ ఏర్పాట్లకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారాలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జ్‌లలో సరైన డ్రైనేజ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న అండర్ బ్రిడ్జ్‌లలో డిజైన్ ఆడిట్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు: హరీష్ రావు

**మెదక్ జిల్లా, డిసెంబర్ 17:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీని నిరాశపరచక తప్పదని అన్నారు ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. ఆనాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంప



యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. బీఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని.. వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని.. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# ఏపీ సమస్యలపై తెలంగాణలో ఆందోళన...

- మొదటి పేజీ తరువాయి

అధికార ప్రతినిధి హోదాలో ఇలా వీడియోలు తీసి మీడియాకు అందిస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అంతవరకు ఓకే కానీ.. ఏకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సైతం హైదరాబాదులోనే.. అది కూడా తాను నివాసం ఉంటున్న కూకట్పల్లి ప్రాంతంలోనే నిర్వహిస్తుండడం మాత్రం కాస్త అతిగా మారుతుంది.సోషల్ మీడియావచ్చాక రాజకీయ పార్టీల తీరు మారింది. ఆ పార్టీ కార్యక్రమాల తీరు కూడా మార్చేశారు. ఎక్కడో విదేశాల్లో ఉంటే సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాకు జత చేస్తున్నారు. మెయిన్ మీడియా కూడా అదే వీడియోను ప్రసారం చేసి వారికి ఎనలేని ప్రచారం కల్పిస్తోంది. అయితే పెద్ద నేతలు వరకు ఓకే కానీ అధికార ప్రతినిధి హోదాలో.. పనిచేస్తున్న యాంకర్ శ్యామల లాంటి వారు కూడా ఇలా చేయడం ఏంటి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక ప్రశ్న



వినిపిస్తోంది. పైగా ఆమెకు ఆర్థిక ప్రయోజనం ఉందన్న టాక్ ఉంది. జీతాల రూపంలో సేవలు అందిస్తున్నారు అన్న మాట వినిపిస్తోంది.ఇటీవల పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టయ్యారు. అయితే ఆమెకు ఆ విషయం తెలియదు అన్నట్టు ఉంది. వారు రెండు రోజుల క్రితం అరెస్టు అయితే.. ఆమె నిన్ననే కారుమూరి వెంకటరెడ్డి అనే నేత కలిసి కూకట్పల్లిలో ఆందోళన చేశారు. అంతకు ముందు కూడా ఆమె ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఒక ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు హైదరాబాదులో. అక్కడే సంతకాల సేకరణ చేపట్టారు. అయితే ఆమె ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతూ హైదరాబాదులో ఉంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం తన బుల్లితెర కెరీర్ ను వదులుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి కొంత మొత్తం జీతం అందుకుంటున్నారన్న టాక్ ఉంది. అందుకే కాబోలు హైదరాబాదు నుంచి తన రాజకీయాలను సాగిస్తున్నారు. అయితే తమకు అలాంటి అవకాశం కల్పించాలని ఇప్పుడు వైసీపీ నేతలు పార్టీ హై కమాండ్ ను కోరుతున్నారు. ఎక్కడో వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయం చేస్తాము అంటూ సెటైర్లు వేస్తున్న వారు ఉన్నారు.

# అమరావతి వర్సెస్ ఫ్యూచర్ సిటీ

- మొదటి పేజీ తరువాయి

చేసిన తెలంగాణ రైజింగ్ సమిట్ టాక్ అఫ్ ది స్టేట్ అయింది. ముందుగా ఫ్యూచర్ సిటీ కోసం 30 వేల ఎకరాల్లో దీన్ని నిర్మిస్తుండగా భవిష్యత్ లో దాదాపు లక్షా ఎనభై వేలకు పైగా ఎకరాల్లో విస్తరించే ఆలోచనలో ఉన్నారు.భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో నిర్మిస్తున్న ఈ నగరం ఔటర్ రింగ్ రోడ్, శ్రీశైలం రోడ్డు, నాగర్జున సాగర్ రోడ్ ల మధ్య శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు ఒక 30 కిమీ దూరం లో రానుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు కు సైబర్ సిటీ, వైఎస్ ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ నిర్మాతలుగా పేరు ఉంది. ఇప్పుడు ఫ్యూచర్ సిటీ నిర్మాత గా గా తన పేరు ఉండాలని తెలంగాణ ప్రస్తుత సీయం రేవంత్ రెడ్డి ట్రై చేస్తున్నారు. ఈ సిటీ లో ఫార్మా, %ూ×%, ఎంటర్టైన్మెంట్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, హెల్త్ రంగాలను ప్రోత్సహించేలా 6 థీమ్ సిటీలను నిర్మించే ప్లాన్ చేశారు రేవంత్. ఇప్పటికే ఆ దిశగా పెట్టుబడులను ఆకర్షించే పనిలో పడింది తెలంగాణ ప్రభుత్వం.కనీసం 10 లక్షల మంది నివసించేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వానికి పెట్టుబడుల ఆకర్షణ పెద్ద కష్టం కాదు. హైదరాబాద్ పేరుతో ఆల్రెడీ ఎస్టాబ్లిష్ అయిన ప్రపంచ స్థాయి సిటీ వారికీ అండగా ఉంది. కేంద్రంపై మరీ ఎక్కువ గా ఆధార పడాల్సిన అవసరం రేవంత్ కు లేదు. ఈ క్రొత్త సిటీ నిర్మాణ పర్యవేక్షణ కు ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ ఆధారిటీ ని కూడా ఏర్పాటు చేశారు. ఈ ఫ్యూచర్ సిటీ ని తెలంగాణ లోని అన్ని ప్రాంతాలతో డైరెక్ట్ గా కనెక్ట్ చేసే రోడ్లు రెడీ చేస్తున్నారు. అలాగే ఫ్యూచర్ సిటీ ని అమరావతి మీదుగా మచిలీపట్నం పోర్ట్ తో లింక్ చేసే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కు కూడా ప్రయత్నాలు కొలిక్కి వస్తున్నాయి. 2028 ఎన్నికల టార్గెట్ గా ఫ్యూచర్ సిటీ తొలి దశ పూర్తి చేసే పనుల్లో సీయం రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారు.ఏపీ రాజధాని నిర్మాత గా తనపేరు నిలబడి పోవాలని సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రయత్నం అమరావతి. మధ్యలో జగన్ ప్రభుత్వం ఉన్న 5ఏళు ్ళ తీసేస్తే ఇప్పటికి అమరావతి పనులు మొదలై 6ఏళ్ళు అయింది. ప్రజల నుండి సేకరించిన 33వేల ఎకరాలకు తోడు మరో 23 వేల ఎకరాల వరకూ (ప్రస్తుతానికి) భూమి ల్యాండ్ పూలింగ్ లో తీసుకుని అక్కడ ప్రపంచ స్థాయి రాజధాని ని 9విభాగాలుగా (నవ నగరాలు ) కట్టాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతానికి %జ=ణూ% బిల్డింగ్, అసెంబ్లీ, హై కోర్ట్, సచివాలయం (తాత్కాలికం ) మినహామిగిలిన బిల్డింగ్స్ ఏవీ రెడీ కాలేదు. క్వాంటం వ్యాలీ వస్తుంది అని చెబుతున్నా దాని స్వరూపం పై స్పష్టత రావాల్సి ఉంది. సమస్య ఏమిటంటే ప్రవేట్ పెట్టుబడులు అమరావతిలో ఇంకా పూర్తిగా కార్యరూరం దాల్చలేదు.కేంద్రం నుండి కూడా పూర్తి స్థాయిలో అమరావతి



కి సాయం అందుతుందా అంటే లేదనే చెప్పాలి. ఇచ్చేదంతా అప్పుగానే ఇస్తున్నారు. పైగా ఏపీ కి రెవెన్యూ పరం గా అండగా నిలబడే హైదరాబాద్ లాంటి నగరం లేదు. అయినప్పటికీ చంద్రబాబు మొండిగా అమరావతి కోసం పోరాడుతున్నారు. ఏదేమైనా 2029 ఎన్నికలకు ముందుగానే అమరావతి కి ఒక రూపం తేవాల్సిన అవసరం పొలిటికల్ గా చంద్రబాబు పై ఉంది. ప్రస్తుతానికి అయితే ఒక మేర రేవంత్ ఫ్యూచర్ సిటీ పనులు కాస్త స్పీడ్ గా జరుగుతున్నట్టు కనిపిస్తున్నా చంద్రబాబు కూడా ప్రతికూల పరిస్థితుల్లోనూ తాను అనుకున్నది సాధించి తీరతారని ఆయన అభిమానులు కూటమి నేతలు అంటున్నారు

# జనం బాటలో కనిపించని జనం

- మొదటి పేజీ తరువాయి

ఉద్యోగ రక్షణలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని హామీ.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కవిత తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్మెంట్లో వైఫల్యంతో లక్షల మంది విద్యార్థులు చదవుకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలు, ఫార్మాసిటీ భూముల్లో 'ఫ్యూచర్ సిటీ' డ్రామా, సింగరేణి నిర్లక్ష్యం, ఈస్ట్ జోన్ మౌలిక సదుపాయాల లోపాలను ప్రస్తావించారు. జాగృతి సభ్యత్వ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించింది.ఫార్మాసిటీ రైతులకు మద్దతుగా త్వరలోనే పోరాటం చేస్తానని హెచ్చరించింది. సింగరేణి కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్తో కలిసి పోరాడతామని స్పష్టం చేశారు. హైదరాబాద్ వెస్ట్కు ప్రాధాన్యత ఇచ్చి ఈస్ట్ను విస్మరించారని ఆరోపణ. ఈ విమర్శలు కాంగ్రెస్లో కొంపవైన ఆందోళన కలిగించాయి.నెటిజన్ల ప్రశ్నలకు సరదాగా అభిమాన హీరో ఎవరు అని అడిగారు. స్పందించిన కవిత మెగాస్టార్ చిరంజీవి అభిమాని అయినప్పటికీ, రామ్ చరణ్ వినయవంతుడు, సూపర్ డాన్సర్ అని ప్రశంసించింది. చిన్నతనంలో ఎర్రమంజిల్లో గడిపిన క్షణాలు అత్యంత ఆనందకరమైనవని గుర్తుచేసింది.కవిత ప్రకటన బీఆర్ఎస్లో కలవరం రేపింది. 2029 వరకు తెలంగాణ జాగృతి బలపడితే కాంగ్రెస్కు సవాల్గా మారనుంది. మహిళా%–%యువత ఫోకస్తో కొత్త ఓటు బ్యాంక్ ఏర్పాటవుతుందని విశ్లేషకులు అంచనా.

# టోఫెల్ ఐబీటీ లో సంస్కరణలు...

హైదరాబాద్:ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్ భాషా నైపుణ్యాన్ని న్యాయపరంగా, సులభంగా, తగిన ప్రమాణాలతో పెంపొందించే క్రమంలో టోఫెల్ ఐబీటీ పరీక్షలో దశలవారీగా సంస్కరణలు ప్రవేశపెట్టనున్నట్లు అంతర్జాతీయ ఈటీఎస్ (ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్) సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిద్నీ రోడ్రిగస్ డిసౌజ వెల్లడించారు. హైదరాబాద్ బేగంపేటలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ... 'తాజాగా టోఫెల్ ఐబీటీ పరీక్ష విధానంలో మార్పులు చేశారు. ఇకపై పరీక్ష ఫలితాలు 72 గంటల్లోనే అందుబాటులోకి రానున్నాయి. ఇంటి నుంచే పరీక్ష రాసే అభ్యర్థులకు మరింత భద్రత, సహకార వాతావరణం కల్పించేలా ఈటీఎస్ ద్వారా శిక్షణ పొందిన ఇన్విస్ ప్రాక్టర్లు, ఏఐ ఆధారిత గుర్తింపు నిర్ధారణ విధానాన్ని అమలు చేయనున్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి చదవడం, వినడం వంటి విభాగాల్లో మల్టీస్టేజ్ ఎడాప్టివ్ టెస్టింగ్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. అభ్యర్థి ప్రతిభ ఆధారంగా ప్రశ్నల కఠినత మారే విధానం, వాస్తవ అకడమిక్ ఇంగ్లిష్ వినియోగాన్ని తప్పనిసరి చేయనున్నారు. పరీక్ష స్కోర్, రిపోర్టింగ్లోనూ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ప్రస్తుతం ఉన్న 0–120 స్కేల్తోపాటు సీఈఎస్ఆర్ ప్రమాణాలకు అనుగుణంగా 1–6 బ్యాండ్ స్కేల్నుకూడా ప్రవేశపెట్టనున్నారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యాసంస్థలు, విద్యార్థులు, టోఫెల్ స్కోర్లను సులభంగా అర్థం చేసుకోవచ్చు' అని ఆయన తెలిపారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలనేదే బి జే పి ప్రభుత్వ ఉద్దేశం...

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**సికింద్రాబాద్:**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజీ నరేగా) పథకాన్ని రద్దు చేసి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీ వికామిషన్ - గ్రామీణ్ ( వీబీ - జీ - రామ్ - జీ) పేరుతో బిల్లును లోక్ సభ లో ప్రవేశపెట్టడాన్ని,ఈ పథకంలో గాంధీజీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ DCC అధ్యక్షులు దీపక్ జాన్ గారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ %వీ+% రోడ్ లోని గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని, కేంద్రంలోని బి జే పి ప్రభుత్వం జాతిపిత మహాత్మాగాంధీ గారి పట్ల చూపిస్తున్న వివక్షను, ద్వేషాన్ని ఖండించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలనే దురుద్దేశంతో ఉందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు కనీస పని దినాలు కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని,ఇంతకుముందు ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో ఉందని, నేడు బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు హరించి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చుకోవాలనే దురుద్దేశంతో ఈ పథకంలో మార్పులు చేపట్టిందని, అలాగే ఈ దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ గారి పేరు కూడా తొలగించాలని చూస్తుందని, కావున ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, పీసీసీ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లాలలో జరిగిన ధర్నాలు రేపు గ్రామస్థాయి వరకు విస్తరిస్తాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి పాత పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో పాటు పాటు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, సికింద్రాబాద్,సనత్ నగర్ ఇంఛార్జ్ లు ఆదం సంతోష్ కుమార్,కోట నీలిమ మరియు కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హడ్కో నుంచి 5 వేల కోట్ల రుణం

- మొదటి పేజీ తరువాయి

ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక వనరుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం హడ్కో నుండి రూ. 5 వేల కోట్ల భారీ రుణాన్ని తీసుకుంది. ఈ నిధుల రాకతో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న లబ్ధిదారుల బిల్లులను త్వరలోనే వారి వారి ఖాతాల్లో జమ చేసేందుకు హౌసింగ్ అధికారులు కసరత్తు పూర్తి చేశారు. బేస్మెంట్, స్లాబ్ మరియు ఫినిషింగ్ వంటి వివిధ దశల్లో ఉన్న ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం ప్రతీ సోమవారం గ్రీన్ చానెల్ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు పంపిణీ చేయనుంది. నిధుల లభ్యత పెరగడంతో.. క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి నిధులు విడుదల చేయాలని కలెక్టర్లు , ప్రాజెక్టు డైరెక్టర్లకు ఆదేశాలు అందాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు.. అంటే మార్చి 31 నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.48 లక్షల ఇళ్ల పనులు కొనసాగుతుండగా.. ఇప్పటికే 60 వేల ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయి. హౌసింగ్ సెక్రటరీ, కార్పొరేషన్ అధికారులు నిత్యం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు.ప్రభుత్వం ఈ పథకానికి బడ్జెట్లో రూ. 12 వేల కోట్లు కేటాయించింది. హడ్కో లోన్ , భూముల వేలం ద్వారా వచ్చిన నిధులతో కలిపి ఈ మార్చి లోపు రికార్డు స్థాయిలో ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలనుకునే పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం, పెండింగ్ బిల్లుల విడుదల వార్త ఇప్పుడు లబ్ధిదారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

# ఫిబ్రవరి తర్వాత మూసీ పనులు

- మొదటి పేజీ తరువాయి



(ఏడీబీ) అంగీకారం తెలిపినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. మిగతా ప్రక్రియలు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు అధిరారులు. మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అంతర్జాతీయంగా అమలులో ఉన్న నమూనాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర అధికారులను కొరియా, జపాన్ వంటి దేశాలకు పంపారు. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా మూసీ పునరుజ్జీవాన్ని రాష్ట్ర అభివృద్ధి దృష్టికోణంలో కీలకంగా పరిగణిస్తున్నారు.హెచ్ఎండీఏ పరిధిలో మొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీ అభివృద్ధి చేపట్టాలని నిర్ణయించగా, తొలి దశలో 9 కిలోమీటర్ల పరిధిలో పనులు చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన డీపీఆర్ను ఈ నెలాఖరుకల్లా సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డీపీఆర్ పూర్తయ్యాక ఆయా పనులకు అవసరమైన వ్యయ అంచనాలను అధికారులు రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నారు. తొలి దశలో లంగర్హౌస్లోని బాపూఘాట్ ప్రాంతంలో ప్రత్యేక పనులు చేపట్టనున్నారు. మహాత్మా గాంధీకి సంబంధించిన భారీ విగ్రహం, ఆయన బోధనలను తెలియజేసే మ్యూజియం, వివిధ మతాల ప్రార్థనా మందిరాలు, మూసీ వెంట రవాణా సౌకర్యాలు కల్పించే రహదారి నిర్మాణం వంటి అంశాలు ఈ దశలో ఉన్నాయి. ఇవన్నీ డీపీఆర్లో చేర్చనున్నారుఈ పనుల కోసం రక్షణ శాఖ పరిధిలోని దాదాపు 250 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. అలాగే కొన్ని ప్రైవేటు భవనాలను స్వాధీనం చేసుకుని, ప్రభావితులకు పునరావాసం కల్పించే అంశాలనూ ప్రణాళికలో భాగం చేస్తున్నారు. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత రుణ సేకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించనున్నారు. తొలి దశ పనులకు సుమారు రూ.4,100 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మొత్తాన్ని రుణంగా అందించేందుకు ఏడీబీ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన వెంటనే రుణ మంజూరు ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు.ఫిబ్రవరి చివరి నాటికి రుణ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉండగా, ఆ తర్వాత టెండర్లను పిలిచే యోచనలో ఉన్నారు. అన్ని ప్రక్రియలు అనుకున్నట్లు సాగితే వచ్చే ఉగాది నాటికల్లా మూసీ పునరుజ్జీవం తొలి దశ పనులు ప్రారంభమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పనులను రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# పంచాయతీ ఎన్నికలతో గులాబీ జోష్...

- మొదటి పేజీ తరువాయి




అవి అంతగా ప్రభావం చూపలేదు. కవిత తిరుగుబాటుతో పార్టీ మరింత పలుచనైంది. కేటీఆర్, హరీష్ ఇద్దరే పార్టీ కొందరు సీనియర్స్తో కలిసి వచ్చిన ఎన్నికలను ఎదుర్కొంటున్నారు. పంచాయితీ ఎన్నికలు మినహా ఏ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ తమ స్థాయిలో రాణించలేకపోయింది. బీఆర్ఎస్ పరిస్థితి చూసిన వారంతా బీజేపీ ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందని చూశారు. కానీ ఆ పార్టీ కూడా అంతర్గత కుమ్ములాటలతో రెండు అడుగులు ముందుకు ఆరు అడుగులు వెనక్కి వెళ్తోంది. దీంతో ప్రజల మనసు మారినట్టు కనిపిస్తోంది. అందుకే పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ తర్వాత స్థానం బీఆర్ఎస్కు కట్టబెట్టారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వరుస దెబ్బలతో చతికిలబడిన పార్టీకి ఈ ఫలితాలు కాస్త ఊరట ఇచ్చాయి. దీన్ని మరింత దూకుడుగా తీసుకెళ్లాలని పార్టీ అధినాయకత్వం వ్యూహాలు రచిస్తోంది.బీఆర్ఎస్ అంటే దూకుడు, పోరాట స్వభావం ఉన్న పార్టీ. అలాంటి పార్టీ ఇప్పుడు ఉన్న స్థితిని ఆ పార్టీ నాయకులు ఎవరూ జీర్ణించులేకపోతున్నారు. అందుకే దీన్ని మార్చాలని కేసీఆర్ యోచిస్తున్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ 19 కీలక సమావేశం పెడుతున్నారు. ఇందులో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులను ఆహ్వానిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు నమ్మకం ఉంచి గెలిపించారని దాన్ని ముందుకు కొనసాగించాలని సూచించనున్నారు. తెలంగాణ భవన్లో ఈ సమావేశం జరగనుంది. ఇందులో భవిష్యత్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలతోపాటు పోరాటాలపై కూడా ఫోకస్ చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించనున్నారు. ముఖ్యంగా తెలంగాణకు అన్యాయం చేసేలా పొరుగు రాష్ట్రాలు నీటిని తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇదే అంశంపై పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతోంది. నీటి విషయంలో జరుగుతున్న అన్యాయం సహా కాంగ్రెస్ హామీలు ఇచ్చి ఎగ్గొట్టిన వాటిపై ఎక్కువ దృష్టి పెట్టనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలతోపాటు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని ఆ ఎన్నికలకు కూడా సిద్ధపడాలని దిశానిర్దేశం చేయనున్నారు. గులాబీ నేతలకు దిశానిర్దేశం చేయడమే కాకుండా తాను కూడా కొన్ని పోరాటాల్లో పాల్గొంటానని నేతలకు కేసీఆర్ చెప్పనున్నారు. ఇన్ని రోజులు కాంగ్రెస్ ప్రభుత్వానికి టైం ఇచ్చామని ఇప్పుడు తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన టైం వచ్చిందని అందుకే తానే క్షేత్రస్థాయిలోకి దిగబోతున్నట్టు కేసీఆర్ చెప్పనున్నారని తెలుస్తోంది

వార్తాతరంగాలు



## తెలంగాణ తల్లి విగ్రహాన్ని కింద పడేశారు అనేది తప్పుడు ప్రచారం



**హైదరాబాద్:**తెలంగాణ తల్లి విగ్రహాన్ని కింద పడేశారు అనేది తప్పుడు ప్రచారమని రోడ్లు భవనాలు శాఖ వివరణ ఇచ్చింది. భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ వేదికగా అన్ని జిల్లాల కలెక్టరేట్లో ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి గారు వర్చువల్ గా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఆ సందర్భంలో 12 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ తరుపున తాత్కాలికంగా ఏర్పాటు చేసింది. భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ కోసం వేసిన తాత్కాలిక నిర్మాణాలు తొలగిస్తున్న నేపథ్యంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అక్కడి నుండి తరలించే ప్రక్రియలో భాగంగా విగ్రహానికి ఎలాంటి డ్యామేజ్ జరగకుండా భద్రంగా పక్కకు వాల్చి క్లాత్ ర్యాపింగ్ చేశాం. విగ్రహాన్ని పక్కకు వాల్చిన సందర్భంలో ఎవరో దురుద్దేశపూర్వకంగా తీసిన ఫో టోలు సోషల్ మీడియాలో పెట్టి దుష్ప్రచారం చేస్తూ యావత్ తెలంగాణ సమాజాన్ని తప్పు దోవ పట్టిస్తు,రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి ఎలాంటి అగౌరవం జరగలేదు. భద్రంగా ర్యాపింగ్ చేసి గుడిమల్కాపూర్ ఇండస్ట్రియల్ వర్క్ షాప్ కు తరలించామని రోడ్లు భవనాలు శాఖ వివరణ ఇచ్చింది.

## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి సోపానాలు

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి:**పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం మూడోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలిగేడు మండలంలోని తన స్వగ్రామం శివపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ నియోజకవర్గం లో రెండు విడుతల్లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని, మూడోవ విడత ఎన్నికలలో 91 గ్రామపంచా యతీలకు ఆరు గ్రామాలు ఏకగ్రీవం కాగా 85 గ్రామాలకు అలాగే 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని ఇందులో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైంద ని ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసేందుకు బారులు తీరుతు న్నారని తెలిపారు. నియోజక వర్గంలో ఒకటి, రెండవ విడత ఎన్నికలు పూర్తయినా ప్రస్తుతం మూడో విడత జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా లతో దూసుకు పోతుందని రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచామని మరో మూడు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు పరుస్తామ ని తెలిపారు. ప్రజ లందరూ కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నా రని మరో మూడు సంవత్సరా ల కాలంలో గ్రామాలలో అభివృద్ధి జరిగేందుకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. ప్ర జల ఆశయాలకు అనుగుణం గా గ్రామాలను అభివృద్ధి పరిచి రానున్న మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. ఓ టు హక్కు అనేది అందరి బాధ్యత అని ప్రజలంతా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీ వాయిదా




తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండెంది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది. డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూలంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.

**ముగిసిన పంచాయతీ ఎన్నికలు..**

బుధవారం తో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. బుధవారం మూడవ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో సుమారు 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉండనుంది. సాయంత్రానికి ఫలితాలు రానున్నాయి. డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. 'గ్రామ పంచాయతీ సర్పంచిగా/సభ్యుడిగా ఎన్నికైన ఇ (విజేత పేరు)అను నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటానని, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేర/సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను' అని ప్రతిజ్ఞ చేయనున్నారు.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపుపై బీజేపీ అభ్యంతరం

**మల్కాజ్‌గిరి సర్కిల్ కమిషనర్కు వినతిపత్రం**

**మేడ్చల్:**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో ప్రస్తుతం ఉన్న 150 డివిజన్లను 300 డివిజన్లకు పెంచిన విషయం తెలిసిందే. అయితే ఈ డివిజన్ల విభజన ప్రక్రియ సరైన పద్ధతిలో జరగలేదని, జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రభుత్వం తన ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుందని బీజేపీ నాయకులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో బీజేపీ తరఫున నాయకుడు భాను ప్రకాష్ తో పాటు ఇతర పార్టీ నాయకులు ఈరోజు మల్కాజిగిరి సర్కిల్ కమిషనర్కు మెమోరాండం అందజేశారు. డివిజన్ల పెంపు విషయంలో అన్యాయం జరిగిందని వారు పేర్కొన్నారు.ముఖ్యంగా మౌలాలి డివిజన్లో సుమారు 60 వేల మంది ఓటర్లు ఉన్నప్పటికీ ఆ డివిజన్ను విభజించకుండా వదిలేశారని, అదే సమయంలో కేవలం 40 వేల ఓటర్లు మాత్రమే ఉన్న ప్రాంతాల్లో కొత్త డివిజన్లు ఏర్పాటు చేశారని బీజేపీ నేతలు ఆరోపించారు. ఇది ఏ విధమైన ప్రమాణాల ఆధారంగా జరిగిందని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు.డివిజన్ల పునర్విభజన ప్రజలకు న్యాయం జరిగేలా, జనాభా మరియు ఓటర్ల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుని జరగాలని బీజేపీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం ఈ అంశాన్ని పునఃపరిశీలించి స్పష్టత ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని పార్టీ నాయకులు హెచ్చరించారు.

# గీతంపై సర్కారు కోర్టు తలంటు...




**హైదరాబాద్, డిసెంబర్ 17:**హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ యూనివర్సిటీ 2008 నుండి అంటే గత 17 ఏళ్లుగా సుమారు రూ. 118 కోట్ల కరెంట్ బిల్లు బకాయి పడటంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యుత్ శాఖ ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ వర్సిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక, అధికారుల తీరును తప్పుబట్టారు. సామాన్యులు వెయ్యి రూపాయలు కట్టకపోతే కనెక్షన్ కట్ చేసే అధికారులు, వర్సిటీకి ఇన్ని ఏళ్లుగా ఎందుకు వెసులుబాటు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ భారీ బకాయిలపై పూర్తి వివరాలతో సూపరింటెండింగ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యాసంస్థ గీతం డీమ్డ్ యూనివర్సిటీ విద్యుత్ బిల్లుల చెల్లింపు విషయంలో తీవ్ర వివాదంలో చిక్కుకుంది. గత 17 ఏళ్లుగా అంటే 2008 నుండి ఈ విద్యాసంస్థ ఒక్క రూపాయి కూడా విద్యుత్ బిల్లు చెల్లించలేదని వెల్లడి కావడంతో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం విస్మయం వ్యక్తం చేసింది. సుమారు రూ. 118 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకుపోవడమే కాకుండా.. అధికారులు దీనిపై మెతక వైఖరి ప్రదర్శించడంపై హైకోర్టు తీవ్రంగా మండిపడింది.ఈ కేసును విచారించిన జస్టిస్ నగేశ్ భీమపాక విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సామాన్య పౌరులు కేవలం వెయ్యి రూపాయల బిల్లు చెల్లించకపోయినా.. కనికరం లేకుండా విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తున్న అధికారులు.. ఇన్ని కోట్ల బకాయి ఉన్న వర్సిటీపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గీతం యూనివర్సిటీకి అదనంగా ఏమైనా ప్రత్యేక వెసులుబాటు ఉందా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు మిన్నకుండిపోయారా? అని నిలదీశారు. 2008 నుండి అంటే దాదాపు మూడు వేర్వేరు ప్రభుత్వాలు మారినా, ఈ బకాయిల వసూలు ప్రక్రియ జరగకపోవడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది.నోటీసులను సవాల్ చేసిన గీతం వర్సిటీ.ఇటీవల టీజీఎస్పీడీసీఎల్ అధికారులు వర్సిటీకి రూ. 118 కోట్లు చెల్లించాలని నోటీసులు జారీ చేయడంతో.. ఆ నోటీసులను సవాల్ చేస్తూ గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. అయితే, సుదీర్ఘకాలంగా బిల్లులు చెల్లించకపోవడాన్ని సమర్థించుకోవడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఉదంతంపై పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ దాఖలు చేయాలని, సూపరింటెండింగ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని జస్టిస్ ఆదేశించారు.ఈ వ్యవహారంలో విద్యుత్ శాఖ అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏటా ఆడిటింగ్ జరిగే క్రమంలో ఇన్ని కోట్ల బకాయిలు అధికారుల కంటపడకపోవడం వెనుక లోతైన లోపాలు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యుత్ సంస్థలకు నష్టాలు వస్తున్నాయని ఛార్జీలు పెంచుతున్న తరుణంలో.. ఇలాంటి భారీ సంస్థల నుండి బకాయిలు వసూలు చేయడంలో వైఫల్యం చెందడంపై ప్రజల నుండి కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హైకోర్టు జోక్యంతోనైనా ఈ భారీ బకాయిలు ప్రభుత్వ ఖజానాకు చేరుతాయో లేదో వేచి చూడాలి.

# ఆగని పైరసీ...




**హైదరాబాద్, డిసెంబర్ 17:**ఐబొమ్మ రవిపై పోలీసులు 4 రకాల కేసులు నమోదు చేశారు. ఇప్పటికే అతన్ని రెండుసార్లు కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించారు. అది ఏమాత్రం చాలదేని చెబుతూ.. మళ్లీ కస్టడీ కోరారు. దాంతో కోర్టు.. 4 కేసుల్లోనూ కస్టడీకి అనుమతించింది. ఒక్కో కేసుకూ 3 రోజుల చొప్పున.. 12 రోజులు కస్టడీకి అనుమతించింది. అందువల్ల పోలీసులు గురువారం నుంచి మళ్లీ రవిని కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించడం మొదలుపెడతారు. ఇదంతా ఓకే.. కానీ అసలు సమస్య సాల్వ్ అవ్వలేదు.రవి అరెస్టు తర్వాత పైరసీ ఎక్కడా ఆగలేదు. కొత్తగా రిలీజ్ అవుతున్న అన్ని సినిమాలూ ఎప్పట్లాగే పైరసీ అవుతున్నాయి. ఒక్క సినిమా కూడా పైరసీ అవ్వకుండా ఆగింది లేదు. మరి రవిని అరెస్టు చేసి పోలీసులు సాధించింది ఏంటి? అనే ప్రశ్న వస్తోంది. అసలు పైరసీ ఎందుకు ఆగట్లేదు అనేది మనం లోతుగా ఆలోచించాల్సిన విషయం. ఎందుకు అంటే.. రవి.. ఏ కొత్త సినిమానూ డైరెక్టుగా పైరసీ చెయ్యలేదు. అంటే.. థియేటర్‌కి వెళ్లి.. రహస్యంగా వీడియో రికార్డులు చెయ్యడం వంటివి రవి చెయ్యలేదు. అతను ఇతర పైరసీ సైట్ల నుంచి పైరసీ సినిమాల్ని తీసుకొని.. ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. అందువల్ల అసలు పైరసీ సైట్లు అలాగే ఉన్నాయి. వాటిని పోలీసులు బ్రేక్ చెయ్యలేకపోతున్నారు. రవి దొరకగానే.. అతనే పైరసీ కింగ్ అని చెప్పారు. కానీ.. అతను పైరసీ మాఫియాలో చిన్న పార్ట్ మాత్రమే.మనకు ఇంకో డౌట్ రావచ్చు. ఓటీటీలో సినిమాల్ని అతను పైరసీ చేసేవాడు కదా. ఇక ఇప్పుడు ఆ పైరసీ ఆగిపోయినట్లే కదా అని. అంత లేదు. ఆ పైరసీ కూడా ఆగలేదు. రవి ఏం చేసేవాడంటే.. %ಐ=%% టెక్నాలజీని వాడేవాడు. దీని ద్వారా ఓటీటీ సినిమాలను ప్లే చేస్తూ.. స్క్రీన్ రికార్డ్ చేసేవాడు. అదే సమయంలో.. ఆడియో కూడా రికార్డ్ అయ్యేది. అలా రికార్డ్ అయిన సినిమాల్ని ఐబొమ్మ, బొప్పం వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేశాడు. రవి అరెస్టు అయిన తర్వాత కూడా ఓటీటీ సినిమాలు పైరసీ అవుతూనే ఉన్నాయి. చాలా మంది **DRM** ని వాడి.. పైరసీ చేస్తున్నారు. అంటే.. రవి అనే వ్యక్తి.. ఈ పైరసీ మాఫియాలో కింగ్ కాదు. అతని అరెస్టుతో పోలీసులు సాధించేది ఏమీ లేదని తేలిపోతోంది.

# ఓయాసిస్ జనని యాత్ర వరంగల్




**వరంగల్, డిసెంబర్ 17 :**భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర వరంగల్ చేరింది. టైర్ %×%, ఈ, III ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న వేళ ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సలహాలు, ఉచిత ఎ ఎం హెచ్ పరీక్ష, వీర్య పరీక్ష, హిమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందిస్తున్నారు. ఫోర్ట్ వరంగల్ తర్వాత ఈ జనని యాత్ర, తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి, జమ్మికుంట, మహబూబాబాద్ ప్రాంతాలకు వెళ్లి మరింత మంది ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. డా. దుర్గా జి.రావు, మెడికల్ డైరెక్టర్ %ఆ% కో-ఫౌండర్, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఓయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళ్తోంది. ఫెర్టిలిటీ యాత్రను ప్రారంభిస్తున్న దంపతులకు తొందరగా వైద్య మార్గదర్శకాన్ని అందించడం ద్వారా భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గం సృష్టిస్తుంది." అని వ్యక్తపరిచారుపృథ్వీరాజ్ షెనాయ్, సీఈఓ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "భారతదేశ ఫెర్టిలిటీ రేటు నిరంతరం పడిపోతున్న ఈ సమయంలో, సమయానుకూలమైన, అందుబాటులో ఉన్న ఫెర్టిలిటీ సంరక్షణ మరింత ముఖ్యమైంది. నిపుణుల కన్సల్టేషన్, డయాగ్నస్టిక్స్, అవసరమైన మార్గదర్శకంతో 'గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్'ను గ్రామీణ స్థాయికి విస్తరించుతున్నాం. ప్రతి జంట సరైన నిర్ణయాలు తీసుకునేలా సకాలంలో సహాయం అందించడం మా ధ్యేయం." అని తెలిపారుడా. కావ్య రావు జలగం, రీజినల్ మెడికల్ హెడ్ %ఆ% ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, "మునుపటి జనని యాత్రకు వచ్చిన అపార స్పందన దంపతులు సరైన మార్గదర్శకాన్ని ఎంత విలువగా తీసుకుంటారో చూపించింది. ఇంకా ఫెర్టిలిటీపై అవగాహన తక్కువగా ఉన్న ఈ ప్రాంతాల్లో సరైన సమాచారం, సానుభూతితో కూడిన సహాయాన్ని అందించడం మా ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం." అని అన్నారు. 2009లో స్థాపించిన ఓయాసిస్ ఫెర్టిలిటీ, భారతదేశవ్యాప్తంగా 34 కేంద్రాలతో అగ్రగామి రీప్రొడక్టివ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్. శాస్త్రీయ నైపుణ్యం, నైతిక వైద్యపద్ధతులు, అత్యున్నత %×ఒబీ% విజయశాతాలతో ప్రసిద్ధి చెందిన ఓయాసిస్, ఇన్నాళ్లుగా అనేక కుటుంబాలకు ఆరోగ్యకరమైన బిడ్డలను అందించిందని చెబుతోంది. పురుషులు, మహిళల కోసం ఐవీఎఫ్, ఐయూఐ , %×ఙూ×%, ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ వంటి విస్తృత సేవలను ఆధునిక ల్యాబ్ టెక్నాలజీ, వ్యక్తిగత సంరక్షణ, సంపూర్ణ వెల్‌నెస్ సహకారంతో అందిస్తోంది.

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, డిసెంబర్ 17:** రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని మండిపడ్డారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఒకటి, రెండు మించి సర్పంచ్ స్థానాలను గెలవ లేదన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు సింబల్ ఉంటే అధిక స్థానాలు కైవసం చేసుకునే వాళ్లమని చెప్పారు. గ్రామాలకు వచ్చే నిధులు ఎవ్వరు ఆపలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యేలా సరికి.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగారన్నారు. ఎమ్మెల్యేలు చెప్పే మాటలు అబద్ధమని పేర్కొన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లు గెలుపొందిన గ్రామాలకు నిధులు ఇవ్వకుండా ఆ ఊర్లోకి ఎమ్మెల్యేలు అడుగు పెట్టగలరా? అంటూ ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ సత్తా చాటాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గెలిచే అభ్యర్థులను బరిలో నిలబెట్టి కలిసికట్టుగా పని చేద్దామని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ జిల్లాకు రేవంత్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదంటూ పెదవి విరిచారు. మన జిల్లాకు అన్యాయం పెట్టిన పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్ అని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఈ ప్రాజెక్టును నిలిపివేశారంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు.

**మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కామెంట్స్..**

ఈ సన్మాన సభకు భారీ ఎత్తున కేడర్ రావడం బట్టి చూస్తే.. బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం రాబోతుందనడానికి ఇదే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ సభకు వచ్చిన క్యాడర్‌ను చూస్తే.. తన కడుపు నిండిపోయిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు మెంబర్లు, సర్పంచ్‌లకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓటమి పాలైన అభ్యర్థులు ఎవ్వరూ బాధపడ వద్దంటూ సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మీరే సర్పంచ్‌లుగా ఉంటారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎవ్వరు సంతోషంగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## కరీంనగర్ లో... అధికార ఎమ్మెల్యేలకు షాక్

**కరీంనగర్, డిసెంబర్ 17:**ఎమ్మెల్యేలు రాజకీయంగా యాక్టివ్‌గానే ఉన్నప్పటికీ రెండు విడతల్లో జరిగిన ఎన్నికల్లో వాళ్ల సొంత గ్రామాలలోనే ఓటమిని చవిచూశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు బలపరిన అభ్యర్థులు.. బీఆర్ఎస్, ఇతర పార్టీల అభ్యర్థుల చేతిలో ఓటమి పాలయ్యారు. దీంతో ఎమ్మెల్యేలు స్థానిక అభ్యర్థుల ఎంపికపై సరిగ్గా దృష్టి పెట్టలేదని.. ఇప్పటికైనా వైఫల్యం ఎక్కడ జరిగిందో తెలుసుకొని.. సరిదిద్దుకోవాల్సి అవసరం ఉందనే చర్చ జరుగుతుంది. ఇదే అంశంపై అటు అధిష్టానం కూడా సీరియస్ అయినట్లు తెలుస్తోంది.ఇక సొంత నియోజకవర్గంలోనే అభ్యర్థులను గెలిపించుకోలేకపోయిన వారి జాబితా చూసుకుంటే.. ఉమ్మడి పాలమూరు జిల్లా నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి.. తన పక్క ఊరు దన్వాడలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేక పోయింది. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిపై బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక దేవరకద్ర ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ సొంత ఊరు దమ్మాయిపూర్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. అక్కడ కూడా బీఆర్ఎస్ అభ్యర్థి 120 ఓట్లకు మెజార్టీతో కాంగ్రెస్‌పై గెలిచారు. అటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సొంత గ్రామం రంగారెడ్డిగూడలో సైతం కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారు.ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సైతం ఇదే రకమైన పరిస్థితి ఉంది. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి షాక్ ఇచ్చారు సొంతూరు ప్రజలు. ఎమ్మెల్యే సొంతూరు పచ్చునూరులో ఒక్క ఓటుతో తేడాతో కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ మద్దతుదారు సర్పంచ్‌గా గెలిచారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ సొంతూరులో తన సోదరుడు ఓడిపోయాడు. అక్కడ బీఆర్ఎస్ మద్దతు పలికిన అభ్యర్థి గెలిచారు. ఇక భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్వగ్రామం దుమ్ముగూడెం మండలం బండిరేవులో సైతం కాంగ్రెస్ ఓడిపోయింది. అక్కడ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలిచారు.ఇలా చాలా ప్రాంతాల్లో తమ సొంత గ్రామ ప్రజలు ఇచ్చిన తీర్పు చూసి ఎమ్మెల్యేలు షాక్ అవుతున్నారు. ఇక మూడవ విడతలో అయినా ఇలాంటి పరిస్థితులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యేలకు పీసీసీ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. మొత్తానికి అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమ సొంత గ్రామాల్లో సర్పంచ్ స్థానాలు ఓడిపోవడంతో ప్రజల విలక్షణ తీర్పు ఇచ్చారని చర్చ జరుగుతోంది

# లంచాలకు అడ్డగా మారిన సబ్ రిజిస్టర్ కార్యాలయాలు

**రంగారెడ్డి జిల్లాలో సబ్ రిజిస్ట్రార్లు**
**లంచాలు నిలయంగా మారిన**
**పట్టించుకోని అధికారులు ఇక్కట్లు పడుతున్న ప్రజలు**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 17 :** రంగారెడ్డి జిల్లాలో సబ్ రిజిస్ట్రార్లు లంచాలు విపరీతంగా తీసుకుంటున్నారని రియల్ ఎస్టేట్ వ్యాపారి నారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని సబ్ రిజిస్టార్ అధికారులు డాక్యుమెంట్ రైటర్స్ ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్యుమెంటేషన్ చేసినందుకు ఎంత ఇవ్వాలో తెలియని కస్టమర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రజలకు తెలియజేయునది, మీరు ప్లాట్లు ఇండ్లు కొనేటప్పుడు డాక్యుమెంట్ రైటర్స్ కు రూపాయలు 1000 కంటే ఎక్కువ ఇవ్వకండి, కొంతమంది డాక్యుమెంట్ రైటర్స్ ద్వారా సబ్ రిజిస్ట్రార్లు అక్రమ వసూళ్లు చేస్తున్నారు, ఒక్కొక్క డాక్యుమెంట్కు కనీసం 500 రూపాయల నుండి 5000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు, రోజుకు లక్షల రూపాయలు వసూలు చేస్తూ డిస్టిక్ రిజిస్ట్రార్లకు ఆ పైన అధికారులకు ప్రతినెల




లంచాలు ఇస్తూ ఉంటారు , ఏసీబీ వారికి పట్టించండి, లేదంటే నాకు ఫోన్ చేయండి, ఎందుకు లంచం ఇవ్వాలో నేను సబ్ రిజిస్టర్ గారిని అడుగుతాను, ఏసీబీ వారు రంగారెడ్డి జిల్లాలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ల ఆఫీసులను ఇండ్లను తనిఖీ చేయాలని నారగోని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేసారు. ఆడిటింగ్ లో ప్రతి సబ్ రిజిస్టర్ దొరుకుతారు కానీ ఆడిటింగ్ సరిగా చేయడం లేదు పై అధికారులు కూడా లంచాలు



తీసుకొని సబరి స్టార్లను ప్రోత్సహిస్తున్నారు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి ఎవరిని కలవడు ఎవరితో మాట్లాడడు ఫిర్యాదుల మీద స్పందించడు ఆయన ఉన్నారో లేదో ఎవరికి తెలియదు రిజిస్ట్రేషన్ శాఖలో లంచం లేనిది రిజిస్ట్రేషన్ కాదని అందరికీ తెలిసినదేనని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ (9849040195) తెలిపారు.

# షాద్ నగర్ లో ఘనంగా పెన్షనర్స్ డే

**ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్**
**రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 17 :** రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ నియోజకవర్గ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రామారావు, నందిగామ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ దేశంలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం సమాజ హితం కోసం పాటుపడతారని ఆయన అభినందించారు వారి జీవితమంతా ప్రభుత్వ సేవలకు వినియోగించి పదవి విరమణ పొందిన తర్వాత కూడా సామాజిక సేవా కార్యక్రమాలను తమ వంతు కృషిగా చేపట్టడం అభినందనీయమని కొనియాడారు ప్రభుత్వ రంగంలో పలు శాఖల్లో పని చేసిన ఉద్యోగులు వారు రిటైర్డ్ అయ్యాక ఒక సంఘం ద్వారా ఏర్పడి వారితోపాటు సమాజ హితం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అంటే తనకు ఎంతో అభిమానం అని వారు ఏ కార్యక్రమం చేసిన తనకు సంతోషం కలిగిస్తుందని ఈ




సందర్భంగా తెలిపారు ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కోసం వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, అదేవిధంగా పెన్షన్స్ తదితర విషయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎల్లప్పుడూ వారికి తగిన సమయంలోనే ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తారని గుర్తు చేశారు గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించిన విషయం తమకన్నా ప్రజల కన్నా ప్రభుత్వ ఉద్యోగాలు చేసి రిటర్మెంట్ అయినా మీకే ఎక్కువ తెలుసని వీరు విజ్ఞులని మీకు అన్ని విషయాలు తెలుసని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని విచ్చలవిడిగా దిగజార్చిన గత ప్రభుత్వ ఆనవాళ్ళ నుండి మెల్లగా బయటపడుతూ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అన్ని



సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు వస్తుందని గుర్తు చేశారు. దేశ సమాజ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు ప్రజాపాలన తదితర అంశాలలో రిటర్మెంట్ ఉద్యోగుల పాత్ర కూడా వారి వారి స్థాయిలో ఉంటుందని ప్రభుత్వానికి కూడా అంతర్గతంగా ఎంతో మేలు చేసిన వారు కూడా ఉంటారని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన లాంఛనంగా బిపి పరీక్ష చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సరాపు జగదీశ్వర్, స్థానిక అధ్యక్ష కార్యదర్శులు రామారావు నందిగామ సురేష్ కుమార్, కోశాధికారి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జనార్ధన్, కృష్ణయ్య, పాండు శ్యామల రమాదేవి గఫార్ నాగేష్, వంగూరి గంగిరెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## వెబ్ కాస్టింగ్ తో పోలింగ్ కేంద్రాల పరిశీలన....



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 17(స్కై న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ నిర్వహణను జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. బుధవారం ఉదయం ఐడిఓసి సమావేశపు మందిరంలో వెబ్ కాస్టింగ్ తో పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ అలంపూర్, ఇటిక్యాల, మానవపాడు, ఉండవల్లి, ఎర్రవల్లి మండలాల్లో పోలింగ్ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మూడో విడత ఎన్నికలు జరిగే ఐదు మండలాల్లో మొత్తం 75 గ్రామ పంచాయతీలలో ఏడు జీపీలు ఏకగ్రీవం కాగా మిగిలిన గ్రామ పంచాయతీలలో సర్పంచ్ తో పాటు 638 వార్డు సభ్యుల ఎన్నికకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో మొత్తం 638 మంది ప్రిసైడింగ్ అధికారులు, 792 మంది ఓపిఓ లు విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. ఆయా గ్రామ పంచాయతీలలో మొత్తం 1,00,372 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందులో 50,976 మంది మహిళలు, 49,393 మంది పురుషులు, ఇతరులు ముగ్గురు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఒక స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారి పోలింగ్ సజావుగా జరిగేందుకు పర్యవేక్షణ చేస్తారన్నారు. జోనల్, స్థానిక మండల స్థాయి అధికారులు, పోలీస్ యంత్రాంగం, ఇతర సిబ్బంది పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం, డిపిఓ శ్రీకాంత్, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కరువు...

**అపరిశుభ్రంగా మరుగుదొడ్లు సులబ్ కాంప్లెక్స్ లో కాసులు....**
**మరమ్మత్తులకు నోచుకోని మరుగుదొడ్లు ....**






**నాగర్ కర్నూల్ డిసెంబర్ 17( స్కై న్యూస్)** జిల్లా కేంద్రంలోని సాధారణ ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని పెంచిన కనీస సౌకర్యాలు కల్పించడంలో అటు పాలకులు ఇటు అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం వల్ల ప్రతినిత్యం ఆసుపత్రికి వచ్చే వేలాదిమంది మరుగుదొడ్లు లేక వారు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఆస్పత్రి ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండి రోగుల జీవితాలతో చెలగాటమాడుతూ ఆసుపత్రికి వచ్చే వారికి రోగం నయం కాకపోవడమే కాకుండా మరిన్ని జబ్బులు ముదిరే ప్రమాదం ఉంది. కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వాటికి సరి అయిన మరమ్మత్తులు లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వ ఆసుపత్రిలోని మరుగుదొడ్లను వినియోగించుకోవాలంటేనే రోగులు ఇష్టపడటం లేదు. పరిశుభ్రంగా ఉంచవలసిన మరుగుదొడ్లు డోర్లు లేకపోవడం ఉన్న పని చేయకపోవడం వల్ల మరుగుదొడ్ల ప్రాంగణమంతా దుర్వాసన వెదజల్లుతుంది కనీస అవసరాలు తీర్చుకొని కాళ్లు చేతులు శుభ్రం చేసుకునేందుకు కూడా నీటి వసతి సౌకర్యం లేకపోవడంతో మరుగుదొడ్లను వినియోగించుకోవడం లేదు . వందలాది మంది రోగులు ఆస్పత్రిలో చేరుతున్న వారికి కానీ వారి వెంట వచ్చే బంధువులకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అవసరాలు తీర్చుకునేందుకు ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న సులబ్ కాంప్లెక్స్ ను వినియోగించుకుంటున్నారు కాసులు ఇస్తేనే వాటిని వినియోగించుకోవాలని నిర్వాహకులు చెబుతున్నడంతో ఆసుపత్రికి వచ్చే పేద రోగులు వాటికి డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధుల నిధుల ద్వారా నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ లో కూడా డబ్బులు వసూలు చేయడంపై రోగులు మండిపడుతున్నారు ఆస్పత్రి పర్యవేక్షణ చేయవలసిన సూపరిడెంట్ తో పాటు ఇతర అధికారులు కూడా ఇవేవీ పట్టనట్లు నామమాత్రంగా దృష్టి సారించడంతో రోగుల కనీస అవసరాలు కూడా ప్రభుత్వాసుపత్రిలో తీరడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం

**చిన్న చింతకుంట డిసెంబర్ 17 (స్కై న్యూస్):** చిన్న చింతకుంట మండల పరిధిలోని లాలకోట గ్రామంలో బుధవారం శ్రీశ్రీ అయ్యప్ప సేవ సమితి లాలుకోట గోవర్ధన చారి గురుస్వామి ప్రియ శిష్యుడైన లాల్ కోట కెంగూరి అంజన్న యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం భోజన కార్యక్రమం తదనంతరం శబరిమల యాత్ర ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప



## నిరసన తెలియజేసిన పెన్షనర్ సంఘ సభ్యులు...



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 17(స్కై న్యూస్):**జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా గద్వాల అంబేద్కర్ చౌక్ దగ్గర జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ బాబు, ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం డి ఇక్బాల్ బాషా, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మోహన్ రావు, మరియు బసవరాజు రిటైర్డ్ ఎంఈఓ, సుభాన్ రిటైర్డ్ హెచ్ఎం మిగతా సభ్యులు కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ కి వినతి పత్రాన్ని ఇచ్చారు. 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగులకు ఎలాంటి బెనిఫిట్స్ ఇంతవరకు ఇవ్వలేదు. మెడికల్ రీయంబర్స్మెంట్ కు సంబంధించిన బిల్లులు కానీ హెల్త్ కార్డ్స్ కానీ ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయి. అలాగే డబ్బులు రాక 36 మంది అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకముందు మీకు అన్ని రకాల బెనిఫిట్స్ మా ప్రభుత్వం ఏర్పాటు కాగానే చేస్తామని తెలిపారు. రెండు సంవత్సరాలైనా ఇంతవరకు సమస్యలు పెండింగ్లోనే ఉన్నాయి. మంత్రులు గాని ముఖ్యమంత్రి గాని పెన్షనర్స్ విషయంలో అసలు మాట్లాడటం లేదు. ముఖ్యమంత్రి గారు మీరు పెన్షన్ భిక్ష అనుకుంటున్నారేమో రిక్షా కాదు మేము 35 ,40 సంవత్సరాలు సర్వీస్ చేసినందుకు మా హక్కుగా పెన్షన్ తీసుకుంటున్నాము. మరి ముఖ్యమంత్రి నాలుగున్నర లక్షలు మంత్రులకు మూడు లక్షల పైగా ఎమ్మెల్యేలకు రెండు లక్షల పైగా మీరు తీసుకుంటున్నారు మీకు రైలు ఫ్రీ గాలి మోటార్ ఫ్రీ సెల్ ఫోన్ బిల్లులు ఫ్రీ గానే పొందుతున్నారు మరి మాకు ఇవ్వడానికి నీకు ఏమి ఇబ్బంది ఉండదు ఆలోచించమని కోరుతూ మేము మా రికార్డ్ పెన్షనర్ల హక్కులు సాధించే వరకు అన్ని రకాల నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటాం. అబ్దుల్ బాబు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు శంకర, ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి ఎండి ఇక్బాల్ బాషా కార్యనిర్వహ, కార్యదర్శి మరియు మిగతా సభ్యులు నిరసన తెలిపారు.

## అధైర్యం వద్దు సమస్యలపై పనిచేయాలి

**కుట్ర దారులపై చర్యలు**
**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 17( స్కై న్యూస్)** ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమేనని ఓడిన పార్టీ అభ్యర్థులు అధైర్య పడకుండా గ్రామ సమస్యలపై పని చేయాలని వారికి ఎల్లవేళలా తన అండదండ ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన బ్యాగరి నాగేశ్వరి కుటుంబాన్ని ఆయన ఓదార్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ అభ్యర్థి ఓటమికి కృషిచేసిన పార్టీ ద్రోహులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామానికి చెందిన కొందరు నేతలు పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయకుండా ప్రతిపక్ష పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలవడం వల్లే తాను ఓటమి చెందినట్లు అభ్యర్థి ఆయన దృష్టికి తీసుకురావచ్చారు పార్టీకి ద్రోహం చేసే వారిని సహించేది లేదని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పార్టీ ద్రోహుల పై అధిష్టానానికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని అలాంటి నేతలు ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు. నిరుపేద దళిత మహిళా సర్పంచ్ గా నిలబడితే నలుగురు నాయకులు ఏకమై ఆమెను ఓడించడం సరికాదని పార్టీ నుండి పోటీ చేసి గెలిపించి ఉంటే బాగుండేది అన్నారు ఇలాంటి వారి నిర్ణయాలపై ప్రజలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారని తెలిపారు ఓటమి చెందిన బ్యాగరి నాగేశ్వరి చెన్నారాయుడు కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భవిష్యత్తులో వారికి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు

## విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి....



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 17( స్కై న్యూస్)** జిల్లాలో విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని వారి సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 75 సంవత్సరాలు నిండిన 12 మంది విశ్రాంత ఉద్యోగస్తులను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై జిల్లా శాఖ పనిచేస్తుందని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెన్షనర్లు ప్రభుత్వం అందించే పెన్షన్ తీసుకుంటూ ప్రశాంత జీవితం గడపడం జరుగుతుందని దీని వెనుక ధరమ్ స్వరూప్ నకార కృషి ఎంతో ఉందని వివరించారు సుప్రీంకోర్టు తీర్పు పెన్షన్ ఉద్యోగుల హక్కుగా పరిగణించినందున డిసెంబర్ 17న జాతీయ పెన్షన్ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. గతంలో విధి నిర్వహణలో అందించిన సేవలకు గాను పెన్షన్ అందించడం జరుగుతుందని దానిని రద్దు చేసే అధికారం ఏ ప్రభుత్వానికి లేదన్నారు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి జీవించడానికి ఇచ్చే జీవన భృతి అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు చంద్రశేఖర్ బుచ్చయ్య అబ్దుల్ రహమాన్ శాంతమ్మ పర్వతాలు రాజారాం సింగ్ విక్రముద్దీన్ బాలచంద్రయ్య బుచ్చమ్మ లీలావతి తదితరులను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మండల శాఖ అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి వాటిని చెన్నయ్య వెంకటశెట్టి సంజీవ గౌడ్ అబ్దుల్లా ఖాన్ జానకి రాములు పాండు శ్రీనివాసులు ప్రభాకర్ సుదర్శన్ గౌడ్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి వితరణ..



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 17(స్కై న్యూస్):**ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాలకు 108 కేజీల వెండితో వెండి కవచాలు తయారు చేయడానికి గాను వెండిని సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరు గ్రామానికి చెందిన మాచర్ల చంద్రిక కుటుంబ సభ్యులు 211 గ్రాముల వెండినీ దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావుకు అందజేశారు. దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం దాతలకు స్వామివారి శేష వస్త్రం స్వామి వారి చిత్రపటం ప్రసాదం బహూకరించారు.

వార్తాతరంగాలు గురువారం 18 డిసెంబర్ 2025

## కాంపెల్లి కనకేష్ పటేల్ ను కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు



పాల్వంచ డిసెంబర్ 17 (స్కై న్యూస్):పాల్వంచ మండలంలో రెండవ విడత డిసెంబర్ 14వ తేదీన జరిగిన పంచాయతీ ఎన్నికలలో పాల్వంచ మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్, వార్డు మెంబర్లు పసల దుర్గ, పసల భాస్కర్, అన్నం మంజుల బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికలలో వారి గెలుపుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారితో కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికలలో సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ముగ్గురు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి బిఆర్ఎస్ పార్టీ ఉనికిని చాటారని, భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలలో ఈ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఎక్కువ శాతం ఓట్లు వచ్చేలా కృషి చేయాలని, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు అందరూ గ్రామ అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేయాలని, గ్రామంలోని సమస్యలను ఏ పార్టీకి చెందిన వారు తెలియజేసిన వాటి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్ లు మాట్లాడుతూ తాము గెలవడానికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించిందని, పార్టీ సహాయ సహకారాల వల్లనే తాము సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ పదవులను కైవసం చేసుకున్నామని, తాము ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ తమ గ్రామ పంచాయతీలోని పలు సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరిస్తామని, తమ గెలుపుకు సహకరించిన మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ బాధ్యులు వనమా వెంకటేశ్వరరావు కి, వనమా రాఘవేంద్రరావుకి, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం ప్రభాకర్, వేముల ఐలయ్య, తోటలోహి సాయి, సత్యనారాయణపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

**9వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 17( స్కై న్యూస్) ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ల సహకారంతో వార్డు అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి సురేష్ అన్నారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు నేతల సహకారంతో అనేక నిధులను మంజూరు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. వార్డులో విద్యుత్ సమస్యతో పాటు మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని అదేవిధంగా రహదారులకు సిటీ రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అందించడంతో నాలుగు పనులను ఒకేరోజు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాలనీలో రోడ్డు పనులను ప్రారంభించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో వాడును అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ఎస్పీ....





నాగర్ కర్నూల్ డిసెంబర్ 17( స్కై న్యూస్) జిల్లాలో బుధవారం జరిగిన మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ లు వేరు వేరుగా సందర్శించి ఎన్నికలు జరుగుతున్న తీరును పరిశీలించారు ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు సలహాలు చేసి శాంతి భద్రతలతో పాటు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎన్నికల నిర్వహించేందుకు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ అచ్చంపేట బల్మూరు ఉప్పును తల లింగాల చారగొండ అమరాబాద్ పాదర మండలాలలో పర్యటించగా జిల్లా కలెక్టర్ బల్మూరు మండల పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ సరళి ని ఓటర్ల హాజరు శాతాన్ని తెలుసుకొని అవకతవకలకు పాల్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు

## ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్



రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 17:- ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ తెలిపారు.

# సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకునికి తప్పని ఓటమి....

**కుటుంబపాలనకు తెరదించిన నిర్మల బాలస్వామి**

**524 ఓట్ల మెజార్టీతో ఘన విజయం చేకూర్చిన నసురుల్లాబాద్ గ్రామస్తులు**





జడ్చర్ల, డిసెంబర్ 17 (స్కై న్యూస్) మూడవ విడతలో జరిగిన పంచాయితీ ఎన్నికలలో జడ్చర్ల మండలం లోని నసుల్లాబాద్ లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేసిన నిర్మల బాలస్వామి ఆ గ్రామంలో గత నలభై ఏళ్లుగా కొనసాగుతున్న ఒకే కుటుంబ పాలనకు అంతం చేసి ఒక కొత్త చరిత్రను సృష్టించారు. రాష్ట్ర సర్పంచుల సంఘంలో ఇప్పటి వరకూ కీలకపాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ నాయకునికి చుక్కలు చూపించి ఓటమిని చవి చూసేలా చేసారు.జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్ గ్రామం జడ్చర్ల పట్టణానికి చేరువలోనే ఉంటుంది. సుమారు రెండున్నర వేలు జనాభా కలిగిన ఈ గ్రామంలో దాదాపు 50 ఏళ్ల కాలంగా ఒకే కుటుంబానికి చెందిన వారు సర్పంచులుగా కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా గ్రామంలో ఇదే సంప్రదాయం కొనసాగింది. జడ్చర్లలో బీఆర్ఎస్ ముఖ్యనేతల్లో ఒకరుగా కొనసాగుతున్న ప్రవీణ్ చందర్ ఈ కుటుంబానికి చెందిన వారు కాగా ఆయన కూడా గత ఐదేళ్లుగా గ్రామ సర్పంచ్ గా కొనసాగారు. గతంలో ఆయన తాత, తండ్రి, తల్లి, ఇతర కుటుంబ సభ్యులు కూడా సర్పంచులుగా కొనసాగిన వారిలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రవీణ్ చందర్ రాష్ట్ర సర్పంచుల సంఘంలో కూడా కీలక భూమికను పోషించారు. తొలుత సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ప్రవీణ్ చందర్ ఆ తర్వాత ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయితే ఒకే కుటుంబ పాలనలో కొనసాగినా నస్రుల్లాబాద్ గ్రామం చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించలేకపోయింది. ఎక్కువగా బీసీ వర్గాలున్న ఆ గ్రామంలో ఏ వర్గానికి చెందిన కమ్యూనిటీ హాల్ ను కూడా ఇప్పటి వరకూ నిర్మించలేదు. పైగా ప్రవీణ్ చందర్ సర్పంచుగా కొనసాగిన సమయంలో ఆయనపై కొన్ని ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ పరిస్థితుల్లోనే ముదిరాజు సామాజిక వర్గానికి చెందిన బాలస్వామి ఆయనకు గ్రామంలో పోటీగా నిలబడ్డారు. భవన నిర్మాణ మేస్త్రీగా పని చేసే బాలస్వామి ఆర్థికంగా బలంగా లేకపోయినా ప్రవీణ్ చందర్ కు ధీటుగా నిలబడి గతంలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో ఆయనతో నేరుగా తలపడ్డారు. అయితే ఆ ఎన్నికల్లో బాలస్వామి కేవలం 74 ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయినప్పటికీ పట్టువిడవకుండా గ్రామంలో ప్రవీణ్ వర్గానికి పోటీగా పని చేస్తూనే వచ్చారు. జడ్చర్ల ఎమ్మెల్యేగా జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజయం సాధించిన తర్వాత బాలస్వామి పరిస్థితిని గమనించిన అనిరుధ్ రెడ్డి బాలస్వామిని అన్నివిధాలుగా ప్రోత్సహించారు. గ్రామాభివృద్ధి కోసం ఆయన అడిగిన విధంగా సబ్ స్టేషన్ తో సహా రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను మంజూరు చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే వచ్చిన పంచాయితీ ఎన్నికలలో నస్రుల్లాబాద్ బీసీ మహిళకు రిజర్వ్ కాగా కాంగ్రెస్ అభ్యర్థిగా బాలస్వామి భార్య నిర్మల పోటీలోకి దిగగా, ప్రవీణ్ చందర్ తన భార్య హేమలతను బరిలోకి దింపారు. జడ్చర్లలో కాంగ్రెస్ ఏ గ్రామంలో గెలిచినా నస్రుల్లాబాద్ లో మాత్రం గెలవలేదనే పరిస్థితులు మొదట్లో కనిపించినా ఆ తర్వాత జరిగిన కొన్ని పరిణామాలతో పాటుగా భారీగా సాగిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రచారంతో ఈ పరిస్థితులు మారిపోయాయి. కుటుంబ పాలనలో గ్రామం ఏమాత్రం అభివృద్ధి చెందని విషయాన్ని అనిరుధ్ రెడ్డి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటుగా గ్రామాభివృద్ధి కోసం అవసరమైన అన్ని పనులూ చేస్తామని హామీ ఇవ్వడంతో నస్రుల్లాబాద్ గ్రామస్తులలో ఆలోచన రగిలింది. దీంతో గ్రామంలో జరిగిన ఎన్నికల్లో అనూహ్యంగా 524 ఓట్ల మెజార్టీతో నిర్మల బాలస్వామి సర్పంచుగా విజయం సాధించి కుటుంబపాలనకు తెరదించారు. కాగా నిర్మల బాలస్వామి ఘన విజయం సాధించడం పట్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. తన విజయానికి వెన్నంటి నిలిచిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సర్పంచ్ నిర్మల, బాలస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు

**కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 17:- రంగారెడ్డి జిల్లాలోని ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన ముఖ్య బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఎంపీటీసీ కావలి శ్రీశైలం తదితరులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఎలికట్ట కాంగ్రెస్ నాయకులు బుద్ధ నర్సింహ, గున్న శర్వలింగం, రాజు హాజరు కాగా వార్డ్ మెంబర్ పిట్టల కమలమ్మ బోనయ్య, గోనెల రాము, గుల్లే ప్రమీల, భవాని మాత టెంపుల్ మాజీ చైర్మన్ గుల్లే కృష్ణయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో కలవడం జరిగింది సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్య పడుతుందని ఆయన అన్నారు ఎవరెన్ని వేషాలు వేసిన జిమ్మిక్కులు చేసిన గజకర్ణ గోకర్ణ టక్కు టమాటా విద్యలు ప్రదర్శించిన కాంగ్రెస్ పార్టీ పట్టించుకోదని ప్రతిపక్షాలు చేసే కుట్రలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఎత్తుగడలు వేస్తూనే ఉంటుందని అన్నార పార్టీలో చేరిన టిఆర్ఎస్, బిజెపి నాయకులకు ఆయన స్వాగతం పలుకుతూ వారికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీకి వెళ్లిన కొంతమంది రాజకీయంతో కాంగ్రెస్ పార్టీ ఎత్తుకుపోయిత్తు వేసి కాపాటి చెందిన నాయకులను కాంగ్రెస్ పార్టీపై కలుపుకుని మరోసారి రాజకీయ అధిపత్యాన్ని చాటుకోవడంతో ఎమ్మెల్యే శంకర్ స్థానిక కాంగ్రెస్ నాయకులపై ప్రశంసలు కురిపించారు రాజకీయ స్వార్థం కోసం వెళ్లిపోయేవారిని పట్టించుకోవద్దని ఎవరైతే మనతో కలిసి వస్తారో వారికి నిజాయితీగా పార్టీ అందరం ఎక్కిస్తుందని అన్నారు భవాని మాత ఆలయ మాజీ కమిటీ చైర్మన్ గుల్ల కృష్ణయ్య అదే విధంగా పిట్టల కమలమ్మ బోనయ్య సొంత గూటికి చేరుకోవడం బిజెపి నుండి గోనెల రాము పార్టీలోకి రావడం హర్షించదగ్గ పరిణామం అని మాజీ ఎంపిటిసి శ్రీశైలం ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ సీనియర్ నేత శివశంకర్ గౌడ్, అంచే రాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్



సర్వింగారావు, ఎన్నికల అధికారులు రామలింగేశ్వర్, రాఘవ, శ్రీనివాస్ జోషి, శివప్రసాద్, అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల, డిసెంబర్ 17(స్కై న్యూస్):గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం సంతోష్ తెలిపారు. బుధవారం మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మానవపాడు మండల కేంద్రంతోపాటు జల్లాపురం, బోరవెల్లి ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళిని పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వేయడానికి వచ్చేవారిని తప్పించి మిగతా వారిని పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఉండేలా చూడాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఆయా పోలింగ్ స్టేషన్ల వారీగా ఉన్న ఓట్ల వివరాలను అడిగి, ఓటర్ల జాబితా ను పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చిన వారి వివరాలను ఓటరు జాబితాలో చూసి ఎన్నికల సంఘం నిర్దేశించిన ఏదైనా గుర్తింపు కార్డు పరిశీలించి ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. బ్యాలెట్ పేపర్లపై పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను పరిశీలించారు. ఓటర్లకు బ్యాలెట్ పేపర్లు ఇవ్వగా బ్యాలెట్ బాక్స్ లో వేసేంత వరకు పోలింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియను గమనించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం గేటు లోపల క్యూలో వేచి ఉన్న వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే వికలాంగులు, నడవలేని వృద్ధులకు వీల్ చైర్ ఏర్పాటు చేయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు ఓటర్లతో మాట్లాడి వారికి కల్పించిన సౌకర్యాలపై మాట్లాడారు. అనంతరం కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంలో అదనపు కలెక్టర్

# పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే డబ్బులు వెంటనే విడుదలచేయాలి

**ఆసుపత్రులలో ఆశాలకు విశ్రాంతి నిలయం కావాలి**



జోగులాంబ గద్వాల, డిసెంబర్ 17 (స్కై న్యూస్):ఆశా వర్కర్లకు పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆశాలకు ప్రత్యేక విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని %ఆవిగా% కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ %ఆవిగా% సంధ్య కిరణ్మయి గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం లెప్రసి సర్వే కార్యక్రమం చేపట్టిందని అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా జిల్లాలోని ఆశా కార్యకర్తల చేత 15రోజులపాటు సర్వే చేయించారని తెలిపారు.సర్వే చేసినందుకుగాను ప్రభుత్వం రోజుకు ఒక ఆశా కార్యకర్తకు 70 రూపాయలు చొప్పున చెల్లిస్తామని చెప్పిందని అన్నారు. కానీ సర్వే పూర్తయి సంవత్సరం గడిచినప్పటికీ ఇప్పటివరకు డబ్బులు విడుదల చేయలేదని అన్నారు.ఈ విధంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని 608 మంది ఆశా కార్యకర్తలకు ఒక్కొక్కరికి రోజుకు 70 రూపాయలు చొప్పున 15 రోజులకు గాను 1050 రూపాయలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు.అసలే ఫిక్స్ డ్ వేతనాలు లేక అదనపు పని భారాలతో ఇబ్బంది పడుతున్న ఆశా కార్యకర్తలను, ప్రభుత్వం పని చేయించుకుని పారితోషకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని అన్నారు. కావున తక్షణమే ఆశా కార్యకర్తలకు పెండింగ్లో ఉన్న లెప్రసి సర్వే నగదును వెంటనే వారికి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలను డెలివరీ కేసులు తీసుకొచ్చిన సందర్భంగా ఆశా కార్యకర్తలకు ప్రత్యేకంగా విశ్రాంతి గదులు కేటాయించలేదని తెలిపారు.విశ్రాంతి గదులు లేకపోవడం కొన్ని సందర్భాలలో డెలివరీ కోసం వచ్చిన ఆశా కార్యకర్తలు రెండు నుండి మూడు రోజుల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉండవలసి వస్తుందని, ఆ సందర్భంగా ఆశా కార్యకర్తలు వసతి కోసం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశాలకు ప్రత్యేక విశ్రాంతి గదిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాలంటరీ అండ్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ (సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు కాంతమ్మ,పద్మ పాల్గొన్నారు.

# చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయం లో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, డిసెంబర్ 17 :–** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో అయ్యప్ప స్వాములకు 26 వ రోజు రోమియో రమేష్, ఆయన కుమారుడు పవన్ కళ్యాణ్ స్వామి పెళ్లి రోజు సంధర్భంగా అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం నిర్వహించడ%శీ% జరిగింది ఈ సందర్భంగా అన్న ప్రసాద ధాత శ్రీమతి మంచిర్యాల సంతోషి రమేష్ వారి కుమారుడు శ్రీమతి నేహా పవన్ కళ్యాణ్ తో పాటు వారి కుటుంబ సభ్యులు కలిసి అయ్యప్ప స్వామి కి పూజా కార్యక్రమం ముగించుకొని స్వాములకు బిక్ష ప్రారంబించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వన్నాడ ప్రకాష్ గౌడ్ స్వామి, గునెల్లి రమేష్ స్వామి,కొట్ర రాజు, పినపాక ప్రభాకర్, శ్రీశైలం గౌడ్, సికేర రమేష్ స్వామి, బాల్ రెడ్డి స్వామి,పూల బాబు స్వామి, మల్చలం మురళీ స్వామి, మాచారం రవీంధర్ గౌడ్, పోల్లె రాజేశ్వర స్వామి, ప్యాటా విశ్వేష్ స్వామి, యాదగిరి గౌడ్ స్వామి, శ్రీశైలం స్వామి, అభిలాష్ గౌడ్ స్వామి, పోతుల రోహిత్, ఉదయ్ స్వామి, ధీపక్ స్వామి, వినోద్ స్వామి, కెకె స్వామి, హరి స్వామి, పూల శ్రీను స్వామి, హరి బాబు స్వామి, అక్షిత్ స్వామి,సింగపాగ లక్ష్మయ్య, అరుణ్ కుమార్ స్వామి, సాయి కుమార్ స్వామి, అనిల్ కుమార్ స్వామి, శరత్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఓవైసీతో దోస్తీ మంచిది కాదు



**హైదరాబాద్, డిసెంబర్ 17:**ఆస్ట్రేలియా సిడ్నీలోని ఉగ్రవాద కాల్పుల ఘటనకు హైదరాబాద్ కనెక్షన్ ఉండటం కలకలం రేపడమే రాజకీయంగానూ అలజడి రగిలిస్తోంది. ఈ ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ మాజీ నేత టి.రాజాసింగ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి హెచ్చరికలు చేశారు. ఉగ్రవాదం విషయంలో కఠినంగా వ్యవహరించకుండా బుజ్జగింపు రాజకీయాలు చేసుకుంటూ వెళితే ఇక్కడ కూడా భారీ మురీల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు. సిడ్నీలోని బాండి బీచ్ వద్ద హనుక్కా వేడుకల సమయంలో జరిగిన కాల్పుల ఘటనను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ టోలీచౌకీకి చెందిన వ్యక్తి సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ కలిసి ఆస్ట్రేలియాలో ఉగ్రదాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీయగా, దీనిపై రాజాసింగ్ ఘాటుగా స్పందించారు. “ప్రపంచంలో ఎక్కడ ఉగ్రదాడి జరిగినా దాని వెనుక మూలాలు హైదరాబాద్‌తోనే ముడిపడుతున్నాయి. ముఖ్యంగా ఓల్డ్ సిటీ ఉగ్రవాదులకు అడ్డాగా మారింది” అంటూ రాజాసింగ్ నేరుగా ఆరోపణలు చేశారు. “దేశంలో ఎక్కడ అలజడి రేగినా దానికి మూలాలు హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో కనిపిస్తాయి. టోలీచౌకీలో ఒకప్పుడు నివసించిన వ్యక్తి ఇప్పుడు విదేశాల్లో ఉగ్రదాడి చేశారు. టోలీచౌకి ఓవైసీ పార్లమెంట్ స్థానం” అంటూ రాజాసింగ్ కామెంట్ చేశారుఆస్ట్రేలియాలో జరిగిన ఉగ్రదాడిని తేలకగా తీసుకోవద్దని రాజాసింగ్ సీఎం రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు. టోలీచౌకి వ్యక్తికి సంబంధం ఉన్నందున అతని బంధువులను విచారణ చేయాలని సూచించారు.’ఓటుబ్యాంక్, బుజ్జగింపు రాజకీయాలు చేస్తే తెలంగాణ భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని’ హెచ్చరించారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్లు తెరవాలని ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇంటెలిజెన్స్ నిఘాను బలపరచాలని సూచించారు. “ఓవైసీతో దోస్తీ ఇవాళ కాకపోతే రేపైనా చేటు చేస్తుంది. దానిని వదిలేయండి. టెర్రరిస్టులతో ఓవైసీకి ఉన్న లింక్ ఇవాళ కాకపోయినా రేపైనా బయటపడుతుంద”ని సీఎం రేవంత్ రెడ్డికి సూచన చేశారు.

# జాతీయ పెన్షనర్స్ డే...




**మహబూబ్ నగర్, డిసెంబర్ 17(స్కైన్యూస్):**స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ మహబూబ్నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్ దినోత్సవం, డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ 80 సంవత్సరాలు. పూర్తి చేసుకున్న సీనియర్ పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం జిల్లా అధ్యక్షులు వ్యాసుల పరమేశ్వర్ అధ్యక్షతన జరగింది.ఈ కార్యక్రమంకు విశిష్ట అతిథులుగా గౌ. %దీ%. శ్రీనివాసు డిప్యూటీ డైరెక్టర్( ట్రెజరీ) మహబూబ్నగర్ గ హాజరై డైరీ ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున సీనియర్ సిటిజన్ భవన్ ఇండస్ట్రియల్ ఏరియా మెట్టుగడ్డ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం 80 సం. పూర్తి చేసుకున్న సీనియర్ పెన్షనర్లకు శాలువా, పూలమాలలతో ఎస్జీపిఏటి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించబడినది. మొదటగా పెన్షనర్ల పితామహుడు నకారా చిత్రపటానికి ముఖ్య అతిథులచే పూలమాల అలంకరణ గావించి నివాళులు అర్పించడం జరిగింది. విశిష్ట అతితులైన ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ బి శ్రీనివాస్ , %ఋూ% ఈశ్వరయ్య గార్లు హాజరై తమ తమ సందేశంలో తమ కార్యాలయంలో పెన్షనర్ సమస్యలు ఏవి ఉన్న సత్వరమే వాటిని పరిష్కరిస్తామని సభ ముందు హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కెసి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి వెంకటస్వామి, జిల్లా ఆర్థిక కార్యదర్శి %ఖ%.అంజిలయ్య, %ూా౦సశ్రీ%. కార్యదర్శి %ఖ%. సురేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు %జ%. వీణాదేవి గార్లు తమ తమ సందేశం లో “ పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 24 న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పెన్షనర్స్ డే కార్యక్రమంలో గౌరవ పెన్షనర్లు దాదాపుగా 110 మంది హాజరై విజయవంతం చేయడం జరిగింది వీరందరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. “కృతజ్ఞతలతో “ విశ్వసనీయ జిల్లా శాఖ అధ్యక్షులు వ్యాసుల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి, పి వెంకటస్వామి.

# సంచార ముస్లిం రంగారెడ్డి యూత్ ప్రెసిడెంట్ గా రఫిక్ ఎన్నిక



**రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 17(స్కైన్యూస్):**తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేర్ అలీ,ఎన్నికల అధికారి హమీద్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా లో జిల్లా అధ్యక్షులు యూసుఫ్ సమక్షంలో జిల్లాయువజన విభాగం జిల్లా అధ్యక్షుడి రఫిక్ ను నియమించడం జరిగింది ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యూసుఫ్ మాట్లాడుతూ... యువత మేల్కొన్నప్పుడే సమాజం జాగృతం అవుతుంది, సంచార ముస్లిం యువత ముందుకు వచ్చి తమ జాతి అభివృద్ధికి కృషి చెయ్యాలని యువత తల్చుకుంటే ఏదైనా సాధ్యం అవుతుందని అన్ని రంగాల్లో మన హక్కులు ఇతరులు కొల్లాగోడుతున్నారని బీసీ ముస్లిం లకు నేటికీ రిజర్వేషన్ ఫలాలు అందలేదని అందుకు కారణం మన నిర్లక్ష్యం వల్లే జరుగుతుంది అని ఇకపైన మన హక్కుల కోసం అవసరం అయితే న్యాయస్థానాల ఆశ్రయించాలని బీసీ ఈ లకు రిజర్వేషన్ ల సాధన కోసం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు అన్ని జిల్లా కమిటీ లు సాధన కోసం సిద్ధం గా ఉండాలని పిలుపునిచ్చారు యువజన విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన రఫిక్ మాట్లాడుతూ నాకు లభించిన అవకాశాన్ని సంచార ముస్లింల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని యువతను జాగృత పరిచడానికి సంచార ముస్లిం ల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారుఈ కార్యక్రమం లో సంఘ స్థాపకులు ఎండీ షబ్బీర్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ ఖాసీం పాషా గారు, రాష్ట్ర కోశాధికారి ఎండీ షాదుల్ల గారు పొలిటికల్ స్టేట్ ప్రెసిడెంట్ షైక్ హమీద్ గారు కరీంనగర్ జిల్లా కోశాధికారి ఎండీ మాలాంగ్ గారు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అయ్యుబ్ గారు రంగారెడ్డి జిల్లా నూతన యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గా రఫిక్ యూత్ సెక్రటరీ హైదర్ యూత్ జాయింట్ సెక్రటరీ అన్వార్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రఫిక్ ప్రచార కార్యదర్శి సమాద్ సలహాదారులు భూరాన్, యాకుబ్ పాషా సభ్యులు మైబెలి అన్వార్, మహబూబ్, ఇస్మాయిల్, అయూబ్, ఖాదర్,ఇల్యాస్ అహ్మద్,యాకుబ్, పాషా, హాసన్,రఫీ తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయి...

## శరణు ఘోషతో మారుమోగిన అయ్యప్ప స్వామి ఆలయం





**నాగర్ కర్నూల్ డిసెంబర్ 17( స్కై న్యూస్)** ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మంచి క్రమశిక్షణతో పాటు ప్రజల ఐక్యతను మరింత పెంపొందుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు లోపల అయ్యప్ప స్వామి దేవాలయంలో అంగరంగ వైభవోపేతంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో భక్తులు అయ్యప్ప స్వామిగా శరణు ఘోషతో భజనలు నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరుకాగా గురుస్వామి సమక్షంలో మేల తాళాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరిలో మానవత్వాన్ని పెంపొందించే విధంగా అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు అందించాలని కోరారు. ఎంతో కఠోరమైన నియమాలతో పూజలు నిర్వహించుకొని అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ప్రార్థించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సభ్యులతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

# ధనుర్మాస పూజలతో విష్ణుమూర్తి కటాక్షం

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 17( స్కై న్యూస్)** ఆలయాలలో నిర్వహించే ధనుర్మాస ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విష్ణుమూర్తి కరుణాకటాక్షాలు లభిస్తాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు బుధవారం క్యాంపు కార్యాలయంలో గోవింద క్షేత్ర ధనుర్మాస కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో ధనుర్మాసంలో విశేషంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అశేషంగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ తగు జాగ్రత్తలు ఏర్పాట్లను పూర్తి చేయాలని కోరారు వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనం ఏకాదశి ఆంగ్ల సంవత్సరం పౌర్ణమి వేడుకలు ప్రసాద ఉత్సవం గోదాదేవి కల్యాణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవం గ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ తీగల సునేంద్ర కుమార్ వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు కమిటీ సభ్యులు కందూరు బాలరాజ్ చిగుళ్లపల్లి రమణ కుమార్ పెద్దపులి సుదీర్ బాలకృష్ణ దశరథం ప్రసాద్ తోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు

# అయ్యప్ప దీక్ష యువతను మంచి మార్గంలో నడిపిస్తుంది

## : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్ డిసెంబర్ 17(స్కైన్యూస్)** నగరంలోని పాత పాలమూరు శివశక్తి నగర్‌లో అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో శ్రద్ధాభక్తులతో ఘనంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గముందుగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు, ఆరాధనలు నిర్వహించి స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి దీక్ష అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని, అది మనిషి జీవితాన్ని శుద్ధి చేసే గొప్ప ఆధ్యాత్మిక మార్గమని తెలిపారు. మండల కాలం పాటు అత్యంత నిష్ఠ, నియమాలతో కొనసాగించే ఈ దీక్షలో భక్తులు శారీరక శుద్ధితో పాటు మానసిక స్థైర్యం, ఆత్మనిగ్రహం, సహనం, సేవాభావం వంటి మహత్తర గుణాలను అలవరుచుకుంటారని అన్నారు. అయ్యప్ప స్వామి బోధనలు కుల, మత, వర్గ భేదాలను దాటి సమానత్వం, ఐక్యత, సోదరభావాన్ని చాటుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. “స్వామియే శరణం అయ్యప్ప” అనే నినాదం ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. దీక్షా కాలంలో భక్తులు పాటించే నియమాలు, స్వచ్ఛత, సత్యం, సద్బుద్ధి, నియమశీలత , సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతను మంచి మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, సమాజంలో శాంతి, సద్భావన, ధార్మిక చైతన్యాన్ని మరింత బలపరుస్తాయని ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గురుస్వామి పి.ఎస్.రావు స్వామి, నాయకులు ఎల్లంగారి భరత్ కుమార్, ముఖ్రం, , ఎల్లంగారి భరత్, ముక్రం, కుర్వ నరేష్, కుమార్, షకీల్, రాములు గురు స్వామి, బాలకిష్టయ్య గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అసమాన సేవాతత్పరుడు జనరల్ తిమ్మప్ప

జనరల్ కోదండర సుబ్బయ్య తిమ్మయ్య భారత సైన్యంలో ఒక విశిష్ట సైనికుడు. ఆయన 1957 నుండి 1961 వరకు భారత చైనా దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో భారత సైన్యంలో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా కీలకమైన సేవలను అందించారు. రెండవ ప్రపంచ యుద్ధం పదాతి దళానికి నాయకత్వం వహించిన ఏకైక భారతీయుడు. ఆయన భారత సైన్యం అందించిన విశిష్ట అధికారిగా గుర్తింపు పొందారు. కొరియా యుద్ధం తరువాత, యుద్ధ ఖైదీలను వారి వారి దేశాలకు తిరిగి పంపే పనిలో ఐక్యరాజ్య సమితి విభాగానికి నాయకత్వం వహించారు. ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత 1964 జులై నుండి డిసెంబరు 1965 వరకు సైప్రస్ దేశంలో ఐక్యరాజ్య సమితి శాంతి సంరక్షక దళానికి కమాండర్‌గా నియమించబడ్డారు. సైప్రస్ లో 17 డిసెంబరు 1965లో మరణించారు. ఆయన కర్ణాటక రాష్ట్రం కొడగు జిల్లా (పూర్వపు పేరు కూర్గ్) మడికెరి గ్రామంలో 1906, మార్చి 30వ తేదీన తిమ్మయ్య సీతమ్మ దంపతులకు జన్మించారు. తల్లి సీతమ్మ విద్యావంతురాలు, సంఘ సేవకురాలు. ఆమెకు బ్రిటిష్ ప్రభుత్వం కైసర్ - ఎ-హింద్ బిరుదును ప్రదానం చేసింది. ఆయన అన్న పొన్నప్ప, తాను, తమ తమ్ముడు సోమయ్య ముగ్గురూ భారత సైన్యం లో అధికారులుగా పనిచేశారు. మెరుగైన విద్య అభ్యసించాలనే ఉద్దేశంతో తన 8వ యేటనే తమిళ నాడు రాష్ట్రం కూనూరులోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో చేరారు. ఆ తర్వాత బెంగళూరు లోని బిషప్ కాటన్ బాయ్స్ స్కూలులో చదివారు. ప్రాథమిక విద్య ముగిసి న తరువాత డెహ్రాడూన్ లోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాయల్ ఇండియన్ మిలటరీ కాలేజీలో చేరారు. అక్కడి నుండి పట్టా పొందిన తరువాత ఆయన ఇంగ్లాండు లోని రాయల్ మిలటరీ కాలేజీ తర్వాత శిక్షణ కోసం ఎంపిక చేయ బడ్డారు. మిలటరీ శిక్షణ తరువాత 1926 ఫిబ్రవరి 4న ఆయనను బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమించారు. ఆ బ్యాచ్‌లో నియామిపు బడిన వారిలో ఆయన తరువాత చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా పనిచేసిన ప్రాణ్ నాథ్ థాపర్ ఉన్నారు. తిమ్మయ్య 19వ హైదరాబాద్ రెజిమెంట్‌కు చెందిన 4వ బెటాలియన్‌లో 1927 మే 28 న నియమించ బడ్డారు. 1928 మే 4 న ఇతడు లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందారు. 1930లో రెజిమెంటల్ సహాయాధికారిగా నియమించిన తరువాత తన నైపుణ్యంతో నార్త్ వెస్ట్ ఫ్రంటియర్ (నేటి పాకిస్తాన్) లోని పఠాన్ ఆదివాసీ తిరుగుబాటు దారులను అణచగలిగారు. 1935 ఫిబ్రవరి 4న ఇతడు కెప్టెన్‌గా పదోన్నతి పొందారు. 1936 ఏప్రిల్‌లో ఇతడు మద్రాసులోని యూనివర్సిటీ ట్రైనింగ్ కార్ప్స్‌కు సహాయాధికారిగా బదిలీ కాబడ్డారు.




తరువాత ఆయనను సింగపూర్ బెటాలియన్‌కు బదిలీ చేశారు. 1941లో ఆయనను ఆగ్రాలోని హైదరాబాద్ రెజిమెంటల్ సెంటర్‌లో సెకండ్ - ఇన్ - కామాండ్‌గా నియమించారు. తరువాత ఇతనిని క్వెట్టాలోని స్టాఫ్ కాలేజీలో శిక్షణ కోసం పంపారు. అక్కడ ఆయన, ఆయన భార్య 1935 క్వెట్టా భూకంప బాధితులకు ఎనలేని సేవలను అందించారు. 1943లో ఆయనను మేజర్ పదవి లభించింది. ఇతడు 25వ పదాతి దళానికి గ్రేడ్2 స్టాఫ్ ఆఫీసర్‌గా నియమితుడైనారు. సైన్యంలో ఆ పదవిని వరించిన తొలి భారతీ యుడు తిమ్మయ్య. పదాతి దళం అడవులలో యుద్ధ శిక్షణను పొంది రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ సేనలను బర్మాలో ఎదుర్కొంది. 1944లో ఆయన లెఫ్టినెంట్ కల్నల్‌గా పదోన్నతి పొంది బర్మాలో 8వ, 19వ హైదరాబాద్ రెజిమెంట్ లకు కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. 1945లో ఇతడు బ్రిగేడియర్ ర్యాంకుకు ఎదిగారు. యుద్ధంలో ఆయన సేవలకు గుర్తింపుగా డిస్టింగ్విష్డ్ సర్వీస్ ఆర్డర్(%ఆ.వా.%)ను ప్రకటించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయనను స్వదేశానికి వెనుకకు రప్పించారు. 1947లో భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత పాకిస్తాన్ విభజన సందర్భంగా భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఆయుధాలు, పనిముట్లు, సైన్యం పంపకాల కమిటీలో ఆయనను సభ్యుడిగా నియమించారు. దాని తరువాత సెప్టెంబర్ 1947లో మేజర్ జనరల్‌గా పదోన్నతి కల్పించి 4వ పదాతి దళానికి కమాండ్‌గా నియమించారు. 1948లో కాశ్మీర్‌లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో ఇతడు క్రియాశీలక పాత్రను నిర్వహించారు. 19వ పదాతి దళానికి కమాండర్‌గా వ్యవహరిస్తూ కాశ్మీర్ లోయ నుండి పాకిస్తాన్ సేనను తరిమికొట్టారు. షేక్ అబ్దుల్లా, బక్షి గులాం మొహమ్మద్, జవహర్‌లాల్ నెహ్రూలతో సత్సంబంధాలను ఏర్పరచుకున్నారు.డెహ్రాడూన్ లోని ప్రతిష్టాత్మక ఇండియన్ మిలటరీ అకాడమీకి కమాండెంట్‌గా వ్యవహరించారు. ఆయనకు గల అపార అనుభ వాన్ని పరిగణనలో తీసుకుని ఐకరాజ్య సమితి... తటస్థ దేశాల రిపాట్రియేషన్ కమీషన్‌కు ముఖ్యునిగా నియమించి కొరియాకు పంపించింది. ఇది చాలా సున్నితమైన, అసాధారణమైన పని కావడంతో చాకచక్యంతో నెరవేర్చ గలిగారు. ఆయన స్వదేశానికి తిరిగి వచ్చి లెఫ్టినెంట్ జనరల్ హోదాలో జనరల్ ఆఫీసర్ కమాండింగ్, సదరన్ కమాండ్‌గా 1953లో నియమితుడైనారు. 1954లో ఇతనికి భారత ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించింది. ఆయన 1957, మే 7న 6వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలను చేపట్టారు. 1959లో అప్పటి కేంద్ర రక్షణ మంత్రి వి. కె. కృష్ణ మేనన్ తో ఏర్పడిన విభేదాల కారణంగా పదవికి రాజీనామా చేశారు. కానీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఆయన రాజీనామాను తిరస్కరించడంతో పదవిలో కొనసాగారు. 35 ఏళ్ల మిలటరీ సర్వీసు పూర్తి చేసుకుని 1961 మే 7న పదవీ విరమణ చేశారు. భారత సైన్యం నుండి పదవీ విరమణ తరువాత ఐక్యరాజ్య సమితి ఆయన సేవలను మరోసారి ఉపయోగించ తలపెట్టి, సైప్రస్‌లో ఐక్యరాజ్య సమితి సేనలకు కమాండర్‌గా జులై 1964లో నియమించింది.ఆ పదవిలో ఉన్న సమయం లోనే 1965, డిసెంబరు 17న మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని అంత్యక్రియల కోసం బెంగళూరుకు తరలించారు. ఆయన స్మృత్యర్థం బెంగళూరు, పూణే, సైప్రస్‌లోని లార్నకా నగరాలలో కొన్ని వీధులకు జనరల్ తిమ్మయ్య రోడ్ అని నామకరణం చేశారు. 1966లో రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ ఇతని స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసి గౌరవించింది.

# నిస్వార్థ ప్రజాసేవకుడు పట్టాభి

రాష్ట్ర మంత్రి వర్గంలో అవకాశం తలుపుతట్టినా, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి పదవి గుమ్మం వరకు వచ్చినా సున్నితంగా తిరస్కరించి ప్రజాసేవలో, రాజకీయాల్లో మునిగిపోయిన మహనీయుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్య. అంతే కాదు, నిరంతర ప్రజా క్షేమం గురించి ఆలోచించే పట్టాభి, ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఉద్యమానికి చేసిన కృషి మరిచిపోలేనిది. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీకి సన్నిహితునిగా పట్టాభి సీతారామయ్య నిర్వహించిన పాత్ర మరవ లేనిది. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి సుభాష్ చంద్రబోస్‌కు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా, పట్టాభి పోటీలో పాల్గొని ఓటమి పాలైన సందర్భంగా పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డారంటే వారికున్న సాన్నిహిత్యం స్పష్టం అవుతున్నది.డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకునిగా, తెలుగు భాషాభిమానిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకునిగా, ఖద్దరు దారిగా, స్వాతంత్ర్య సమరశీలిగా, మహాత్మా గాంధీకి ఆప్తునిగా, రాజకీయ చతురునిగా, గవర్నర్ గా, నిరంతర ప్రజా సేవకునిగా, ముక్కుసూటి మనిషిగా ఆయన బహుముఖ శక్తిగా, వ్యక్తిగా సుపరిచితులు. పశ్చిమ గోదావరి జిల్లా గుండుగొలను గ్రామంలో 1880, నవంబర్ 24 న ఆరువేల నియోగి బ్రాహ్మణుల ఇంటిలో పట్టాభి జన్మించారు. ప్రాథమిక విద్య స్థానికంగా బందరులోనే చదివి ఉన్నత విద్యకై మద్రాసు (నేటి చెన్నై) వెళ్ళి మద్రాసు క్రైస్తవ కళాశాల నుండి బి.ఏ. డిగ్రీ పొందిన పట్టాభి ఎం.బి.సి.ఎం. డిగ్రీ సాధించి డాక్టరు కావాలనే తన ఆశయాన్ని నెరవేర్చు కున్నారు. 1906లో మచిలీపట్నంలో వైద్యవృత్తిని చేపట్టారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూనే చదువు పూర్తి చేసిన తర్వాత మచిలీపట్నంలో డాక్టరుగా ప్రాక్టీసు పెట్టారు, కాని తన వృత్తి, ప్రవృత్తి అది కాదని ఎంచి, లాభదాయకమైన సంపాదనను వదులుకొని గాంధీజీచే ప్రభావితులై, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నారు. అయితే గాంధీజీ పిలుపు మేరకు 1916 లో ఆ వృత్తిని వదిలి పెట్టడమే కాకుండా, భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించే వరకు ఎటువంటి వృత్తిని చేపట్ట కూడదనే ధ్యేయంతో ముందుకు సాగారు. సామాన్య ప్రజలకు బ్యాంకులు అందుబాటులో లేని రోజుల్లో, అప్పులకోసం అన్నదాతలు ఎదురు తెన్నులు చూస్తున్న రోజుల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నేడు దేశంలో ప్రముఖ బ్యాంకుగా చలామణి అవుతున్న ఆంధ్రాబ్యాంక్‌ను 1923లో స్థాపించారు. అంతేకాకుండా ఆయన స్థాపించిన ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ (1925), హిందుస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెనీ (1935) లు తరువాతి కాలంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో విలీనమయ్యాయి. కాంగ్రెస్ పార్టీలో పట్టాభి గాంధీజీకి అతి సన్నిహితంగా ఉండేవారు. 1939లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి అతివాద కాంగ్రెస్ అభ్యర్థి అయిన సుభాష్ చంద్రబోస్ కు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా, పట్టాభి పోటీలో పాల్గొని ఓటమి పాలైనారు. అయితే తమిళ అధిపత్యమున్న కొన్ని జిల్లాలను భావి తెలుగు రాష్ట్రములో కలపటానికి మద్దతు నిస్తున్నారన్న భావన ఆయన ఓటమికి ప్రధాన కారణమ య్యింది. పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభము లో కాంగ్రెస్ పార్టీ కార్యావరణ వర్గంలో పనిచేస్తూ ఉండగా మొత్తం కార్యావరణ వర్గ సహితంగా పట్టాభిని అరెస్టు చేసి జైలు పాలు చేయగా, మూడేళ్లపాటు పట్టాభి తన దినచర్యను విస్తారమైన డైరీలో రాసుకున్నారు. దీనిని తదనంతరం ఫెదర్స్ అండ్ స్టోన్స్ (ఈకలు మరియు రాళ్ళు)గా ప్రచురించారు. 1948లో జైపూర్ కాంగ్రెస్ సమావేశం నాటికి కాంగ్రెస్ అధ్యక్షుని స్థాయికి ఎదిగారు.1948లో జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో పురుషోత్తమ్‌దాస్ టాండన్ పై గెలిచి స్వతంత్ర భారత తొలి కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. 1952-57 మధ్యకాలంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా వ్యవహరించారు. రాష్ట్రం బయట పనిచేసినను తెలుగు భాషపై మమకారం కోల్పోలేదు. తను స్థాపించిన ఆర్థిక సంస్థలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని సూచించారు. తెలుగు భాషకు, తెలుగు జాతికి ఎన్నో చిరస్మరణీయ సేవలను ఆయన చిత్తశుద్ధితో అందించారు. తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దాని కొరకు పట్టాభి ఎంతగానో కృషి చేశారు. పట్టాభి చొరవతోనే ఆంధ్ర రాష్ట్రోద్యమానికి అంకురార్పణ 1908లో బందరులో జరిగింది. బందరు సమావేశంలో తెలుగు జిల్లాల ప్రముఖులందరూ సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి చర్చించారు. ఆ తరువాతనే 1913లో బాపట్లలో తొలి ఆంధ్ర మహాసభ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవశ్యకత గురించి పట్టాభి ఆంగ్లంలో ఒక గ్రంథమే రచించారు. పట్టాభి కృషి వల్లనే 1920లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సూచన ప్రాయంగా ఆమోదించింది. పట్టాభి సీతారామయ్య ఎన్నో ఆర్థిక సంస్థలను స్థాపించారు. ఆంధ్రా బ్యాంకు (1923లో స్థాపన), ఆంధ్రా ఇన్సూరెన్స్ కంపెనీ, భారత లక్ష్మీ బ్యాంకు, కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంకు మొదలగు వాటి స్థాపనలో విశేష కృషి సల్పారు. ఆంధ్రాబ్యాంకు ద్వారా వ్యవసాయ దారులకు రుణాలిచ్చి వ్యవసాయాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. చిన్న మొత్తంలో డిపాజిట్లు సేకరించి పొదుపును అధికంగా ప్రోత్సహించారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసమే కాకుండా తెలుగు జిల్లాలలో తెలుగు వాడకాన్ని పట్టాభి ఎంతగానో ప్రోత్సహించారు. తాను స్థాపించిన సంస్థలన్నింటి లోనూ తప్పనిసరిగా ఉత్తర ప్రత్యుత్తరాలు, లావాదేవీలు తెలుగులోనే జరగాలని నియమ నిబంధనలు పెట్టి ఆచరింప చేశారు. ఆయన వేష, భాషల్లో ఎప్పుడూ తెలుగుతనం ఉట్టిపడుతూ ఉండేది. అఖిల భారత కాంగ్రెస్ అయినను, గవర్నర్‌గా మధ్య ప్రదేశ్ వెళ్ళినను వేష, భాషల్లో మార్పు రాలేదు. పట్టాభి రచించిన గ్రంథాలలో కాంగ్రెస్ చరిత్ర అన్నింటికంటే ప్రధానమైనది. సుమారు 1600 పుటల కాంగ్రెస్ చరిత్రను కేవలం 2 మాసాలలో పూర్తిచేశారు. స్వాతంత్ర్యం తరువాత 1948లో తొలి జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టి, తరువాత 1952లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంటులో ప్రవేశించారు. 1952 నుండి 1957 వరకు మధ్య ప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. తెలుగు ప్రజలకు ఎంతగానో తోడ్పాటు అందించిన పట్టాభి 1957, డిసెంబర్ 17న మరణించారు.

## పెన్షనర్ల మేధో నైపుణ్యం వృథా కారాదు

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అందించే నెలసరి పెన్షన్ ప్రభుత్వాల భిక్ష, దయ, బహుమానం లేదా ఎక్స్-గ్రేషియా కాదని నాటి సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై. వి. చంద్రచూడ్ 17 డిసెంబర్ 1982 రోజున తీర్పు ఇవ్వడం పెన్షనర్లకు వరంగా, వారి గౌరవానికి నిదర్శనంగా నిలవడం జరిగింది. డి. ఎస్. నకారా కేసు విచారణ సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక తీర్పును ఇవ్వడంతో ప్రతి ఏట 17 డిసెంబర్ రోజు భారత దేశవ్యాప్తంగా "పెన్షనర్ల దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది. పెన్షన్లకు మైలురాయిగా నిలిచిన ఈ తీర్పులో పెన్షన్ అనేది గౌరవప్రద ఆర్థిక వెసులుబాటు మాత్రమే అని స్పష్టం చేయడం ముదావహం.పెన్షన్ సంస్కరణలను ఒక మలుపు తిప్పిన ఈ సంచలన తీర్పు న్యాయమైన, సమ్మిళిత పెన్షన్ వ్యవస్థకు పునాది వేసినట్లు భావించాలి. పెన్షనర్ల గౌరవం, ఆర్థిక భద్రతలను నిసబెట్టిన ఈ సంచలన తీర్పును "పెన్షనర్ల మాగ్నా కార్టా" అని పిలుస్తున్నాం. పెన్షనర్ల హక్కులు, గౌరవం కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన మార్గదర్శకుడు రక్షణ శాఖ నుంచి పదవి విరమణ పొందిన డి ఎస్ నకారాకు నివాళులు అర్పించడం మన కనీస బాధ్యత. 2025 పెన్షనర్ల దినోత్సవంలో భాగంగా "డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0" వంటి కార్యక్రమాలను నిర్వహించబడుతున్నాయి. జీవితంలో అతి ముఖ్యమైన ఉత్పాదక చేయదగిన వయస్సును ప్రభుత్వ ప్రగతి కోసం వినియోగించే ఉద్యోగుల నిస్వార్థ సేవలకు ప్రతిగా విరమణ అనంతరం జీవిత చరమాంకంలో వారి కుటుంబ సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్థిరత్వం కలిగించడానికి ఈ గౌరవ వేతనం లేదా పెన్షన్ ఉపయోగపడుతున్నదని తెలుసుకోవాలి. పెన్షనర్లు ప్రభుత్వాలకు లేదా ప్రభుత్వ సంస్థలకు భారం అనిభావించడం మంచిది కాదని తెలుసుకోవాలి. పెన్షనర్ల అపార అనుభవం, నైపుణ్యాలు, కార్యదక్షత లాంటివి దేశాభివృద్ధికి సముచితంగా వినియోగించబడాలి. పెన్షనర్లు స్వచ్ఛంద కార్యకర్తలుగా అమూల్య సేవలను ఉచితంగా అందించడానికి సుముఖంగా ఉండడం హర్షదాయకం. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు, ఉద్యోగుల విధులను నిబద్ధతతో నిర్వహించడం, ప్రాజెక్టులు అమలు కావడం లాంటి సేవలకు తమ జీవితాలను అంకితం చేసి సరైన లబ్ధిదారులకు అందించిన ఉద్యోగులు నేటి తరం ఉద్యోగులకు మార్గదర్శనం చేయాలి. భారతదేశవ్యాప్తంగా దాదాపు 6.9 - 7.0 మిలియన్ల కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లను పొందుతున్నారు. భారతంలో మూడు రకాల పెన్షన్లు అమలు అవుతున్నాయి. ఉద్యోగుల పదవి విరమణ తర్వాత పొందే సాధారణ పెన్షన్, "ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆధారిత పెన్షన్", సంఘటిత రంగంలో "నేషనల్ సోషియల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్" ఆధారిత పెన్షన్ విధానాలు అమలు అవుతున్నాయి. ఉద్యోగి 33 ఏండ్ల సర్వీసు తర్వాత పదవి విరమణ చేస్తే వారి గత 36 నెలల సగటు జీతంలో 50 శాతం పెన్షన్ పొందేందుకు అర్హులు అవుతారు.

### ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు

**కరీంనగర్ :** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ మద్దతుదారులకు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులను సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయ తీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు.

### కూకట్ పల్లిలో వైసీపీ ధర్నాలు

**కరీంనగర్ :** వైఎస్ఆర్‌సీపీ తెలంగాణలో రాజకీయాలు చేస్తోంది. అయితే తెలంగాణ మొత్తం కాదు. హైదరాబాద్‌లోనే. అంటే.. హైదరాబాద్ మొత్తం కూడా కాదు. కూకట్ పల్లిలో మాత్రమే .. ఇంకా చెప్పాలంటే.. కూకట్ పల్లిలో ఓ ఏరియాలో మాత్రమే వైసీపీ రాజకీయాలు చేస్తోంది. వైఎస్ఆర్ విగ్రహం ఉన్న చోట తరచూ ధర్నాలు చేస్తున్నారు. సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే అక్కడ ధర్నాలు చేసేది.. సంతకాలు సేకరించేది తెలంగాణ రాజకీయాల కోసం కాదు.. ఏపీ రాజకీయాల గురించే. కాస్త విచిత్రంగా ఉన్నా వైసీపీ.. ఏపీ రాజకీయాలను హైదరాబాద్‌లో చేస్తోందని అర్థం చేసుకోవచ్చు. కేపీహెచ్‌బీలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసీపీ అధికార ప్రతినిధి పర్మిల, కారుమూరి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.. మరికొంత మంది కలిసి ధర్నా చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని.. అన్యాయంగా జైలుకు పంపుతోందని .. వెంటనే విడుదల చేయాలని ఈ ధర్నా చేశారు. పిన్నెల్లి అరెస్టుకు..కూకట్ పల్లికి సంబంధం లేదు కానీ.. వైసీపీ నేతలు అక్కడ ధర్నా చేసేశారు. సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ముందే అదే ప్రాంతంలో ఏపీలో వైసీపీ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమాన్ని నిర్వహించారు. ఏపీలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారంటూ కోటి సంతకాలను వైసీపీ సేకరించింది. ఏపీతో పాటు హైదరాబాద్ లోనూ ఈ కార్యక్రమాన్ని వైసీపీ నిర్వహించింది. శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కూడా వచ్చారు. అప్పుడే చాలా మంది ఏపీలో రాజకీయానికి తెలంగాణలో సంతకాలు సేకరించడం ఏమిటని సెటైర్లు వేశారు. ఇప్పుడు పిన్నెల్లిని అరెస్టు చేయడంతో మరోసారి ఆయన కోసం అక్కడే ధర్నా చేశారు. అయితే వైసీపీ నేతల తీరు మాత్రం కొంత మందికి విచిత్రంగా ఉంది. ఏపీ రాజకీయాల కోసం కూకట్ పల్లిలో వైసీపీ బ్రాంచ్ ను ప్రారంభించారని సెటైర్లు వేస్తున్నారు. వైసీపీ అధికార ప్రతినిధిగా ఉన్న శ్యామలతో పాటు కారుమూరి వెంకటరెడ్డి, మరికొంత మంది వైసీపీ నేతలు కూకట్ పల్లిలో నివాసం ఉంటారు. వారు ప్రతి దానికి హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లి ధర్నా చేయడం సమయం వృథా అని.. కూకట్ పల్లిలోనే వైఎస్ఆర్ విగ్రహం వద్ద ధర్నాలు చేసి.. సోషల్ మీడియాలో, మీడియాలో ప్రచారం చేసుకుంటే సరిపోతుందని అనుకుంటున్నారు. అందుకే .. కూకట్ పల్లిలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని చెబుతున్నారు. షార్ట్ కట్ రాజకీయాలు అంటే ఇవేనని.. వారి తీరు నచ్చని వారు సెటైర్లు వేస్తున్నారు.

### కవిత ఆరోపణలు...

**జీడిపీఎల్ భూములపై విచారణకు ఆదేశం**

**హైదరాబాద్ :** నగరంలోని కూకట్‌పల్లిలోని సర్వే నంబర్ 376లో ఉన్న రూ. 4 వేల కోట్ల విలువైన ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈ భూముల కబ్జా విషయంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరస్పరం ఆరోపణలు చేసుకోవడం తెలిసిందే. మాధవరం కృష్ణారావు భూములు కబ్జా చేశారని, ఎన్నో అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని జాగృతి జనం బాటలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో దీనిపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వం విలువైన ఐడీపీఎల్ భూముల కబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణకు నిర్ణయం తీసుకుంది. కూకట్‌పల్లిలో రూ. 4 వేల కోట్ల విలువైన ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రభుత్వ నిర్ణయంపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. తాను సీఎం రేవంత్ రెడ్డిని, ప్రభుత్వాన్ని ఐడీపీఎల్ భూములపై విచారణ జరిపించాలని కోరానని ట్వీట్ ఇచ్చారు. అన్ని ఆధారాలు ప్రభుత్వానికి ఇచ్చానని, తన కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తానన్నారు. ప్రభుత్వ విచారణలోనైనా ఐడీపీఎల్ భూములపై అక్రమాలు, కబ్జాలు చేసింది ఎవరో తేలుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు.ఐడీపీఎల్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఒక పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ (ఖాజ). ఇది గతంలో దేశంలో ఔషధాల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించడం తెలిసిందే. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఉన్న ఈ సంస్థకు చెందిన భూముల దశాబ్దాలుగా అనేక వివాదాలకు, కబ్జా ఆరోపణలకు కేంద్రంగా మారాయి. ఈ భూముల మార్కెట్ విలువ వేలకోట్ల రూపాయల విలువైనవిగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థ కావడం, కాలక్రమేణా సంస్థ మూతపడటం లేదా బలహీనపడటం వల్ల ఈ ఖాళీ భూములపై కన్నేసి కొందరు కబ్జాలు చేశారని ఆరోపణలు వస్తున్నాయి. గతంలోనూ ఈ భూముల విషయంపై ఆరోపణలు వచ్చాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయడంతో ఈ భూముల వాస్తవ పరిస్థితి, కబ్జాలు, అందులో ప్రమేయం ఉన్నవారి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

### ధనుర్మాస పూజలకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు

**అలేఖ్య తిరుమలతాజా మాజీ కౌన్సిలర్.**

**వనపర్తి :** వనపర్తి జిల్లా, కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవ లకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరియు శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమం నుండి శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ధనుర్మాస దార్మికమ ప్రవచనాలు చేయుట గురించి విచ్చేస్తున్న సందర్భంగా ఆలయం చుట్టూ మున్సిపల్ సిబ్బందితో తగు ఏర్పాట్లు చేస్తూ పరిశీలిస్తున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉంగ్లని తిరుమల్ విశేషంగా జరిగే ధనుర్మాస మహోత్సవాలకు మరియు జీయర్ స్వామి ప్రవచనాల కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృప కటాక్షాలు పొందాలని కోరుతున్నాము.

# బీట్‌రూట్, దానిమ్మ రసం ఆరోగ్యానికి ఏది మంచిది?



నేటి కాలంలో అధిక రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్ అనేది చాలా మందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్య. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్‌లకు ప్రధాన కారణంగా మారుతోంది. ఆరోగ్యకరమైన బరువును పాటించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు కొన్ని ఆహారాలు, డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బీపీని కొంత వరకు నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఇటీవల కాలంలో రక్తపోటు నియంత్రణ కోసం దానిమ్మ రసం, బీట్‌రూట్ రసం అనే రెండు సహజ నివారణలు బాగా ప్రాచుర్యం పొందాయి. దానిమ్మ రసం: దానిమ్మ పండ్లలో పాలీఫెనాల్ యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథోసైనిన్లు, ఎల్లాగిటానిన్లు వంటి యాంటీఆక్సిడెంట్లు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు రక్త నాళాల ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. దానిమ్మ రసం తాగడం వల్ల ధమనుల స్థితిస్థాపకత మెరుగుపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది అథెరోస్క్లెరోసిస్ నుండి రక్షణ కల్పిస్తుంది. బీట్‌రూట్ రసం: బీట్‌రూట్‌లో సహజంగా నైట్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరం యొక్క మొత్తం రక్త ప్రసరణను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నైట్రేట్లు రక్త నాళాలను విస్తరించడానికి సహాయపడతాయి, తద్వారా రక్త ప్రసరణ సులభం అవుతుంది. బీట్‌రూట్ బీటాలైన్‌లు వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది.

అదనంగా ఒక కప్పు బీట్‌రూట్ రసం రోజువారీ అవసరాలలో 16 శాతం ఫోలేట్‌ను అందిస్తుంది. ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణం, డిఎన్ఎ సంశ్లేషణకు చాలా అవసరం. ఏది బెస్ట్?: రెండు రకాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని పరిశోధనలు చెబుతున్నప్పటికీ అధిక రక్తపోటును తగ్గించడంలో బీట్‌రూట్ రసం ఒక అడుగు ముందు ఉంది. బీట్‌రూట్‌లో ఉండే అధిక నైట్రేట్ కంటెంట్ కారణంగా ఇది రక్త నాళాలను విశ్రాంతి స్థితికి తీసుకువచ్చి, రక్త ప్రసరణను వేగవంతం చేస్తుంది. ఇది రక్తపోటు స్థాయిలను సమర్థవంతంగా, దీర్ఘకాలికంగా నియంత్రించడానికి సహాయపడుతుంది. అధిక బీపీ సమస్య ఉన్నవారు, తమ రక్త ప్రసరణను మెరుగుపరుచుకోవడానికి, బీపీని నియంత్రణలో ఉంచుకోవడానికి బీట్‌రూట్ రసాన్ని తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమమైన మార్గంగా నిపుణులు సూచిస్తున్నారు.

# ముఖంపై ఈ లక్షణాలు కనిపిస్తే ఫ్యాటీ లివర్ ఉన్నట్లే



కాలేయం మొత్తం బరువులో 5 నుంచి 10 శాతం కొవ్వు పెరిగితే దానిని ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. ఈ సమస్యని మొదట్లోనే గుర్తించడం చాలా ముఖ్యం. లేదంటే లక్షణాలు పెరిగి లివర్ ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది. అయితే, మొదట్లో లక్షణాలు కనిపించవు. సమస్య ఉందో లేదో కొన్నిసార్లు మనం ముఖాన్ని చూసి చెప్పొచ్చు. ఈ లక్షణాలన్నీ మిగతా సమస్య లక్షణాల్లానే ఉంటాయి. అలా అని నిర్లక్ష్యం చేస్తే లివర్ ఫెయిల్ అవకాశం ఉంటుంది. అందుకే, ముందుగానే అలర్ట్ అవ్వండి. ఈ లక్షణాల గురించి న్యూట్రిషనిస్ట్ కృష్ణవేణి క్లియర్‌గా చెబుతున్నారు. ముఖంతో పాటు బాడీలో కనిపించే కొన్ని లక్షణాలను చూసి కూడా సమస్యని ఇట్టే కనిపెట్టొచ్చు. అలాంటి లక్షణాలు ఏంటి, సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వచ్చాక తగ్గేందుకు ఏం చేయాలి? ఇలాంటి అన్నీ వివరాలు తెలుసుకోండి.

సాధారణంగా ఏదైనా సమస్య ఉంటే ముఖం డల్‌గా కనిపిస్తుంది. స్కిన్ గ్లో తగ్గుతుంది. ఏదో పాలిపోయినట్లుగా రంగు తగ్గినట్లుగా, నీరసంగా ఉంటుంది. ఇలా ఉంటే మనం ముందుగానే అలర్ట్ అవ్వాలి. వీటితో పాటు మన బాడీలో కొన్ని లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే ముఖం వాపుగా ఉంటుంది. ముఖంలో నీరంతా చేరి వాచినట్లుగా ఉంటుంది. ఇంతకు ముందు లక్షణానికి, దీనికి కాస్తా తేడా ఉన్నప్పటికీ రెండు కూడా ఫ్యాటీ లివర్ ఉందని సూచించే లక్షణాలే. ముఖం ఉన్న రంగు కంటే డిఫరెంట్‌గా కనిపిస్తుంది. పసుపు రంగులో కనిపిస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే ముఖమంతా వాపు, ఉబ్బినట్లుగా ఉండడమే కాకుండా రంగు కూడా మారుతుంది. కళ్ళ చుట్టూ కూడా డార్క్ సర్కిల్స్ వస్తాయి. ముఖమంతా జిడ్డు పేరుకుపోయి యాక్నే లేదా ఎర్రబడడం వంటి లక్షణాలన్నీ కనిపిస్తాయి. దీంతో పాటు దురద, డ్రైగా మారడం, డార్క్ ప్యాచెస్ వంటివన్నీ కనిపిస్తాయి. దీంతో పాటు డబుల్ చిన్ కనిపిస్తుంది. దవడ కింద మరో భాగం వేలాడినట్లుగా ఉంటుంది. మెడ, అండర్ ఆర్మ్స్ భాగాల్లో నల్లగా మారతాయి. వీటితో పాటు స్పైడర్ వీన్స్ వంటి సమస్యలు వస్తాయి. ఇంతకుముందులా ఉన్నట్లు ముఖం, చర్మ భాగాలు ఉండవు. అన్నింటిలోనూ మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. వీటితో పాటు మిగతా లక్షణాలుబెల్లీ పెరిగిపోతుంది. జీర్ణ సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎప్పటికీ నీరసంగా ఉంటారు.

# రొమ్ము క్యాన్సర్ లక్షణాలను గుర్తించడం ఎలా?



ప్రస్తుతం మహిళల్లో అత్యంత సాధారణంగా కనిపిస్తున్న క్యాన్సర్‌లలో రొమ్ము క్యాన్సర్ ముందు వరుసలో ఉంది. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళల్లో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.కానీ ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయమవుతుంది. అందుకే రొమ్ముల్లో వచ్చే మార్పులను స్వయంగా పరిశీలించడం, ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. ఇలా చేయడం వల్ల చాలా మంది మహిళలు ఈ వ్యాధి నుంచి కోలుకుంటున్నారు. రొమ్ము క్యాన్సర్‌కు ప్రధాన లక్షణాలలో ఒకటి రొమ్ములో గడ్డలు లేదా ఏదో భాగం గట్టిగా అనిపించడం. ఇది తరచూ నొప్పి లేకుండా ఉంటుంది, కానీ గుర్తించకపోతే క్రమంగా పెరిగి సమస్యగా మారుతుంది. అలాగే చంకల కింద గడ్డలు కనిపించడం కూడా ముఖ్యమైన సంకేతం. ఇవి లింఫ్ నోడ్స్‌లో క్యాన్సర్ వ్యాప్తి చెందినట్లు సూచిస్తాయి. ఇంకా రొమ్ము చర్మం రంగు మారడం లేదా మసకబారడం, ఆరెంజ్ తొక్కలా మారడం వంటివి కూడా గమనించాలి. ఈ మార్పులు సాధారణంగా కనిపించకపోయినా, వచ్చినప్పుడు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. చను మొన ప్రాంతంలో మార్పులు కూడా రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించినవే. ఉదాహరణకు చను మొనలో పుండ్లు ఏర్పడటం, ఎర్రబడటం లేదా పొలుసులు రావడం, చను మొన లోపలికి లాగబడినట్లు కనిపించడం వంటివి. అలాగే రొమ్ము నుంచి అసాధారణ స్రావాలు (డిశ్చార్జ్) రావడం, ముఖ్యంగా రక్తం కలిసి రావడం చాలా తీవ్రమైన లక్షణం. ఈ స్రావాలు గర్భం లేదా పాలిచ్చే సమయంలో కాకుండా వచ్చినప్పుడు వెంటనే వైద్యుడిని కలవాలి. ఈ లక్షణాలు ఇతర సమస్యల వల్ల కూడా రావచ్చు, కానీ నిర్లక్ష్యం చేయకూడదు. మొత్తంమీద, 40 ఏళ్లు దాటిన మహిళలు ప్రతి నెలా స్వయం పరీక్ష (సెల్ఫ్ ఎగ్జామినేషన్) చేసుకోవడం, ఏడాదికి ఒకసారి మామోగ్రామ్ వంటి స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవడం అలవాటు చేసుకోవాలి. ఏ చిన్న మార్పైనా అనుమానం వచ్చినా ఆలస్యం చేయకుండా ఆంకాలజిస్ట్ లేదా వైద్యుడిని సంప్రదించండి. ప్రారంభ దశలో గుర్తించడం వల్ల చికిత్స సులభంగా జరిగి, పూర్తి నయమవుతుంది. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది – జాగ్రత్తగా ఉండండి!



# ఆరోగ్యంగా ఉండాలంటే: నియమాలు తప్పనిసరి

ప్రస్తుతం ప్రతి ఒక్కరి లైఫ్ బిజీబిజీ అయిపోయిందనడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి వరకు ఏదో వర్క్‌లో బిజీగానే ఉంటారు. ఈ క్రమంలో ఆరోగ్యంపై శ్రద్ధ కూడా తగ్గుతుంది. ఉదయాన్నే ఏదో టిఫిన్ చేశామా, ఆఫీస్ కి వెళ్లమా అని అనుకుంటారే తప్ప మరీ ఉదయం ఏ టిఫిన్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తోందని ఆలోచించరు. కానీ, ఉదయం కొన్ని ఆహారాలు తీసుకుంటే ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే కొన్ని నియమాలు పాటించాలని, ఉదయం తీసుకునే ఆహారం విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. సూచించారు.

ఈ క్రమంలో ఉదయం 8 గంటలలోపు కచ్చితంగా టిఫిన్ తీసుకోవాలని అంటున్నారు. కానీ, తీసుకునే ఫుడ్ విషయంలో మాత్రం చాలా జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్‌గా నూనె ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యల బారిన పడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. అలాగే, బ్రేక్‌ఫాస్ట్‌లో వైట్ బ్రెడ్డు ఫ్యాకేజ్డ్ జ్యూసులు, డీప్ ఫ్రై చేసిన స్నాక్స్ తీసుకోవద్దని న్యూట్రిషనిస్టులు పేర్కొన్నారు. వీటి వల్ల బరువు పెరగడంతో పాటు అనారోగ్యానికి గురవుతారని హెచ్చరిస్తున్నారు.ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే సమతుల ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. పూరీలు, మైసూర్ బోండాలు, పరోటాలు, పకోడీలకు బదులు ఇడ్లీ, ఉప్మా, తక్కువ ఆయిల్ తో చేసిన దోశలు తినాలని సూచిస్తున్నారు. ఉదయం ఓట్స్ తీసుకోవడం వల్ల కూడా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇందులోని ఫైబర్ జీర్ణవ్యవస్థలో ఉన్న ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌నుసులభంగా తొలగిస్తోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# బిజినెస్

## ఎస్‌బిఐ రుణాలు చౌక




దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రేపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో ఎస్‌బిఐ వడ్డీ రేట్లకు కోత విధించింది. అన్నిరకాల రుణాలపై వడ్డీరేటును పావు శాతం తగ్గిస్తున్నట్టు ఎస్‌బిఐ ప్రకటించింది. ఎస్‌బిఐ తీసుకున్న తాజా నిర్ణయంతో ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ రేటు (ఇబిఎల్‌ఆర్) 25 బేసిస్ పాయింట్లు కోత పెట్టనుండటంతో రుణాలపై వడ్డీరేటు 7.90 శాతానికి దిగిరానుంది. ప్రయివేటు బ్యాంక్‌లతో పోల్చితే వేగంగా తమ ఖాతాదారులకు ఈ ప్రయోజనాలను బదిలీ చేయడం విశేషం. తగ్గించిన వడ్డీరేట్లు డిసెంబర్ 15 నుంచి అమలులోకి రానున్నట్టు ఎస్‌బిఐ తెలిపింది. అదే విధంగా బ్యాంక్ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసిఎల్‌ఆర్)ని కూడా 5 బేసిస్ పాయింట్లు కోత విధించింది. దీంతో ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసిఎల్‌ఆర్ 8.75 శాతం నుంచి 8.70 శాతానికి దిగిరానుంది. ఎస్‌బిఐ నిర్ణయంతో రుణ గ్రహీతలపై ఇఎంఐ చెల్లింపుల భారం కొంత తగ్గనుంది. మరోవైపు 2-3 ఏళ్ల కాలపరిమితి కలిగిన ఫిక్సుడ్ డిపాజిట్లపై వడ్డీ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.40 శాతానికి పరిమితం చేయగా.. 444 రోజుల డిపాజిట్ రేటును 6.60 శాతం నుంచి 6.45 శాతానికి తగ్గించింది.

## సెయిల్ అమ్మకాల్లో 14 శాతం వృద్ధి



దిగ్గజ మహారత్న కంపెనీ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) మెరుగైన అమ్మకాలను నమోదు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో 14 శాతం వృద్ధితో 12.7 మిలియన్ టన్నుల (ఎంటి) విక్రయాలను సాధించింది. గతేడాది ఇదే కాలంలో 11.1 మిలియన్ టన్నుల అమ్మకాలు నమోదు చేసింది. ధరల ఒత్తిడి, డిమాండ్‌లో అనిశ్చితి ఉన్నప్పటికీ ఆకర్షణీయ అమ్మకాలు సాధించామని ప్రభుత్వ రంగ ఉక్కు దిగ్గజం శనివారం వెల్లడించింది. "ప్రపంచ వ్యాప్తంగా ధరల ఒత్తిడి, వివిధ దేశాల వాణిజ్య విధానాల్లోని అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల ఏర్పడిన డిమాండ్ హెచ్చుతగ్గుల వంటి అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ, పటిష్టమైన విక్రయ వ్యూహం కారణంగానే ఈ మెరుగైన ఫలితాలను సాధించగలిగాం" అని సెయిల్ తెలిపింది.గడిచిన ఎనిమిది నెలల కాలంలో రిటైల్ విక్రయాలు కూడా బలంగా ఉన్నాయి. 2024 ఏప్రిల్-నవంబర్‌లో 8.6 లక్షల టన్నులుగా ఉన్న రిటైల్ విక్రయాలు, ఈ ఏడాది 13 శాతం పెరిగి 9.7 లక్షల టన్నులకు చేరుకున్నాయి. దేశవ్యాప్తంగా చేపట్టిన బ్రాండ్ ప్రమోషన్ కార్యక్రమాలు ఇందుకు తోడ్పడ్డాయని ఆ సంస్థ పేర్కొంది. కేవలం నవంబర్ నెలలోనే మొత్తం విక్రయాలు గతేడాదితో పోలిస్తే 27 శాతం పెరగ్గా, రిటైల్ విక్రయాలు ఏకంగా 69 శాతం వృద్ధిని సాధించడం విశేషం. దేశంలోని జార?ండ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో ఐదు తయారీ ప్లాంట్ కలిగిన సెయిల్ ఏడాదికి 20 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది.

# రూ.10 వేలు దాటితే కట్టాల్సిందే

వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లించే వారికి అలర్ట్. మీరు చెల్లించాల్సిన మూడో విడత అడ్వాన్స్ ట్యాక్స్ గడువు డిసెంబర్ 15, 2025తో ముగుస్తోంది. మీరు ఇంకా చెల్లించనట్లయితే వెంటనే ఈ పని పూర్తి చేయండి.ట్యాక్స్ పేయర్లు తమ ట్యాక్స్ లయబిలిటీని ఓసారి పునఃసమీక్షించుకుని తాము చెల్లించే పన్ను రూ.10 వేలు దాటుతుంది అనుకుంటే కచ్చితంగా అడ్వాన్స్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. మూడో విడతలో 75 శాతం ట్యాక్స్ పూర్తి చేయాల్సి ఉంటుంది. లేదంటే పన్ను బకాయిలపై భారీగా పెనాల్టీలు, వడ్డీలు కట్టాల్సి వస్తుంది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం. టీడీఎస్, టీసీఎస్ వంటి మినహాయింపులు తీసి వేసిన తర్వాత ఒక ఏడాదిలో చెల్లించాల్సిన పన్ను రూ.10,000 దాటిన వారందరూ తమ ట్యాక్స్ అడ్వాన్స్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం ఒకేసారి కాకుండా నాలుగు విడతల్లో చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. డిసెంబర్ 15వ తేదీ నాటికి 75 శాతం పన్ను కట్టి ఉండాలి. లేదంటే పెనాల్టీలు పడతాయి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 234సీ ప్రకారం పన్ను బకాయిలపై వడ్డీ నిర్ణయిస్తారు. ఇచ్చిన గడువులోపు కట్టని వారికి అడ్వాన్స్ ట్యాక్స్ బకాయిలపై నెలకు 1 శాతం వడ్డీ పడుతుంది. ఇది మూడు నెలలకు చెల్లించాల్సి వస్తుంది. గత మూడు విడతలతో పాటు వచ్చే మార్చి విడతకు సైతం 1 శాతం వడ్డీ అదనంగా చెల్లించాల్సి వస్తుంది. అంటే ఇక్కడ డబుల్ పెనాల్టీ కట్టాల్సి వస్తుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.క్యాపిటల్ గెయిన్స్, లాటరీ, డివిడెండ్ ఇన్‌కమ్ అనేది ముందస్తుగా




లెక్కించేందుకు కుదరదు కాబట్టి వాటిని అడ్వాన్స్ ట్యాక్స్ నుంచి మినహాయిస్తారు. అయితే, మార్చి 31 నాటికి మొత్తం ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, సెక్షన్ 234సీ ప్రకారం అంచనా వేయలేని ఆదాయాలపై ఎలాంటి వడ్డీ ఉండదు. అలాంటి ఆదాయం వచ్చినప్పుడు తదుపరి విడతలో మొత్తం ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అడ్వాన్స్ ట్యాక్స్ కేటగిరీలోని చలాన ఞచీూ 280 ద్వారా ఆన్‌లైన్ ద్వారా అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు.. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ట్యాక్స్ పేయర్లు 90 శాతం పన్ను చెల్లించి ఉండకపోతే సెక్షన్ 234బీ అనేది అప్లై అవుతుంది. దీంతో ఏప్రిల్ 1 నుంచి అసెస్మెంట్ ఇయర్ మొత్తం నెలకు 1 శాతం చొప్పున వడ్డీ కట్టాల్సి వస్తుంది. ఉదాహరణకు ఆర్థిక సంవత్సరం 2025-26లో సెక్షన్ 234బీ కింద చెల్లించాల్సిన వడ్డీ అనేది ఏప్రిల్ 1, 2026 నుంచి అమలులోకి వస్తుంది. అలాగే బిజినెస్, వృత్తిపరమైన ఆదాయం లేని సీనియర్ సిటిజన్లకు అడ్వాన్స్ ట్యాక్స్ నుంచి మినహాయింపు ఉంటుంది. తమ ఆదాయంపై టీడీఎస్ సరిగ్గా మినహాయించారని ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది.

# భారీ నష్టాలతో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు

ఈరోజు ఉదయం భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి, దీనితో మదుపరులలో కొంత ఆందోళన నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతా లు రావడంతో ప్రధాన సూచీలు అయిన నిఫ్టీ మరియు సెన్సెక్స్ రెండూ కూడా ప్రారంభం నుంచే అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిఫ్టీ సుమారు 131 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసి 25,915 కీలక మార్కు వద్ద ట్రేడ్ అవుతుండగా, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 398 పాయింట్లు కోల్పోయింది. ప్రస్తుతం సెన్సెక్స్ 84,869 పాయింట్ల వద్ద కొనసాగుతూ, మార్కెట్ సెంటిమెంట్ ప్రస్తుతానికి బలహీనంగా ఉందని స్పష్టం చేస్తోంది. మార్కెట్ పతనానికి ప్రధాన కారణం మార్కెట్ హెవీ వెయిట్స్ అని పిలవబడే దిగ్గజ కంపెనీల షేర్లలో వచ్చిన అమ్మకాల ఒత్తిడి అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇండెక్స్ మీద ఎక్కువ ప్రభావం చూపే టాటా స్టీల్, ఐటీసీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మరియు టైటాన్ వంటి బ్లూచిప్ షేర్లు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఎస్‌బిఐ మరియు యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో చలిస్తున్నాయి. అలాగే ఐటీ దిగ్గజాలైన టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా మరియు ఆటో రంగ షేర్ మారుతి కూడా డీలా పడటంతో మార్కెట్ మరింత దిగజారింది. స్టాక్ మార్కెట్ మొత్తం నష్టాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ఎంపిక చేసిన షేర్లు మాత్రం లాభాల బాట పట్టి ఇన్వెస్టర్లకు కొంత ఊరటనిచ్చాయి. ఈ ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఏషియన్ పెయింట్స్ షేర్లు సానుకూల ధోరణిలో కదులుతూ లాభాలను నమోదు చేస్తున్నాయి. అలాగే డిఫెన్స్ మరియు మౌలిక వసతుల రంగానికి చెందిన భారత్



ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మరియు ఎల్ అండ్ టి షేర్లు కూడా కొనుగోలు మద్దతును పొందుతున్నాయి. మార్కెట్ అమ్మకాల ఒత్తిడిలో ఉన్నప్పటికీ, ఈ కంపెనీల షేర్లు గ్రీన్ జోన్‌లో ట్రేడ్ అవుతుండటం గమనార్హం. మొత్తంగా చూస్తే, మార్కెట్ ఆరంభంలోనే బేర్స్ పట్టు బిగించడంతో బుల్స్ వెనకడుగు వేయాల్సి వచ్చింది. ట్రేడింగ్ సెషన్ ముగిసే సమయానికి సూచీలు కోలుకుంటాయా లేదా నష్టాలు మరింత పెరుగుతాయా అనేది వేచి చూడాలి. ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని, మార్కెట్ కదలికలను గమనిస్తూ జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## 'నంబర్ 3'లో ఇప్పటికే ఏడుగురు..

# సూర్య, తిలక్.. ఎవరు బెస్ట్?

టీ20 ప్రపంచకప్-2024 టైటిల్ గెలిచిన తర్వాత టీమిండియాలో చోటు చేసుకున్న ప్రధాన మార్పు.. దిగ్గజాలు రోహిత్ శర్మ- విరాట్ కోహ్లిలేని జట్టు. ఈ మెగా టోర్నీలో భారత్ చాంపియన్‌గా నిలిచిన తర్వాత వీరిద్దరు అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు.

**హార్దిక్ పాండ్యాకు బదులు**

ఇక అప్పటి నుంచి జట్టు పునర్నిర్మాణంలో భాగంగా భిన్న పరిణామాలు చోటుచేసుకున్నాయి. హార్దిక్ పాండ్యాకు బదులు సూర్యకుమార్ యాదవ్‌కు బీసీసీఐ పగ్గాలు అప్పగించింది. అతడు సారథిగా విజయాలు సాధిస్తున్నా.. బ్యాటర్‌గా మాత్రం అప్పటి నుంచి విఫలమవుతూనే ఉన్నాడు. మరోవైపు.. బ్యాటింగ్ ఆర్డర్‌లో కీలకమైన మూడో స్థానంలో ఎవరిని ఆడించాలన్న విషయం ఇప్పటికీ స్పష్టత రాకపోవడం విమర్శలకు తావిస్తోంది. టీ20 ఫార్మాట్లో మరో వరల్డ్‌కప్ టోర్నీకి సమయం ఆసన్నమవుతున్న వేళ.. టీమిండియాలో ఇంత వరకు ఈ కన్ఫ్యూజన్‌కు మాత్రం తెరపడటం లేదు.

**మూడో స్థానంలో**

ఒకప్పుడు మూడో స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చేవాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకుని తిరిగి వచ్చిన తర్వాత కూడా సత్తా చాటి ప్రపంచకప్‌లో పాల్గొన్నాడు పంత్. అయితే, ఆ తర్వాత పంత్‌తో పాటు చాలా మంది సీనియర్లకు టెస్టుల్లో ప్రాధాన్యం ఇస్తూ టీ20 జట్టును యువ ఆటగాళ్లతో నింపేసింది యాజమాన్యం. అభిషేక్ శర్మకు తోడుగా.. సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా పంపగా.. వీరు సక్సెస్‌ఫుల్ జోడీగా నిరూపించుకున్నారు. ఇక మూడో స్థానంలో యువ ఆటగాడు తిలక్ వర్మ.. కెప్టెన్ సూర్యతో పోటీపడ్డాడు. వన్‌డౌన్‌లో తాను సరైన వాడినేనని నిరూపించుకున్నాడు కూడా!

**పక్కనపెట్టేశారు**

అయితే, గత కొంతకాలంగా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రయోగాలతో విమర్శల పాలవుతున్న విషయం తెలిసిందే. గిల్ కోసం ఓపెనర్‌గా సంజూను తప్పించి.. మిడిలార్డర్‌లో ఓసారి, వన్‌డౌన్‌లో ఓసారి ఆడించారు. ఇప్పుడిక ఏకంగా వికెట్ కీపర్ కోటాలోనూ ఆడించకుండా పక్కనపెట్టేశారు. మరోవైపు.. కీపర్‌గా, ఫినిషర్‌గా జితేశ్ శర్మ రాణిస్తుండటంతో సంజూ ప్రపంచకప్ ఆశలు దాదాపు ఆవిరిఅయ్యినట్టే!




**ముచ్చటైన 'మూడు' కోసం ఇప్పటికే ఏడుగురు**

ఇక మూడో స్థానం విషయానికొస్తే.. 2024 వరల్డ్‌కప్ తర్వాత ఇప్పటి వరకు సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, శివం దూబే, అక్షర్ పటేల్.. ఇలా చాలా మంది ఆడారు. వీరిలో సూర్య 26.92 సగటుతో 157కు పైగా స్ట్రైక్‌రేటుతో 377 పరుగులు సాధించగా.. తిలక్ వర్మ 185కు పైగా స్ట్రైక్‌రేటుతో.. 161కి పైగా సగటుతో ఏకంగా 323 పరుగులు సాధించాడు. మిగిలిన వారిలో రుతురాజ్, సంజూ, అభిషేక్, శివం, అక్షర్.. ప్రయోగాత్మకంగా వచ్చి వరుసగా 84, 58, 24, 24, 21 పరుగులు చేశారు. అయితే, ఇటీవల సౌతాఫ్రికాతో సిరీస్‌కు ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తమ జట్టులో కేవలం ఓపెనింగ్ జోడీ మాత్రమే స్థిరంగా ఉంటుందని స్పష్టం చేశాడు. మిగతా ఆటగాళ్లు బ్యాటింగ్ ఆర్డర్‌లో ఏ స్థానంలో రావడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని.. ఉంటారనీ పేర్కొన్నాడు.

**వారధి**

నిజానికి టీ20 క్రికెట్‌లో నంబర్ 3 అనేది ఫిల్లర్ పొజిషన్ కానేకాదు. ఓపెనర్లు వేసిన పునాదిని బలపరుస్తూ.. మిడిలార్డర్‌కు సహకరించేలా వన్‌డౌన్ బ్యాటర్ వారధిని నిర్మించాల్సి ఉంటుంది. పరిస్థితిని బట్టి ఒక్కోసారి పవర్‌ప్లేలోనే రావాల్సి ఉంటుంది. మరికొన్నిసార్లు బాధ్యతాయుతంగా ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించాల్సి ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే వన్‌డౌన్‌లో ఆడే ఆటగాడికి ఫిక్స్‌డ్ పొజిషన్ ఉండటం అత్యంత ముఖ్యం. అందుకు తగ్గట్టుగా అతడు నైపుణ్యాలు కనబరచగలడు. కానీ టీమిండియా నాయకత్వ బృందం దీనిని ఒక ట్రయల్ రూమ్‌గా మార్చేసి ఇష్టారీతిన ప్రయోగాలు చేస్తోంది.

**సమస్యను ఫిక్స్ చేసుకోవాలి**

అయితే, ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. మన జట్టులో ప్రతిభకు కొదవలేదు. కానీ దానిని ఉపయోగించుకునే విధానంలో ?స్పష్టత లోపించింది. ఏదేమైనా వరల్డ్‌కప్ నాటికి టీమిండియా నంబర్ 3 సమస్యను ఫిక్స్ చేసుకోవాలి. అనుభవజ్ఞుడైన సూర్యను లేదంటే.. మూడో స్థానంలో ఇప్పటికే నిరూపించుకున్న తిలక్ వర్మను పంపాలి. ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలు గెలవాలంటే ప్రతిభ ఒక్కటే సరిపోదు. అందుకు తగ్గ ప్రణాళికలు, జట్టు కూర్పులో స్పష్టత అవసరం.

# స్పోర్ట్స్

## ఎ ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా షెఫాలీ వర్మ.. ప్రపంచకప్ ఫైనల్‌లో అద్భుత ఇన్నింగ్స్‌కు దక్కిన అవార్డు..!




క్రికెట్‌లో పలు ఇన్నింగ్స్‌లు కేవలం స్కోర్‌కార్డుకే పరిమితం కాకుండా చరిత్రలో నిలిచిపోతాయి. టీమిండియా వుమెన్స్ జట్టు ఓపెనర్ షెఫాలీ వర్మ ఆడిన ప్రపంచ కప్ ఫైనల్ ఇన్నింగ్స్ సైతం అలాంటిదే. ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025 టైటిల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై అద్భుత ప్రదర్శన చేసిన భారత ఓపెనర్ షెఫాలీ.. నవంబర్ మాసానికి సంబంధించి ఐసీసీ మహిళల ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికైంది. నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో.. షెఫాలీ బ్యాట్, బంతితో మ్యాచ్ స్వరూపాన్ని మార్చివేసింది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. తొలి ఐసీసీ మహిళల ప్రపంచ కప్ టైటిల్‌ను అందించడంలో షెఫాలీ కీలక పాత్ర పోషించింది. టైటిల్ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ ప్రారంభించిన షెఫాలీ 87 పరుగులు చేసింది. షెఫాలీ, స్మృతి మంధానతో కలిసి 104 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పి.. భారత్‌కు శుభారంభం అందించింది. ఒత్తిడిలోనూ ఈ సంయమనంతో రాణించింది. బ్యాటింగ్‌తో పాటు, షెఫాలీ బంతితో కూడా తన సత్తా చాటింది. ఏడు ఓవర్లలో 36 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పటిష్టమైన బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చింది. సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్ సునే లూస్, మరిజానే కాప్‌ను పెవిలియన్‌కు పంపింది. దాంతో ప్రొటీస్ జట్టు ఒత్తిడికి గురైంది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ నమ్మకాన్ని నిలబెట్టింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను 246 పరుగులకే భారత్ ఆలౌట్ చేసింది. వాస్తవానికి వరల్డ్ కప్‌లో షెఫాలీకి చోటు దక్కలేదు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రతీక రావల్‌కు గాయం కావడంతో జట్టుతో చేరింది. సెమీ-ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై కేవలం 10 పరుగులు చేసింది. ఫైనల్‌లో మాత్రం అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి టీమిండియా ప్రపంచకప్ టైటిల్‌ను సాధించింది. ఆ మ్యాచ్‌లో షెఫాలీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది. ఈ ప్రదర్శనతో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌కు ఎంపికైంది. ఐసీసీ నుంచి అవార్డు అందుకున్న తర్వాత షెఫాలీ మాట్లాడుతూ ప్రపంచకప్‌లో తాను ఊహించినట్లుగా జరుగలేదని.. ముగింపు నేను ఆశించిన దానికంటే అందంగా ఉందని పేర్కొంది. ఫైనల్‌లో జట్టుకు నా వంతు సహకారం అందించగలిగినందుకు, సొంత ప్రేక్షకుల ఎదుట టైటిల్‌ను సాధించడంలో భాగమైనందుకు కృతజ్ఞురాలిని అని వ్యాఖ్యానించింది. ఈ అవార్డు జట్టు, కోచ్‌లు, కుటుంబ సభ్యులు, ఈ ప్రయాణంలో తనకు మద్దతు ప్రకటించిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపింది. తాము జట్టుగా గెలుస్తామని, ఓడిపోతామని.. అవార్డు మాత్రం జట్టుకే చెందుతుందని తెలిపింది. షెఫాలీ వర్మ డిసెంబర్ 21న విశాఖపట్నంలో ప్రారంభమయ్యే శ్రీలంకతో ఐదు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో కనిపించనుంది. మహిళల ప్రీమియర్ లీగ్ (%బ్యూూ%)లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున బరిలోకి దిగనున్నది. ఆ జట్టు ఓపెనర్‌ను రిటైన్ చేసుకుంది.




# ఫంకీ రిలీజ్ డేట్‌పై విశ్వక్‌సేన్ టీం క్లారిటీ..!

టాలీవుడ్‌లో ఉన్న మల్టీ టాలెంటెడ్ యాక్టర్లలో ఒకడు విశ్వక్‌సేన్ ఈ క్రేజీ యాక్టర్ హీరోగా నటిస్తున్న మూవీ 'ఫంకీ'. జాతిరత్నాలు ఫేం కేవీ అనుదీప్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో కోలీవుడ్ బ్యూటీ కయాదు లోహర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి స్పందన వస్తుంది. కామెడీ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రాన్ని ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఫంకీ చిత్రాన్ని 2026 ఫిబ్రవరి 13న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. విశ్వక్‌సేన్ కింద కూర్చుని ఉండగా..కయాదు లోహర్ అతడి తొడలు, భుజంపై డిఫరెంట్ మూడ్స్‌లో కూర్చుని కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో మూవీ రీల్‌ను చూడొచ్చు. ఇందులో విశ్వక్ సేన్ సినీ దర్శకుడిగా నటిస్తుండగా.. కయాదు లోహర్ నిర్మాతగా కనిపించనుంది. తాజా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. అల్లూరి సినిమా తర్వాత కయాదు లోహర్ తెలుగులో చేస్తున్న రెండో చిత్రం కావడంతో అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీ సినీ ఇండస్ట్రీపై సెటైరికల్‌గా తెరకెక్కుతున్నట్టు సమాచారం.



# హైదరాబాద్‌కు అజయ్ దేవగన్ సినీ-ఎక్స్ మల్టీప్లెక్స్ తెలుగు స్టార్లకు పోటీగా బాలీవుడ్ స్టార్ అడుగు

ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025 సందర్భంగా బాలీవుడ్ స్టార్‌లు సల్మాన్ ఖాన్, అజయ్ దేవగన్ భారీ పెట్టుబడులతో హైదరాబాద్ వైపు దృష్టి సారించారన్న చర్చ హాట్ టాపిక్‌గా మారింది. సల్మాన్ ఖాన్ అత్యాధునిక ఫిలిం స్టూడియో ఏర్పాటు దిశగా ప్రయత్నాలు చేస్తున్నారన్న వార్తలు వినిపించగా, అజయ్ దేవగన్ కూడా స్టూడియో నిర్మాణం కాకుండా భిన్నమైన వ్యూహంతో ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. అజయ్ దేవగన్ దేశవ్యాప్తంగా 'దేవగన్ సినీ-ఎక్స్' పేరుతో మల్టీప్లెక్స్ స్క్రీన్‌లను ప్రారంభించాలనే ప్రణాళికలు సిద్ధం చేశారు. తొలి దశలోనే పలు నగరాల్లో స్క్రీన్‌లను ఏర్పాటు చేసి, మొత్తం మీద సుమారు 250 స్క్రీన్‌లను వివిధ దశల్లో ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే గుర్‌గావ్‌లో 'దేవగన్ సినీ-ఎక్స్' పేరుతో ఒక థియేటర్ విజయవంతంగా నడుస్తోంది. ఇంతకుముందు అజయ్ దేవగన్-కాజోల్ దంపతులు తమ పిల్లల పేర్లపై 'ఎన్-వై సినిమాస్' పేరిట థియేటర్ వ్యాపారం నిర్వహించినప్పటికీ, ఇప్పుడు బ్రాండ్ విలువ పెంచే ఉద్దేశంతో 'దేవగన్' అనే పేరునే ముందుకు తెచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో దేవగన్ సినీ-ఎక్స్ మల్టీప్లెక్స్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి. నగరంలోని కర్మన్‌ఘాట్ కొలీజియం మాల్‌లో ఏడు స్క్రీన్‌లతో కూడిన లగ్జరీ మల్టీప్లెక్స్‌ను వచ్చే ఏడాది ప్రారంభించనున్నారు. దీనిని దేశవ్యాప్తంగా విస్తరించాలన్నది అజయ్ దేవగన్ దీర్ఘకాల లక్ష్యంగా తెలుస్తోంది. సినిమా కెరీర్ విషయానికి వస్తే, అజయ్ దేవగన్ ఇటీవల 'సన్ ఆఫ్ సర్దార్ 2', 'దే దే ప్యార్ దే 2' చిత్రాల్లో కనిపించారు. 'దే దే ప్యార్ దే' బాక్సాఫీస్ వద్ద సంతృప్తికర ఫలితాన్ని అందుకుంది. ఇక ప్రస్తుతం 'దృశ్యం 3', 'ధమాల్ 4', 'రేంజర్' వంటి చిత్రాలు షూటింగ్ దశలో ఉండగా, ఇవన్నీ 2026లో విడుదలై ఆయన కెరీర్‌కు మరింత బూస్ట్ ఇవ్వనున్నాయనే అంచనాలు ఉన్నాయి.మరోవైపు, హైదరాబాద్‌లో ఇప్పటికే తెలుగు స్టార్‌లు మల్టీప్లెక్స్ రంగంలో దూసుకుపోతున్నారు. మహేష్ బాబు %-% ఏఎంబీ మాల్, అల్లు అర్జున్ %-% ఏఏఏ సినిమాస్, రవితేజ %-% ఏఆర్‌టీ సినిమాస్ ఇప్పటికే ప్రారంభమయ్యాయి. త్వరలో మహేష్ బాబు%-%వెంకటేష్ కాంబినేషన్‌లో 'ఏఎంబీ క్లాసిక్' కూడా ప్రారంభం కానుంది. అల్లు కుటుంబం హైదరాబాద్ అవుటర్‌లో భారీ ఫిలిం స్టూడియోతో పాటు మరో మల్టీప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో, ఇప్పుడు అజయ్ దేవగన్ కూడా మల్టీప్లెక్స్ రంగంలో అడుగుపెట్టడంతో, తెలుగు స్టార్‌లతో పోటీ ఎలా ఉండబోతోందన్న ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది. బాలీవుడ్ స్టార్ బ్రాండ్ హైదరాబాద్ మార్కెట్‌లో ఏ స్థాయిలో సక్సెస్ సాధిస్తుందో వేచి చూడాల్సిందే.


# బాలీవుడ్‌పై కన్నేసిన 'కాంతార చాప్టర్ 1' బ్యూటీ .. ఇక హంగామా మాములుగా ఉండదు

కాంతార చాప్టర్ 1 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించింది.తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్‌పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది. హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. "హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను" అని తెలిపింది.రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఆమె అందచందాలు, నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతం ఈ సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన రుక్మిణి, త్వరలో కాంతార టీమ్ అంతా కలిసి విజయోత్సవాన్ని జరుపుకుంటామని వెల్లడించింది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార?ండ్ సహా దేశం నలుమూలల నుంచి వస్తున్న స్పందనలు తనను ఎంతో ఉత్సాహపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాలీవుడ్ ఎంట్రీతో పాటు దక్షిణాది భాషల్లోనూ రుక్మిణి వసంత్ కెరీర్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# ఓన్లీ పర్ఫార్మెన్స్.. రూటు మార్చేసిన రవితేజ హీరోయిన్

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ సబ్జెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.





# ఫ్యాన్స్ గెట్ రెడీ.. సూర్య 46 షూట్‌పై నయా అప్‌డేట్ ఇదే..!

కోలీవుడ్ యాక్టర్ సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో చేస్తున్న సూర్య 46 (%ాబతీఅఝ% 46). ఈ చిత్రంలో ప్రేమలు ఫేం మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా.. సీనియర్ నటి రవీనా టాండన్ కీలక పాత్ర పోషిస్తోంది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. ఫైనల్‌గా సూర్య 46 షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయనని టాలీవుడ్ సర్కిల్ సమాచారం. ఇంకేంటి మరి త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీపై క్లారిటీ వచ్చే అవకాశాలున్నట్టు కూడా తాజా అప్డేట్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. సూర్య 46 చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశి, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో సూర్య టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.సూర్య మరోవైపు సుధాకొంగర డైరెక్షన్‌ల సూర్య 47లో నటిస్తున్నాడని తెలిసిందే.

# మావోయిస్టు హింసాత్మక ఘటనలు 89శాతం తగ్గుముఖం



గత 15 సంవత్సరాల్లో వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన హింసాత్మక సంఘనటలు తగ్గుముఖం 89శాతం వరకు తగ్గుముఖం పట్టాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2010లో గరిష్టంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం-కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలవుతోందన్నారు. పౌరులు, సిబ్బంది మరణాలు 2010లో గరిష్టంగా 1,005 ఉండగా.. 91శాతం తగ్గి 2025 నాటికి 95కు చేరాయని పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల సంఖ్య ఏప్రిల్ 2018లో 126 నుంచి 90కి, జులై 2021లో 70కి, ఏప్రిల్ 2024లో 38కి, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 18, అక్టోబర్ వరకు కేవలం 11కి తగ్గాయన్నారు. ప్రస్తుతం మూడు జిల్లాలు మాత్రమే ప్రభావిత జిల్లాలుగా వర్గీకరించామన్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించిందన్నారు. మెరుగైన శాంతిభద్రతలు, భద్రతా పరిస్థితులు, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడుల పెరుగులతో సహా మెరుగైన ఆర్థిక అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరేలా ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్రాలు సమగ్ర లొంగుబాటు-పునరావాస విధానాలను రూపొందించాయన్నారు. ఎస్‌ఆర్‌ఈ పథకం కింద లొంగిపోయిన వారి పునరావాసం కోసం రాష్ట్రాలు చేసిన ఖర్చును కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందన్నారు. పునరావాస ప్యాకేజీలో ఉన్నత స్థాయి కేడర్‌కు రూ.5లక్షలు, క్యాడర్‌కు రూ.2.5లక్షల తక్షణ గ్రాంట్ ఉంటుందని కేంద్రమంత్రి తెలిపారు. ఈ స్కీమ్‌లో ఆయుధాలు, మందుగుండును అప్పగించినందుకు ప్రోత్సాహకాలు అందిస్తారన్నారు. అదనంగా నచ్చిన వృత్తి, వ్యాపారంలో శిక్షణ ఇచ్చేందుకు మూడు సంవత్సరాల పాటు నెలకు రూ.10వేల ఉపకార వేతనం అందించే సదుపాయం కూడా ఉంటుందన్నారు. రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ, టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీ మెరుగుదల, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సమ్మిళితంపై ప్రత్యేక దృష్టి సారించి, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల కోసం అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని కేంద్ర సహాయ మంత్రి వివరించారు. పదేళ్లలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 656 పోలీస్‌స్టేషన్లు, ఆరేళ్లలో 377 కొత్త ప్రత్యేక పోలీస్ శిబిరాలు ఏర్పాటు చేసిన మావోయిస్టులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు మంత్రి వివరించారు. 14,987 కిలోమీటర్ల రహదారులను నిర్మించడంతో పాటు టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు 9,118 టవర్లను ఏర్పాటు చేశామన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం 46 పారిశ్రామిక శిక్షణా సంస్థలు, 49 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించడానికి 179 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోస్టల్ శాఖ ఆయా జిల్లాల్లో బ్యాంకింగ్ సేవలతో కూడిన 6,025 పోస్టాఫీసులను ప్రారంభించిందని, భౌగోళిక రాజకీయ హింసతో అత్యంత ప్రభావితమైన జిల్లాల్లో 1,804 బ్యాంకు బ్రాంచ్‌లు, 1,321 ఏటీఎంలను ప్రారంభించారన్నారు. అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి, వామపక్ష తీవ్రవాదంతో అత్యంత ప్రభావితమైన జిల్లాల్లోని కీలకమైన ప్రజా మౌలిక సదుపాయాల లోపాలను పరిష్కరించడానికి ప్రత్యేక కేంద్ర సహాయం (%ూజూ%) పథకం కింద నిధులను అందజేస్తున్నట్లు వివరించారు. 2017లో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి రూ.3,912.98 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు.

# ఆధార్, పార్సిల్ అంటూ మహిళా టెకీని బెదిరించి రూ. 2 కోట్ల మోసం



డిజిటల్ అరెస్ట్ మోసానికి బలవుతున్న బాధితులు సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. నకిలీ అధికారుల వలలో పడి బాధితులు కోట్ల రూపాయలను నష్టపోతున్నారు. బాధితుల్లో విద్యాధికులే ఎ క్కువగా ఉండటం మరింత విచారకరం. తాజగా బెంగళూరుకు చెందిన ఐటీ ఉద్యోగి 2 కోట్ల విలువైన ఆస్తులను అమ్ముకున్న వైనం ఆందోళన రేపుతోంది. బెంగుళూరుకు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ నిపుణురాలు బబితా దాస్ డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లో రూ. 2 కోట్లు నష్టపోయింది. నకిలీ పోలీసుల డిమాండ్లను నెరవేర్చేందుకు తను ఉంటున్న ఇంటినీ, మరో రెండు ప్లాట్లను తెగనమ్ముకుంది. బాధితురాలు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ, తన 10 ఏళ్ల కొడుకుతో కలిసి విజ్ఞాన్ నగర్‌లోని ఫ్లాట్‌లో నివసిస్తోంది బబితా. జూన్‌లో, కొరియర్ అధికారిగా నటిస్తున్న ఒక వ్యక్తి నుండి ఆమెకు ఫోన్ వచ్చింది. ఆమె ఆధార్ కార్డుకు సంబంధించిన ఒక అనుమానాస్పద లగేజీని తాము స్వాధీనం చేసుకున్నట్లు నమ్మించాడు. ఆ కాల్‌ను తక్షణమే ముంబై పోలీసు అధికారులుగా చెప్పుకుంటున్న మరో కేటుగాళ్లకు బదిలీ చేశాడు. అరెస్టు చేస్తామని బెదిరించి, ధృవీకరణ పూర్తయ్యేవరకు బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. మోసగాళ్లు ఒక నిర్దిష్ట మొబైల్ అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేయాలని బెదిరించారు. తమకు సహకరించి అలా చేయకపోతే, కొడుకువిషయంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. తాము చెప్పినట్టుగా చెల్లింపులు చేసి, ఆ తరువాత పోలీసుల ద్వారా తిరిగి పొందవచ్చని నమ్మబలికారు. దీంతో బిడ్డ భవిష్యత్తు గురించి భయపడిపోయిన ఆమె వాళ్లు చెప్పినట్టే చేసింది. తక్కువ ధరకే మలూరు లోని రెండు ప్లాట్లను , ఇటు తాను ఉంటున్న విజ్ఞాన్ నగర్ ఫ్లాట్‌ను కూడా అమ్మేసింది. తద్వారా వచ్చిన సొమ్మును ను మోసగాళ్ల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది. దీంతో పాటు ఆమె బ్యాంకు నుండి రుణం కూడా తీసుకుని సుమారు రూ. 2 కోట్లు మోసగాళ్లకు చెల్లించింది. ఆ తరువాత మోసగాళ్లు తరువాత డబ్బును తిరిగి పొందడానికి సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లమని చెప్పి, అకస్మాత్తుగా కాల్ కట్ చేశారు. ఆ తర్వాత యథావిధిగానే వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ అయ్యాయి. దీంతో మోసపోయానని గ్రహించిన ఆమె వైట్‌ఫీల్డ్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌పై దర్యాప్తు ప్రారంభించారు.

## థాయ్-కంబోడియా సరిహద్దు వివాదం..

ఆగ్నేయాసియా దేశాలైన థాయ్‌లాండ్, కంబోడియా మధ్య సరిహద్దు ఘర్షణలు కొనసాగుతున్న వేళ, థాయ్‌లాండ్ ఓ కీలక షరతు విధించింది. తమ భూభాగంపై దాడికి పాల్పడింది కంబోడియానే కాబట్టి, కాల్పుల విరమణను కూడా ఆ దేశమే ముందుగా ప్రకటించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు థాయ్‌లాండ్ విదేశాంగ శాఖ ప్రతినిధి మరాటీ నలితా అండమో మంగళవారం బ్యాంకాక్‌లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. "థాయ్‌లాండ్ భూభాగంపై కంబోడియా దురాక్రమ ణకు పాల్పడింది. కాబట్టి, కాల్పుల విరమణ ఒప్పందాన్ని వారే ముందుగా ప్రకటించాలి" అని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, సరిహద్దు ప్రాంతాల్లోని ల్యాండ్‌మైన్‌లను తొలగించేందుకు కంబోడియా చిత్తశుద్ధితో సహకరించాలని కూడా డిమాండ్ చేశారు. అయితే, థాయ్‌లాండ్ చేసిన ఈ ప్రకటనపై కంబోడియా నుంచి తక్షణమే ఎలాంటి స్పందన రాలేదు. ఇరు దేశాల మధ్య 817 కిలోమీటర్ల సరిహద్దుపై చాలాకాలంగా వివాదాలున్నాయి. ఈ క్రమంలో డిసెంబర్ 7న జరిగిన ఓ ఘర్షణతో మరోసారి దాడులు మొదలయ్యాయి. ఈ తాజా ఘర్షణల్లో ఇరువైపులా సైనికులు, పౌరులతో కలిపి ఇప్పటివరకు 32 మంది మరణించారు. సుమారు 8 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారంటూ ఇరు దేశాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో జులైలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైంది. గత శనివారం నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని ట్రంప్ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారలేదు. సరిహద్దుల్లో ఇంకా పోరు కొనసాగుతూనే ఉంది.

# ఆ గుడిలో వెలగపండే ప్రసాదం!

డిసెంబరు నెలలో తొలి పున్నమి వచ్చిందంటే చాలు.. గూడచి వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో వెలగపండ్లు రాశులు పోసి కనిపిస్తాయి. దైవ దర్శనం పూర్తి చేస్తున్న భక్తులందరూ ఈ రాశుల వద్దకు చేరి డజన్లకు డజన్లు కొనుగోలు చేస్తూ కనిపిస్తారు. ఎందుకంటే కర్ణాటకలోని బెళగావి జిల్లా, రామదుర్గ తాలూలోని గూడచి వీరభద్రేశ్వర స్వామి జాతరకు హాజరైన వారందరూ స్వామివారి ప్రసాదంలా వెలగపండ్లు ఇళ్లకు తీసుకెళ్లడం వాడుక. అనాది కాలపు సంప్రదాయం. పౌర్ణమితో మొదలై ఐదు రోజులపాటు వైభవంగా జరిగే ఈ జాతరలో బెళగావితోపాటు పొరుగునే ఉన్న బాగల్‌కోట, విజయపుర, హావేరి జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తూంటారు. జాతర ఐదవ రోజున ఆలయంలో జరిగే లక్ష దీపోత్సవం ఒక హైలైట్. సాంప్రదాయికంగా ఈ జాతర జరిగేది ఐదు రోజులే అయినప్పటికీ పౌర్ణమి నుంచి తరువాతి అమావాస్య వరకూ భక్తుల రాకపోకలు జోరుగానే సాగుతూంటాయి. వచ్చిన వారిలో అత్యధికులు వెలగపండ్లను ప్రసాదంగా తీసుకెళ్లడమూ కద్దు. మనమంటే వెలగపండ్లు అని పిలుస్తున్నాం కూడా కర్ణాటకలో దీనికి బోలెడన్ని పేర్లు. బేల, బలవత్తే, దంతశఠ, కపిత్థ అన్న పేర్లు వాడుకలో ఉన్నాయి ఈ ప్రాంతంలో. శాస్త్రీయ నామం లిమోనియా అసిడిసిమా. ఇంగ్లీషులో 'వుడ్ ఆపిల్'. వీరభద్రేశ్వర ఆలయమున్న రామదుర్గ ప్రాంతంలో బళువల అని పిలుస్తారు. ఈ పండ్లను తీసుకెళ్లడంతోనే జాతర పూర్తయినట్లు వీరి నమ్మకం. అందుకే ఈ జాతరకు వెలగపండ్ల జాతరని కూడా స్థానికులు పిలుస్తూంటారని ఈరణ్ణ కామన్నవర తెలిపారు.

**లారీల కొద్దీ పంట..**

వీరభద్రేశ్వర స్వామి ఆలయ జాతరకు లారీల కొద్దీ వెలగపండ్లు వస్తూంటాయి. ఈ ఏడాది సుమారు 15 లారీల వరకూ పండ్లు వచ్చినట్లు సమాచారం. ఏటా సుమారు యాభై మంది వరకూ వ్యాపారులు ఇక్కడ వెలగపండ్ల విక్రయాలు సాగిస్తూంటారు. వీటిని రాశులుగా పోసుకుని అమ్ముకునేందుకు, భక్తుల అవసరాల కోసం గ్రామపంచాయతీ, జాతర కమిటీలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాయి. జాతరకు వచ్చిన ఒక్కో కుటుంబం కనీసం ఐదారు డజన్ల వెలగపండ్లను ఖరీదు చేస్తాయని వ్యాపారి ద్యామణ్ణ నాగప్ప అమరగోళ తెలిపారు. మరి అన్ని పండ్లు ఏం చేసుకుంటారని ప్రశ్నిస్తే.. ఊళ్లో బంధు మిత్రులకు జాతర ప్రసాదంగా పంచుతారని సమాధానమిచ్చారు ఆయన. వెలగపండ్ల గుజ్జుకు బెల్లం కలిపి ఒక్కరోజు వదిలి తింటే ఆ రుచి అద్భుతం అని మనలో చాలామందికి తెలుసుకదా? ప్రసాదంగా పొందిన వారందరూ అంత మధురానుభూతి పొందాలన్నది ఈ సంప్రదాయం ఉద్దేశమేమో? ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. రామదుర్గం తాలూకాలో వెలగపండ్లు అందుబాటులో ఉండటం తక్కువ కావడం. హావేరీ, శిగ్గావి, హానగల్, గోందీ, అనవట్టి వంటి ప్రాంతాల్లో దొరికే పండ్లను వ్యాపారులు ఇక్కడకు తీసుకొస్తూంటారు. ఎప్పుడో 12వ శతాబ్దంలో మడివాళ మాచప్ప శరణరు సందర్శించిన సందర్భంలో ఇక్కడి ప్రజలు ఎక్కువ మంది రోగాలపాలై ఉన్నారట. పోషకాలతో నిండిన వెలగపండ్లు తింటే మేలు జరుగుతుందని చెబితే ప్రజలు పట్టించుకోరని.. వీరభద్రేశ్వర ఆలయం.. జాతర వంటి ఏర్పాట్లు చేశారని ప్రతీతి. ప్రసాదంగా ఈ వెలగపండ్లు పంచడం కూడా అప్పుడే మొదలైందని చెబుతారు. అయితే ఈ కథకు సంబంధించి ఎక్కడ రాతపూర్వక ఆనవాళ్లయితే లేవు.

## ఏ బిల్లునూ ఇష్టారాజ్యంగా మార్చకూడదు

**న్యూఢిల్లీ:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మారుస్తున్న సంగతి తెలిసిందే. ఆ పథకానికి వికసిత్ భారత్ - జీ- రామ్- జీ (గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్)) పేరును పెట్టింది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో సోమవారం ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త బిల్లును తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ బిల్లు చట్టాన్ని బలహీనపరుస్తుందని, వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎవరైనా వ్యక్తిగత అభిలాష, పక్షపాతం, స్వేచ్ఛ ఆధారంగా చట్టాలు చేయకూడదని ప్రియాంకా గాంధీ అన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ ఇచ్చే పథకాన్ని రద్దు చేసి కొత్త బిల్లుతో భర్తీ చేయడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు. ఈ బిల్లు రైతులు, కార్మికులు, గ్రామీణ కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీస్తుందని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా బలమైన నిరసన వ్యక్తం చేస్తోంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచం. దానిని బలహీనపరచడం ప్రజల హక్కులను హరించడం అవుతుందని పార్టీ నేతలు పేర్కొన్నారు. కాగా ఈ బిల్లుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

**గాంధీ పేరు తొలగించడం అనైతికం: థరూర్ వ్యాఖ్యలు**

కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఈ నిరసనకు మద్దతు తెలిపారు. రాముడి పేరును రాజకీయ ప్రయోజనాల కోసం అపవిత్రం చేయొద్దు అంటూ కేంద్రాన్ని కోరారు. ప్రజల జీవనోపాధి కోసం రూపొందించిన పథకానికి పేరు మార్చడం అనైతికమని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను కాపాడే పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించరాదని స్పష్టం చేశారు. ఈ మేరకు పార్లమెంటులో మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పేరును తొలగించి "జిరాంజీ"గా మార్చడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు.

## ఆస్ట్రేలియా తరహాలో భారత్‌లోనూ కాల్పులు జరిగే అవకాశం..



ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండీ బీచ్‌లో జరిగిన ఉగ్రదాడి భారత్‌లో కలకలం రేపింది. ఈ దాడి నేపథ్యంలో దేశంలోని నిఘా వర్గాలు అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేశాయి. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న తరుణంలో ఐసిస్ ప్రేరేపిత ఉగ్రవాదులు పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవచ్చని హెచ్చరించాయి. ఆస్ట్రేలియాలో హనుక్కా పండగ మొదటి రోజున, 50 ఏళ్ల తండ్రి, 24 ఏళ్ల కొడుకు జరిపిన కాల్పుల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. నిందితులు సాజిద్ అక్రమ్, నవీద్ అక్రమ్‌లుగా గుర్తించారు. వీరు ఐసిస్ తీవ్రవాద భావజాలంతో ప్రభావితమయ్యారని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్వయంగా ధృవీకరించారు. విచారణలో ఈ తండ్రీకొడుకులు భారత పాస్‌పోర్టులపై ప్రయాణించినట్లు, గత నెల ఫిలిప్పీన్స్‌ను సందర్శించినట్లు తేలడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత నిఘా సంస్థలు (ఐబీ) భద్రతను కట్టుదిట్టం చేయాలని రాష్ట్రాలకు సూచించాయి. సిడ్నీ దాడిని ఒక ఉదాహరణగా చూపి, ఐసిస్ అనుబంధ గ్రూపులు ఆన్‌లైన్‌లో యువతను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ర్యాడికలైజేషన్ డ్రైవ్‌లు కొనసాగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని కూడా ఉగ్రవాద సంస్థలు నియామకాలకు ఒక సాధనంగా వాడుకుంటున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు భారీగా జనం తరలివచ్చే గోవా వంటి రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిఘా వర్గాలు తెలిపాయి. గతంలో ఫరీదాబాద్ కేంద్రంగా పనిచేసిన జైషే మహ్మద్ ప్రేరేపిత మాడ్యూల్ ఢిల్లీలో దాడికి పాల్పడిన విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. పోలీసులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఉగ్రవాదులు దాడులకు తెగబడే ప్రమాదం ఉందని, అందుకే అప్రమత్తత అత్యవసరమని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో బిగ్ రిలీఫ్

**ఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీలకు ఊరట దక్కింది. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్తగా నమోదైన ఎఫ్‌ఐఆర్‌తో వచ్చే సమస్యలను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు ఏ ఎఫ్‌ఐఆర్ ఆధారంగా విచారిస్తున్నారని ప్రశ్నించింది. కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. ఈ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నిందితులు ఈ దశలో ఎఫ్‌ఐఆర్ కాపీని పొందేందుకు అర్హులు కారని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, ఈ విషయంలో తదుపరి దర్యాప్తు కొనసాగించడానికి ఈడీ అధికారులకు అనుమతి ఇచ్చింది. ఈ కేసు బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి చేసిన ప్రైవేట్ ఫిర్యాదు, మేజిస్ట్రేట్ సమన్ల ఆదేశాలసారంగా పరిగణనలోకి తీసుకున్నట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ప్రస్తావించింది. ఎఫ్‌ఐఆర్ నుంచి కాదని ఈ క్రమంలో విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది.

## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) పేరు మార్పుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137